ఈనాడు విశాఖపట్నం

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌనని దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ - గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బెయర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే
సబ్జెక్ట్ ల్యాబ్: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎరుపు గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

ఈనాడు
విశాఖపట్నం

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు

నవంబరు 28

గూడెంకొత్తవీధి మండలంలోని ఏకలవ్య పాఠశాలలో ఉన్న తన బావను చూడటానికి పాఠశాలకు వెళ్లడమే ఆ బాలిక చేసిన పాపం. అక్కడే ఉపాధ్యాయుడి రూపంలో ఉన్న కామాంధుడు ఆ బాలికపై కన్నేసి గదిలో అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు ధైర్యంగా ఫిర్యాదు చేయడంతో ఈ ఘోరం వెలుగులోకి వచ్చింది.

డిసెంబరు 13

జి.మాడుగుల మండలంలో తోటి విద్యార్థినులతో కలిసి బాలికలంతా వన సమారాధనకు వెళ్లారు. ఆ సమయంలో ముగ్గురు విద్యార్థినులపై అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు లైంగిక వేధింపులకు గురిచేశారు. విద్యార్థినులు ధైర్యం చేసి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డిసెంబరు 26

ముంచంగిపుట్టు మండలంలో పదో తరగతి చదువుతున్న బాలికను జన్మదిన వేడుక పేరుతో వివాహితుడు తన బైకుపై ఎక్కించుకుని ఓ గదిలో బంధించి అత్యాచారానికి యత్నించాడు. ఈ విషయం తల్లిదండ్రులకు బాలిక చేరవేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎన్నాళ్లీ భయం.. ఉందిగా అభయం



– విశాఖ గ్రామీణం, న్యూస్‌టుడే

జిల్లావ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలు చూస్తే కామాంధుల దాడికి గురైన బాలికల్లో కొందరు ధైర్యం చేసి తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లి వారి ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయగా, మరికొందరు బయటకు విషయం తెలిస్తే ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిస్తే ఏమంటారోనన్న భయంతో మిన్నకుండిపోతున్నారు. బాలికలే లక్ష్యంగా విద్యాలయాల్లో, బయట ప్రపంచంలో అనేక లైంగిక దాడులు జరుగుతున్నాయి. వారికి అభయం అందించేందుకు ఎన్నో చట్టాలున్నాయి. వాటిపై అవగాహన లేమితో ఇబ్బందులకు గురవుతున్నారు.

లైంగిక దాడుల నివారణకు కఠిన చట్టాలు

జిల్లాలో కలకలం రేపుతున్న అత్యాచార ఘటనలు

ధైర్యంగా ఎదుర్కొంటే చట్టమే రక్షణ



గజల్ గాయకుడిగా పేరొందిన శ్రీనివాస్ లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఉదంతంపై ఓ యువతి ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు బాధితులు మౌనంగా ఉండిపోవడం కీచకులను మరింత పేట్రేగిపోయేలా చేస్తోంది. కఠినమైన చట్టాలు నిందితుల పాలిట అంకుశాల్లా మారుతాయి. చేయాల్సిందల్లా ఏమాత్రం సంశయించకుండా తనకు జరిగిన వేధింపుల పర్వాన్ని బయటపెట్టి చట్టాన్ని ఆశ్రయించడమే. ఇలాంటి ఘటనలు జిల్లాలోనూ ఆలస్యంగా వెలుగుచూస్తున్నాయి. బాధిత మహిళలు, బాలికలు తక్షణం స్పందించాల్సిన అవసరం ఉంది.

తెలిసినవారే కదా అని నమ్మొద్దు

ఆడ పిల్లలపై వేధింపులు ఎక్కువగా తెలిసిన వారినుంచే ఎదురవుతున్నట్లు పలు సంఘటనలు చెబుతున్నాయి. ప్రస్తుత కాలంలో భార్యాభర్తలు ఇద్దరూ పనిచేస్తే కాని కుటుంబం సజావుగా సాగని పరిస్థితి. అలాంటి వారితోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే సామాన్య కుటుంబీకులు కూడా బాలికలను వసతి గృహాల్లో, తెలిసిన వాళ్ల ఇళ్లల్లో ఉంచుతున్నారు. ఇలాంటి నేపథ్యంలో కామంతో కళ్లు మూసుకుపోయిన కొంతమంది అమాయకంగా కనిపించే బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించడంతోపాటు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. అయిన చోటే ఇలా ఉంటే ఇక ఇంటి నుంచి బయటకు వెళ్తే అక్కడ కొంతమంది మాయమాటలు చెప్పి లోబరుచుకుని అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఇలా ఆడపిల్లలు చిన్నప్పటి నుంచే అనేక వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

ఇంటి నుంచే రక్షణ కావాలి: ఆడపిల్లల్లో వయసు రీత్యా వచ్చే మార్పుల దగ్గర నుంచి జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యలు... **మిగతా 8లో**

శిశువుకు జన్మనిచ్చిన ఇంటరు విద్యార్థిని

చికిత్స పొందుతూ బిడ్డ మృతి

ఆలస్యంగా వెలుగులోకి..

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఓ ఇంటరు విద్యార్థిని కడుపునొప్పిగా ఉందని ఆసుపత్రిలో చేరిన కొద్దిసేపటికే ఆడ శిశువుకు జన్మనిచ్చిన ఉదంతం ఆలస్యంగా వెలుగుచూసింది. పాడేరు ప్రాంతీయ ఆసుపత్రిలో డిసెంబరు 30న ఈ ఘటన చోటుచేసుకోగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివాహం కాకుండానే పదిహేడేళ్లకే విద్యార్థిని ఓ బిడ్డకు జన్మనివ్వడంపై స్థానికంగా కలకలం రేగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాడేరు మండలం లింగపుట్టు గ్రామానికి చెందిన ఓ యువతి హుకుంపేటలోని కళాశాలలో ఇంటరు చదువుతోంది. ప్రేమ వ్యవహారంలో ప్రియుడితో శారీరకంగా దగ్గర కావడంతో గర్భం దాల్చింది. నెలలు నిండాయి. అయితే శిశువు పుట్టిన తర్వాత ఇంటికి తీసుకువెళ్తే పరువు పోతుందని విద్యార్థిని తల్లి భావించింది. కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు చెప్పి బాలికను ఆసుపత్రికి తీసుకొచ్చింది. ప్రసవించిన వెంటనే ఆసుపత్రి పరిసరాల్లో నివాసం ఉంటున్న ఓ దంపతులకు శిశువును పెంచుకోమని చెప్పి అప్పగించింది. కుమార్తెతో కలిసి స్వగ్రామానికి వెళ్లిపోయింది. అయితే శిశువు తక్కువ బరువుతో జన్మించడంతో స్థానిక శిశు సంరక్షణ కేంద్రంలో ఉంచారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో కేజీహెచ్‌కు తరలించాలని వైద్యాధికారి సందీప్ సూచించారు. కేజీహెచ్‌కు తీసుకువెళ్లేందుకు అంబులెన్సు సిద్ధంగా చేయగా ఈలోగా శిశువు మృతి చెందింది.



చనిపోవడానికి ముందు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిశువు



జ్యోతి వెలిగిస్తున్న మంత్రి యనమల, చిత్రంలో జేసీ సృజన, ఎమ్మెల్యే అనిత తదితరులు

అవసరాలకు అనుగుణంగా బడ్జెట్

నిరుద్యోగ భృతిపై కసరత్తు

రుణ మాఫీకి నెలాఖరులోగా రూ. 800కోట్లు

జన్మభూమి సభలో మంత్రి యనమల

నక్కపల్లి, న్యూస్‌టుడే: రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టనున్న బడ్జెట్ ప్రజావినతులకు అనుగుణంగానే ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నక్కపల్లిలో మంగళవారం ప్రారంభించిన అయిదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు హాజరైన ప్రజలనుద్దేశించి యనమల మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన జరుగుతోందన్నారు. దీనిలో భాగంగానే వివిధ కార్యక్రమాలతోపాటు, జన్మభూమి గ్రామ సభల ద్వారా ప్రజలనుంచి వచ్చిన వినతులను పరిశీలించడంతోపాటు సమస్యలను గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించనున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది.. **మిగతా 8లో**

దోషులను గుర్తించేందుకు రంగంలోకి...

జన్మభూమిలో కొత్త పింఛన్ల మంజూరు నిలిపివేత

దరఖాస్తుల ఆధారంగా పరిశీలనకు రంగం సిద్ధం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

పింఛను ఇప్పించాలంటూ కొందరు ఆధార్ కార్డుల్లో వయసు మార్చేసి దరఖాస్తు చేసుకున్నట్టు గుర్తించిన మంత్రి అయ్యన్నపాత్రుడు విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల్లో కదలిక వచ్చింది. వీటిపై నిశితంగా పరిశీలించాలని మంగళవారం నియోజకవర్గంలోని వీఆర్వోలకు ఉన్నతాధికారుల నుంచి మౌఖికంగా ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో జన్మభూమి గ్రామసభల్లో కొత్తగా వృద్ధులకు మంజూరైన పింఛన్ల పంపిణీ నిలిపివేశారు. రెండు రోజుల్లో పరిశీలన పూర్తి చేయడానికి జాయింట్ కలెక్టర్ సృజన హామీ ఇచ్చినట్టు మంత్రి అయ్యన్న ఆదివారం ప్రకటించారు. అయితే ఈ ప్రక్రియ సోమవారం మొదలు కాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన.. **మిగతా 8లో**

అనకాపల్లి

సినిమాలు

రాజా : ఒక్క క్షణం
రామచంద్ర : 2 కంట్రీస్
శ్రీసత్యనారాయణ : హలో
శ్రీ సత్యనారాయణ స్క్రీన్2- జుమాంజి
షిర్డిసాయి : నీ ప్రేమే నా ప్రాణం
పర్తిసాయి : ఎంసీఏ
వేంకటేశ్వర : ప్రాజెక్ట్ జెడ్

బెల్లం ధరలు

అనకాపల్లి: అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో మంగళవారం 42,581 దిమ్మలు అమ్మకాలు చేశారు.

రకం	ధర పదికిలోలు రూ.
రంగులు	346
మధ్యరకాలు	286
నాసిరకాలు	273



డిపో సమస్యలపై ధర్నా

కొత్తూరు(అనకాపల్లి): ఏపీఎస్ఆర్టీసీ అనకాపల్లి డిపో పరిధిలో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఎంప్లాయీస్ సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం డిపో ఎదుట ధర్నా జరిగింది. ఇంటి అద్దె పెంపు బకాయిలు చెల్లించాలని, సిక్కు కోటాను రద్దు చేయాలని సంఘ కార్యదర్శి బిక్కుబాబు, ఏఎస్ పాత్రుడు, డీఎన్ మూర్తి, వైవీఎస్ కుమార్, కుమారి, రమణ కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ఘనంగా ప్రారంభమైన 'జన్మభూమి-మాఊరు'



సీమంతాలు నిర్వహిస్తున్న నాయకులు, అధికారులు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు రూపొందిస్తున్నారని ఎంపీడీవో వెంకటరమణ పేర్కొన్నారు. అక్కిరెడ్డిపాలెంలో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ గత నాలుగు జన్మభూమిలో వచ్చిన అర్జీలు అన్ని పరిష్కరించామని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన రేషన్‌కార్డులు, పింఛన్ల వివరాలు చదివి వినిపించారు. మండల ప్రత్యేక అధికారి సూర్యచంద్రరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ముగింపు దశలో జన్మభూమి అధికార ప్రతినిధి ఐఏఎస్ అధికారిణి శోభ పాల్గొని మాట్లాడారు. జన్మభూమి కమిటీ సభ్యులు అక్కిరెడ్డి రమణబాబు, సాలాపు ఈశ్వరరావు, ఎం.మంగరత్నం, తంగేటి రాజు, ముత్తా అప్పారావు, అక్కిరెడ్డి నందీశ్వరరావు, తెదేపా మండల నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అనకాపల్లి గ్రామీణం: గోపాలపురంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా సాగింది. ఈవోఆర్డీ అప్పలరాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించారు. ముందుగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్మూర్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి సందేశం చదివి వినిపించారు. అనంతరం సర్పంచి గొర్లి సూరిబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలుకాని జన్మభూమి మా ఊరు ఎందుకని మండిపడ్డారు. ఈవోఆర్డీ అప్పలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొత్తగా రెండువేలు పింఛన్లు మంజూరయ్యాయని.. ఈ గ్రామంలో దరఖాస్తు చేసుకున్న 78 మంది పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. జన్మభూమి కమిటీ సభ్యులు కరణం రమణ, ఎంపీటీసీ సభ్యుడు గొర్లి అప్పలరాజు మాట్లాడుతూ జన్మభూమి దండగని ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం తగదని సర్పంచితో వాగ్వాదానికి దిగారు. డిప్యూటీ తహసీల్దార్ అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి దుల్లా అప్పారావు, మండల శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొత్తూరు(అనకాపల్లి): జన్మభూమి జైత్రయాత్రను కొనసాగిద్దాం అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు నినదించారు. మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీలో మంగళవారం జన్మభూమి మాఊరు ర్యాలీ జరిగింది.



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే పీలా తదితరులు

ర్యాలీలో సర్పంచి కోరాడ నూకరత్నం, ఎంపీటీసీ చొప్పా క్రాంతి సీతారామలక్ష్మి, మాజీ సర్పంచి తాడి శ్రీరాములు, కార్యదర్శి అబ్రహం, వీఆర్వో శ్రీనివాస్, కోన రాము, శ్యామ్, చెవ్వేటి శ్రీను, నాని, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో బుధవారం జరగనున్న జన్మభూమి గ్రామసభల్లో తమ సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియజేయాలని అధికారులు కోరారు.



భట్లపూడి జనరల్ వైద్యశిబిరం

కానరాని ఉచిత కంటి వైద్యశిబిరాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అట్టహాసంగా ప్రారంభమైన జన్మభూమి - మాఊరు గ్రామసభల్లో కంటి వైద్యశిబిరాలు ఎక్కడా కానరాకపోవడంతో గ్రామస్థులు, కంటి వ్యాధిగ్రస్థులు అసహనం వ్యక్తం చేశారు. ప్రతి పంచాయతీ పరిధిలోని గ్రామంలో జరిగే జన్మభూమి సభలో ఈ ఐదో విడత జన్మభూమిలో భాగంగా వినూత్నంగా ఉచిత కంటి వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తామని ఇటీవల మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల మండల అధికారులతో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకటించారు. అక్కడికక్కడే సొంత నిధులతో కళ్లద్దాలు కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు. అయితే మంగళవారం భట్లపూడి, గోపాలపురం, అక్కిరెడ్డిపాలెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో సాధారణ వైద్యశిబిరాలు తప్ప కంటివైద్య శిబిరాలు లేకపోవడంతో కంటిరోగులు మండిపడ్డారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి త్వరలో మిగిలిన గ్రామాల్లో జరగబోయే జన్మభూమి సభల్లోనైనా కంటి శిబిరాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధికి నిరంతర కృషి

గురువుభీమవరం(కశింకోట), న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషిచేస్తున్నారని శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మహిళాభివృద్ధికి రాష్ట్రంలో రూ.750 కోట్ల మేర వడ్డీలేని రుణాలు ముఖ్యమంత్రి అందించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. జన్మభూమి-మన గ్రామం కార్యక్రమాన్ని మండలంలోని 3 గ్రామాల్లో మంగళవారం పండగలా ప్రారంభించారు. తహసీల్దారు కుంచె జ్ఞానవేణి ఆధ్వర్యంలో గురువుభీమవరం, ఎంపీడీవో బి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో చెరకాం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఉన్నతవిద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో చంద్రన్న బీమా, ఇళ్ల పట్టాలు తదితర పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామాల్లో రూ.10లక్షల చొప్పున నిర్మించనున్న సామాజిక భవనాలకు శంకుస్థాపన చేశారు. ప్రత్యేకాధికారిణి శోభ, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జడ్పీటీసీ మలసాల ధనమ్మ, డీసీసీబీ డైరెక్టరు సిదిరెడ్డి శ్రీను, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీధర్, మండల తెదేపా అధ్యక్షుడు మలసాల రమణరావు, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు హాజరయ్యారు. గొబ్బూరు గ్రామంలో ఈవోఆర్డీ కె.ధర్మారావు ఆధ్వర్యంలో సర్పంచి ఒమ్మి ఈశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.

నేడు 3 గ్రామాల్లో జన్మభూమి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గొలగాం, శంకరం, సత్యనారాయణపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరమణ పేర్కొన్నారు. ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం 5 గంటలు వరకు ఈ సభలు కొనసాగుతాయన్నారు. ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణతోపాటు, మండల శాఖల అధికారులు అందరూ హాజరై శాఖల అభివృద్ధి పథకాలపై వివరిస్తారన్నారు.

7న విద్యార్థులకు లేఖరచన పోటీలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో 7వ తేదీన 47వ యూనివర్సల్ పోస్టల్ యూనియన్ లేఖ రచన పోటీలు నిర్వహిస్తున్నామని పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.ఎల్.నాయుడు పేర్కొన్నారు. మానవుల మధ్య ఆత్మీయతలు పెంచే ఉత్తరాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో తపాలా శాఖ ఈ పోటీలను నిర్వహిస్తుందన్నారు. 'నువ్వు కాలంతో ప్రయాణిస్తున్న ఉత్తరంగా ఊహించుకొని నీ పాఠకులకు ఏం సందేశమిస్తావు' అనే అంశంపై 1000 పదాలకు మించకుండా తెలుగు, ఇంగ్లిష్, హిందీ ఏదైనా భాషలో లేఖరాయాల్సి ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు వరుసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలతోపాటు ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు మార్చి 31కి 15ఏళ్లలోపు ఉండాలన్నారు. ఈనెల 5వ తేదీలోపు దరఖాస్తు ఫారానికి రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు జతపరిచి, వయస్సు ధ్రువీకరణ పత్రంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ అనకాపల్లి-531001కు అందజేయాలని కె.ఎల్.నాయుడు పేర్కొన్నారు.

దివ్యాంగులందరికీ రూ.1500 పింఛను ఇవ్వాలి

అనకాపల్లి గ్రామీణం: దివ్యాంగులందరికీ రూ.1500 పింఛను మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బుగిడి నూక అప్పారావు డిమాండ్ చేశారు. పట్టణంలోని దొడ్డి రాముడునాయుడు భవనంలో మంగళవారం దివ్యాంగుల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూకఅప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులు అందరికీ రూ.1500 పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రైవేటు రంగంలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కశింకోట మండల దివ్యాంగ సంఘం అధ్యక్షుడు జాగారపు సత్యం మాట్లాడుతూ దివ్యాంగులకు 3 సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని పేర్కొన్నారు. షేక్ రెహమాన్, రాపేటి భాస్కరరావు, బుద్ధ ధనలక్ష్మి పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన

నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే: దేశ ప్రధాని నరేంద్రమోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రజల్లో అవగాహన కల్పించడానికి విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆడారి కిశోర్‌కుమార్ తెలిపారు. పట్టణంలో స్థానిక జీవీఎంసీ గవరపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులందరూ పాఠశాల ఆవరణ శుభ్రపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీ బ్రహ్మానందం, కర్రి రామకృష్ణ, రాజా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అచ్యుతాపురంలో ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు జరగబోయే సీపీఎం 22వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈమేరకు సీపీఎం కార్యాలయంలో మంగళవారం మహాసభల గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల హక్కుల కోసం సీపీఎం నిరంతరం పోరాడుతుందన్నారు. మళ్ల సత్యనారాయాణ, ఆళ్ల మహేశ్వరరావు, పి.జగన్నాథం, భాస్కరరావు పాల్గొన్నారు.



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న సీపీఎం శ్రేణులు

క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాల విడుదల

నెహ్రూచౌక్(అనకాపల్లి): పట్టణంలో స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ మంగళవారం ఈనెల 7 నుంచి జరగబోయే అనకాపల్లి నియోజకవర్గస్థాయి గుడివాడ క్రికెట్ కప్ టోర్నమెంట్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ అనకాపల్లి వైకాపా సీపీ పార్లమెంట్ అధ్యక్షులు, సమన్వయకర్త గుడివాడ అమరనాథ్ జన్మదినం సందర్భంగా ఈనెల 7వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పార్టీ మండల అధ్యక్షులు గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో గోపాలపురంలో నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండో బహుమతిగా రూ.5 వేలు, ఉత్తమ బౌలర్, ఉత్తమ బ్యాట్స్ అవార్డులు అందిస్తారని పేర్కొన్నారు.



వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ప్రభాకరరావు

దళితవాడల్లో ఆలయాలు, కల్యాణోత్సవాలు

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దళిత వాడల్లో ఆధ్యాత్మికత పెంచడానికి ఆలయాలను నిర్మిస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణోత్సవాల నిర్వహణ బాధ్యుడు ప్రభాకరరావు పేర్కొన్నారు. తిరుమల నుంచి వచ్చిన ఆయన మంగళవారం మండలంలోని సీతానగరంలో ఇటీవల తితిదే నిధులతో నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 72 ఆలయాలను దళిత వాడల్లో చేపట్టామన్నారు. వాటిలో సీతానగరం, గొలిగొండ, చోడవరం, పాడేరు, అరకువేలీల్లో నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఈ ఆలయాల్లో త్వరలో కల్యాణోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు రేజేటి నర్సింహాచార్యులు, గంగుపాం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనకాపల్లి

విద్యుత్తు కనెక్షన్ తొలగించడంపై వివాదం

కశింకోట: ఆర్ఈసీఎస్ పరిధిలోని మునగపాక మండలం నాగులాపల్లిలో దుకాణ సముదాయంలో ఒక దుకాణంలో విద్యుత్తు కనెక్షన్‌ను ఇటీవల ఆర్ఈసీఎస్ సిబ్బంది తొలగించడంపై వివాదం నెలకొంది. దుకాణానికి సంబంధించిన స్థలం కోర్టు కేసులో ఉండటం వలన విద్యుత్తు కనెక్షన్ తొలగించినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఆర్ఈసీఎస్ ఎండీ డి.శ్రీనివాసరాజును ఆ గ్రామానికి చెందిన వారు కలిసి అడగ్గా, ఎండీ పరిస్థితిని వివరించారు.

ఎక్కడైనా భవనాలు శిథిలమైనా, నూతన భవనాలు నిర్మించాలన్నా వారికే విన్నవించుకుంటాం. అటువంటి శాఖకు చెందిన భవనాలు శిథిలావస్థకు చేరినా.. తొలగించే నాథుడే కరవయ్యాడు. గ్రామీణ జిల్లా కేంద్రంగా ఉన్న అనకాపల్లిలో రోడ్లు, భవనాలశాఖకు బ్రిటిష్ కాలంలోనే విశాలమైన స్థలంలో చక్కటి అతిథి గృహం, అధికారుల కార్యాలయాలు నిర్మించారు. ఈ అతిథి గృహంలో మాజీ ముఖ్యమంత్రులు, కేంద్ర రాష్ట్ర మంత్రులు, ఎంతో మంది ఉన్నతాధికారులు విడిది చేశారు. ప్రస్తుతం ఇది శిథిలావస్థకు చేరుకుంది.



శిథిలావస్థకు చేరుకున్న అతిథిగృహం

కూల్చేయొచ్చు కదా!



తుప్పలతో నిండిన పరిసరాలు

ప్రమాదకరంగా ఆర్అండ్‌బీ అతిథి గృహం

పట్టించుకోని నాయకులు, అధికారులు

మూడు గదులు ఉండగా ఒకటి పూర్తిగా పనికిరాదు. దీంతో ఏ ఒక్క ప్రజాప్రతినిధి ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు సైతం ఇంత వరకు ఒక్కసారి కూడా ఇక్కడకు రాలేదంటే అతిథి గృహం ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక కార్యాలయంలోకి ప్రవేశించే ప్రధాన గేటు పూర్తిగా దెబ్బతింది. ఈ ఆవరణలోనే ఏఈ, ఇతర ఉద్యోగులు పనిచేసే కార్యాలయాలు ఉండేవి. ఇందునిమిత్తం రెండు భవనాలు నిర్మించారు. ప్రస్తుతం ఈ రెండూ కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. అయినా వాటిని తొలగించి నూతన భవనాలు నిర్మించడం లేదు. ఆవరణంతా తుప్పలతో నిండిపోయింది. దీంతో పట్టపగలే పాములు సంచరిస్తుంటాయి. అతిథి గృహం తిరిగి నిర్మించడానికి రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు గతంలో రోడ్లు, భవనాలశాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అయితే ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. ఇప్పటికైనా దీని సంగతి చూడాలి. – న్యూస్‌టుడే, అనకాపల్లి

కుంగ్‌ఫూలో కశింకోట విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

కశింకోట, న్యూస్‌టుడే: 32వ జాతీయ స్థాయి కుంగ్‌ఫూ పోటీలో కశింకోటకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డిసెంబరు 27 నుంచి 29 వరకు కేరళ రాష్ట్రం కానూరు జిల్లా పయ్యనూర్ పట్టణంలో రెంజీవర్స్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి తైక్వాండో పోటీలో కుంగ్‌ఫూలో అండర్-17 విభాగంలో దూడల మహేష్ రజత పతకం, 18 ఏళ్లపైన విభాగంలో డి.కె.వి. ఆంజనేయులు కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. వీరిని కశింకోట డ్రాగన్ టైగర్ అసోసియేషన్ ప్రతినిధులు కె.సోమేశ్వరరావు, పి.రామారావు, శ్రీనివాస పట్నాయక్, తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు బి.వి.రమణయ్య, డి.వి.వి.ప్రసాద్ తదితరులు అభినందించారు. స్థానిక డీపీఎన్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థి మహేష్‌ను ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీధర్‌రెడ్డి, పీడీ టి.గోపీనాథ్ మంగళవారం అభినందించారు.

భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం



విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న అదనపు ఎస్సై శ్రీనివాసరావు

కశింకోట, న్యూస్‌టుడే: విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించి భవిష్యత్తు బాటలు వేసుకోవాలని అదనపు ఎస్సై కె.శ్రీనివాసరావు సూచించారు. సావిత్రిబాయ్ పూలే జయంతిని స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో యువతా మేలుకో సంస్థ, ది వెల్ఫేర్ సొసైటీ ఆఫ్‌పూలే అంబేడ్కర్ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు అవసరమయ్యే పరీక్షా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శశికళ, సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, వి.ఎ.రాజు, ఫణీంద్ర, ఎ.నాగేష్, జగన్, లక్ష్మణ్, నాని పాల్గొన్నారు.

విద్యార్థులంతా ఒత్తిడికి దూరంగా ఉండాలి

కశింకోట, న్యూస్‌టుడే: విద్యార్థులంతా ఒత్తిడికి దూరంగా ఉండి ప్రణాళికబద్ధంగా చదవాలని మానసిక వికాస నిపుణులు మహర్షి సాగర్ సూచించారు. కస్తూరిబా పాఠశాలలో మంగళవారం పది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మనసును నిశ్చలంగా ఉంచితేనే శతశాతం ఉత్తీర్ణత సాధించగలమని అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి కోసూరి అన్నపూర్ణ, సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న మానసిక వికాస నిపుణులు సాగర్

డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన


నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే: డిజిటల్ లావాదేవీలపై బ్యాంకు వినియోగదారులు అవగాహన పెంపొందించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచి మేనేజర్ కె.రవీంద్రకుమార్ పేర్కొన్నారు. పట్టణంలో స్థానిక శ్రీగౌరీ గ్రంథాలయంలో మంగళవారం డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, రుణాలు అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల వల్ల నకిలీ నోట్ల ప్రమాదం ఉండదని, లావాదేవీలు సులభతరం, సురక్షితం అని అన్నారు. ఎస్‌బీఐ అందిస్తున్న సేవలు, ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన్, బీమా పథకాలు, రుణ పథకాలు, ఖాతాదారుల శ్రేయస్సు కోసం తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల వల్ల కొనుగోళ్లకు వ్యాపార సంస్థలు ఇచ్చే రాయితీలు పొందవచ్చన్నారు. గ్రంథాలయ మాజీ అధ్యక్షులు శరగడం శ్రీరామకృష్ణ, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ, మళ్ల బాపునాయుడు, కె.జగ్గారావు, బి.జగ్గఅప్పారావు, ఖాతాదారులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ కె.రవీంద్రకుమార్

గ్రామసేవలో యువత, విద్యార్థులే కీలకం

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: గ్రామాల్లో సేవలందించడానికి యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా తరలిరావాలని శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానం ఛైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు కోరారు. అనకాపల్లి మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో మంగళవారం ఏఎంఏఎల్ కళాశాల ఒకటో బృందం ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించి, ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు మాట్లాడుతూ విద్యార్థులతో సేవలతో కళాశాలకు గుర్తింపు, మంచిపేరు తీసుకురావాలని కోరారు. పథకం అధికారి డాక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ వారం రోజులపాటు గ్రామంలో సేవలందించనున్నామని వివరించారు. మాజీ సర్పంచి తాడి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచి కోరాడ నూకరత్నం, కార్యదర్శి అబ్రహం, వీఆర్వో శ్రీనివాస్, వార్డు సభ్యులు నాని, సత్యం అప్పారావు, గోపీనం బాల మాధవాచార్యులు, ఉపాధ్యాయులు, వైద్య శాఖ, పంచాయతీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ ఉమామహేశ్వరరావు

ధర్మప్రచార రథం ప్రారంభం

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మండలంలోని సత్యనారాయణపురం కల్యాణగిరిపై ఉన్న శ్రీకనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం మండల ధర్మప్రచార రథం ప్రారంభోత్సవం నిర్వహించారు. మండలంలో ధర్మప్రచారం, అధ్యాత్మిక, సేవ, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేక రూపొందించిన వాహనాన్ని ఆలయ వ్యవస్థాపక కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, ఛైర్మన్ కోరుకొండ సాంబశివరావు, దుడ్డు శ్రీనివాసరావు, లక్కరాజు అప్పారావు, ధర్మప్రచార విభాగం ఛైర్మన్ శ్రీరామదాసు గోవింద, రాయపురెడ్డి రామచంద్రరావు, జి.శేషగిరిరావు, గంగుపాం తాతారావు, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చలిదుస్తుల పంపిణీ

కశింకోట, న్యూస్‌టుడే: అనకాపల్లి వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చలిదుస్తులు పంపిణీ చేశారు. స్థానిక బాలసదనంలో ఉన్న 50 మంది విద్యార్థులకు కోట్లు, ప్యాంటులు, మిఠాయిలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు వి.సుశీల మాట్లాడుతూ క్లబ్ ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పి.పద్మజ, ఎస్.నిర్మల, వి.లక్ష్మి, వి.తాయారు, పి.లక్ష్మి, కె.కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలు నిర్దేశించుకోండి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటిని సాధించాలని ఐఏఎస్ అధికారిణి, నియోజకవర్గ జన్మభూమి మాఊరు అధికార ప్రతినిధి పి.ఎ.శోభ పేర్కొన్నారు. అక్కిరెడ్డిపాలెంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా తారకరామాకాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ముగ్గులు, కబడ్డీ, క్యారమ్స్, ఖోఖో పోటీలు నిర్వహించారు. సంక్షేమ పథకాలపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలను చేపట్టారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె ఆర్డీవో సూర్యకళతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో దివాకర్, తెదేపా నాయకులు సాలాపు ఈశ్వరరావు, అక్కిరెడ్డి రమణబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న పీ.ఏ.శోభ

CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

పుట్టిన రోజు శుభాకాంక్షలు



రొబ్బా పవన్
చక్కని అందమైన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ.....
నీ తండ్రి రొబ్బా శ్రీను, జర్నలిస్టు
మీ కుటుంబ సభ్యులు, మాడుగుల

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Alphabets
Re-defining Technology....
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

EDUCATION

For Discontinued 10th/ Inter/ B.A/ B.Com/ B.Sc/ M.Sc/ MA/ Diploma/ B.Tech/ MBA/ MCA. Rajiv Academy, Since 33 yrs, NTR Circle, VJA. ✆ 93927-62257/ 96189-41525

JOBS

WEB DESIGNERS & DEVELOPER

Experienced In Web Designing Graphic Designing Video Editing Photoshop MS Office MS Excell Adobe After Effects Premier Pro DTP Logo Designing Salary 15000/Month. Send Resume "firmipl@gmail.com"

REAL ESTATE

HOUSE FOR SALE

జ్ఞానాపురం మెయిన్ రోడ్డు పేసింగ్‌లో 80చ॥గ॥లలో 3 ఫ్లోర్స్ బిల్డింగ్ N/F ఇండివిడ్యువల్ హౌస్ అమ్మబడును. Ph: 9949232393, 9618232393.

PLOT FOR SALE

NH45కి అతిదగ్గరలో ఉడా లేఅవుట్ టిట్టు, MVGR కాలేజ్ మెయిన్ రోడ్డుకి ఆనుకొని 200, 420 చ॥గ॥లు, VZM రింగ్‌రోడ్డు దగ్గరలో 534, 200 చ॥గ॥ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9440345046.

AUTOMOTIVE

VEHICLES WANTED

Wanted Tata Indica, Tata Indigo, Swift D-Zire for Dry Lease ✆ 9494467595, 7702011223.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

BUSINESS OFFER

Wanted Independent Buisness Associates to do Part/full time work in Our New Branch to Make Extra Income Age 25+ ✆ 78421 76975.

శ్రీ గాయత్రి కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణ థియేటర్ వద్ద, రాజమండ్రి. ✆ 98498 22423. (నో ఛార్జెస్).

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 84668 78284.

CCTV

CC TV Sales & Services, Installation, AMC Wifi Cams Price- 3,000/- Best offers for Apartment ✆ 9393345689, 8686045689.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

నాయుడు సెప్టిక్లీన్: మీ ఇరుగుపొరుగువారికి ఆటంకం లేకుండా తక్కువ టైంలో హైజెనిక్ పద్ధతిలో తక్కువ ధరకే క్లీన్ చేయబడును. ✆ 9493866644, 9493866655.

EDUCATION

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Mlise, Clise. Noble Institute of Education, Dwarka Nagar, Vizag. 0891-2543786, 80083 03655

3నెలల్లో 10th, Inter, Degree, PG, Diploma, B.Tech, B.Pharmacy, Ph.D, B.Ed, MBA, MCA, Hotel Management C-Cube, Vizag. ✆ 9573911146.

TUITIONS

Engineering & Polytechnic Tutions: BE, B.Tech, Dip. B.Sc, B.Com, MBA, BBM Spoken Hindi, English, C, C++, Java, Autocad, Omega ✆ 9347046459.

HOME TUTIONS

"ACHIEVERS" HOME Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

FOOD & RESTAURANT

CATERING SERVICES

కనకమహాలక్ష్మి క్యాటరింగ్ & కుకింగ్ వివాహాది శుభకార్యాలకు ఇతర ఫంక్షన్‌లకు సంప్రదించండి. K.S. Prasad. 9346304680, 9247129764. VSP.

FURNITURE & FURNISHING

FURNITURE FOR SALE



HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

చెదలు 5సం॥ వారెంటీతో నివారణ. వానసరని, మరకలు పడని కెమికల్స్, ఇల్లు విడిచి వెళ్ళనవసరం లేదు. బొద్దింకలు జెల్‌తో 24 గం॥ల్లో నివారణ. టార్గెట్ పెస్ట్ కంట్రోల్స్ ✆ 9246416417

PEOPLE CARE

OLD AGE HOME

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దనున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆత్మీయసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥ డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 9640428395.

గోల్డెన్ హెల్పలైన్ ఆర్మీ డాక్టర్చే 1979 నుండి ఇండియాలో అతి పెద్ద రిట్మెంట్ హోమ్ చైన్, వృద్ధులకు హోం నర్సింగ్, హాస్పటల్ & ఆత్మీయ సేవలు, ద్వారకానగర్. ✆ 9248514644, 9290635086.

REAL ESTATE

మా సంస్థలో ఉడా ప్లాట్లు కొనండి సంక్రాంతి డిస్కౌంట్ పొందండి. లోన్ సదుపాయం/ వాయిదాల పద్ధతి కలదు. ఉచిత సైట్ విజిట్ వివరాలకు సంప్ర॥ ✆ 9666912460.

విజయనగరం, విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో ఇళ్లు, ఇండ్ల స్థలములు, పొలాలు మరియు అపార్టుమెంట్లు అమ్ముటకు, కొనుటకు సంప్రదించండి. రాజుచౌదరి. 9963777456. 7989885789.

FLAT FOR SALE

3 BHK Flat 2270 Sft. N/F & S/F at Plot No.36 Doctors Colony, Seethammadhara. Ready to Start. Contact: 9866611179 / 9640755318.

2 BHK 1025 Sft 3rd Floor Gitam College Main Road, Lift, Car Parking, Yendada. ✆ 8099920300.

2BHK 1000 Sft. E/F, N/F Dlx Flats at Sujathanagar G/F, Lift, Carparking, Putty with Bank Loan, 2.2 L Subsidy for New Flat Customers ✆ 7780459699.

1 BHK, 1450 Sft. Sea View Studio Apartment at Rushikonda Beside Gitam Hospital with Car Parking Contact: 7674844421.

2BHK 1000 Sft. E/F 3BHK 1400 Sft. W/F Dlx Flats at Gajuwaka Lift, Carparking, Generator, Putty, Fall Cealing with Bank Loan. 2.2L Subsidy for New Flat Customers ✆ 7780459699.

Flat for Sale 1000 SFt 2 BHK in Suhrut Sadan Sriramnagar Layout Pendurthi PS Railway Station Road, VSP. Ph: 92466 71972.

Flat for sale 2000 Sft. W/F Venkateswara Nilayam Seethammadhara North Extension. 5th & 2nd Floors. ✆ 9393639963 / 9652071146.

100% Bank Loan Buy New Apartment with 0% Down Payment & Registration Charges Free as special offer. ✆ 9703400023/ 27.

Dabagardens 2 BHK 960 Sft 10 Yrs Old. 100% Vastu Lift, Woodwork, C. Park @ Nellore Mess @ 40L. No Brokers. ✆ 9000796797, 9989681808.

3 BHK DLX 1300 Sft S/F, 100% Vastu nr. Cricket Stadium PM Palem NH-5, 2nd Bit & Anandapuram 6 Acres Mango Garden Sale. ✆ 9393639963/ 9652071146.

HOUSE FOR SALE

House with VUDA LP No. Construction Cost per Sft. Rs. 1499/- Plots Avl 90, 167, 180, 200, 267 Sq.Yds. (1) Near Vizag City at "Y" Jn., Near IIM Dorathota Bheemili Road (2) Atchutapuram (3) Pendurthi. In Gated Community. 65% Bank Loan. Venugopal, Director, Diamond Home Projects. 7995881655.

Independent House 3 Floors 100 Sq.Yds North Facing at BVK College Backside Road, Dwarakanagar, Vizag. ✆ 7995106813.

అనకాపల్లి ఆనందనిహోమ్స్‌లో ఉడా అప్రూవ్ లేఅవుట్‌నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి. Cont: 9502839924, 9848039898.

LAND FOR SALE

3 Acres Land for Sale at Bheemili, Ready to Construct 267 Yds VUDA Plot for Sale at Satya Kalyani, Layout. ✆ 99894 58845.

PLOT FOR SALE

Owner Plot 289 Sq.Yds VUDA layout W/F, 40' road @ Subhagruha Phase-II, near Neelakundeelu, loan can be arranged. ✆ 8790321021.

Mega Township @ Anandapuram R.Tallavalasa VUDA Plots & 2 BHK Houses in Fully Developed & Residential Area. Spot. Reg. ✆ 97030 12206.

NH-16 Facing VUDA approved Gated Community Plots @ Tagarapuvalasa with 75% Loan available on Market Value. Ph: 7799322211.

Ready for Construction in VUDA Site NH-5 Facing at Bhogapuram beside Bank & Hotels Contact: 73862 97555.

VZM to VSP హైవే ఆనుకొని జెఎన్‌టియూ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్ ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

తగరపువలసకు 1KMలో అతితక్కువ ధరలో ఉడా ప్లాట్స్ కలవు. చ॥గ॥ 8,500/- మాత్రమే. Contact: 7032776515.

కొత్తవలస టౌన్ పరిధిలో తక్షణమే ఇల్లు కట్టుకొనే పెసిలిటీతో బిల్డింగ్‌లకు ఆనుకొని రైల్వేస్టేషన్ దగ్గర 30 ఫీట్ రోడ్డుతో ప్లాట్లు ఒక చ॥గ॥ 2900/-కే ✆ 9059334789.

విశాఖజిల్లాలో విలేజ్ ఆనుకొని 30 ఫీట్‌రోడ్స్, కన్వర్షన్‌తో, మార్కెట్, బస్‌స్టాప్, వెంటనే ఇల్లు కట్టుకొనే పెసిలిటీతో ఒక్కొక్క Bit 500 చ॥గ॥ చ॥గ॥ 1200/-కే. 9618885533.

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. ఛార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

JOBS

Walk in Interview for SBI Life for Advisid & Telecallers, Salary+ Intciv. req. Rtd/ Emp, Housewifes, Pvt Emp. ✆ 7093158604, 8985482564.

Medical Coding Medlines Provides Training with Placement Guidance in just 45 days. ✆ 9866444667, 6646606. www.medlines.in

BSS Pvt. Ltd. Home Based Data Entry work Provided here System + Net required. Ph. No. 7075749592, 0891-2730599.

Wanted Exp. Salesman for Men's Wear Showroom (Experience Compulsory) Modern Point, Dwarakanagar, Vizag. Cont: 7995880376.

Wanted having Experience of Computers and Civil Works etc., (Male) Pref: Batchelor Urgently. Qlf.: Inter / Degree. 9666358437, 9866222603.

Grow- better skills and better Jobs looking for a Job? we offer training and employment with repute companies. Ph: 7337550603 @Anakapalli.

Wanted Office Boy for Homeo Trends multi speciality Homeo Clinc, Vizag Branch, Qualification- 10th. Contact: 9603851111.

Fixed Salary Jobs in Marketing. Qlf: Deg & Above. Work from Office only. Send Your Details (SMS/ Whatsapp only.) ✆ 88855 53830.

Part/Fulltime Jobs Online Promotion for all Students, Employees, Housewifes for a Free Demo & Training. Tech Media. ✆ 72074 14075.

Elecrician Required with Exp. in Indruil Construction Site work at Kommadi, Madhurawada. ✆ 77994 44307, 90140 60777.

HR (MBA HR) Required with 5 Yrs. HR Experiene in Consturction Sites. Work at Kommadi, Madurawada. ✆ 77994 44307, 90140 60777.

Wanted Sales Manager/ Executive for our Maddilapalem, Pedda Waltair, Gajuwaka Branches. Salary starts from Rs. 10000/- onwards. Age below 35 years ✆ 9703400048/ 47.

Glass Sheet Cutter & Designer Glass Marketing Salesman, Glass Worker Skilled, Computer Operator with Tally Accountant, Metal Roof Sheet Cutting Machine Operator, Duvvada Visakhapatnam. Ph: 7661927439, 7093233005.

Wanted Site Supervisor with or without Experience. Work at PM Palem, Madhurawada, Walk-in on 10 AM to 5 PM. ✆ 90631 52933.

Wanted Tale Callers- 2 Nos. with or without exp. Age below 35 yrs. Salary+ Commission. Qlf: No bar, Surya Estate ✆ 9063787864.

హెల్పర్స్ (పు/స్త్రీ) జీతం 300/- + భోజనం 10 To 10 ఎంప్లికైన వారిని నెల జీతానికి తిలక్ గార్మెంట్స్ ద్వారకానగర్, వైజాగ్. ✆ 7659961994.

మంచి లీడింగ్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు ఏజెంట్స్ కావలెను. కమీషన్ గణనకు 500/- ✆ 9849011203.

గాజువాక, గోపాలపట్నం, జగదాంబలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. వయస్సు 18 నుండి 35. జీతం: 10,000. ✆ 9618489173, 9603463555.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.॥ వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

Amruta's 6teen to 6t wanted experienced qualified Hair Stylist n Beautician & House keeping for a family salon. C: 9640662999.

సబ్ కాంట్రాక్టర్స్ కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి రోడ్ అప్రోచెస్‌కు మెరం సప్లయ చేయుటకు స్వంత లారీలు కలిగిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

రాంబిల్లిలో ఎలక్ట్రికల్ & మెకానికల్ వర్క్స్ పనిచేయుటకు ITI మరియు డిప్లొమా (EEE & MEC) చదివి 0-1 Yr. అనుభవంగలవారు కావలెను. ✆ 90591 32562.

మీ ప్రస్తుత ఉద్యోగానికి/చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో పార్ట్/ఫుల్ టైం వర్కచేస్తూ మంచి ఆదాయం సంపాదిస్తూ మీ కల్లని సాకారం చేసుకునే గొప్ప అవకాశం.✆ 7702607920.

ట్రాక్టర్ డ్రైవర్లు: లైసెన్స్ & అనుభవం గలిగి ఇండస్ట్రియల్ సైట్‌లో పనిచేయుటకు కావలెను. వర్కు: కొమ్మాది, మధురవాడ, వైజాగ్. ✆ 77994 44307, 90140 60777.

R. కమ్యూనికేషన్స్ గోపాలపట్నంలో పనిచేయుటకు టెక్నీషియన్స్, టెలికాలర్స్ (Female) & సేల్స్‌బాయ్స్ & గర్ల్స్ వెంటనే కావలెను. కాంటాక్ట్ రాజ్ సర్వీసెస్: 8099553355.

వైజాగ్, కర్నాటక, Hyd ఆయిల్ & గ్యాస్, కన్‌స్ట్రక్షన్, మ్యాన్‌ఫ్యాక్చరింగ్, పవర్‌ప్లాంట్స్ MNC Ltd. కం॥లో B.Tech, డిప్లొమా (Mech, Civil, EEE, EIE, CSE) B.Sc., M.Sc., B.M. ఫార్మసీ B.Com, M.Com. అకౌంటెంట్స్, ఆఫీస్ అసిస్టెంట్స్ సంఖ్యా ప్లేస్‌మెంట్‌కి కావలెను ✆ 7095100345, 9030022830.

Airtel పోస్టుపెయిడ్ కోసం పనిచేయుటకు టెలికాలర్స్ (F) కావలెను. అర్హత: ఇంటర్ & above. మధి జీతం+ ఇన్సెంటివ్. డైరెక్ట్ కాల్స్. ✆ 89788 32668, 70953 60313.

ఉచిత శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు Hardware & Retail కోర్సుల్లో ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశం. ✆ 96424 34570, 95733 44477.

రూమ్ బాయ్స్/ అటెండర్స్ కావలెను. వసతి+ భోజనం సౌకర్యం కలదు. జాబిలి బీచ్ ఇన్ విశాఖపట్నం ✆ 9848359977, 9030512553.

ఫ్లెక్సీప్రింటింగ్ యూనిట్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (M) కావలెను. #CMR సెంట్రల్ దగ్గర, రేసపువానిపాలెం. Call: 90000 50000 (10 AM- 8PM) deccandigitals@gmail.com

అన్ని రకాల టిఫిన్స్+ మీల్స్ చేయగలిగిన వంట మాస్టర్స్ కావలెను వసతి+ భోజనం కల్పించబడును. సత్యం జం॥ వైజాగ్ ✆ 8465999984/ 86.

సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. గాజువాక ఆటోనగర్‌లో పనిచేయుటకు. జీ:- 7000- 10,000/-, వయస్సు: 25-45. ✆ 99666 82926/ 83280 86183.

DRIVERS

Cab Driver with Valid Licence & Badge Number for UBER. Contact: Murthy * Mobile: ✆ 83670 03344.

TOURS & TRAVELS

కాశీయాత్ర * 4/3/18 * 10 రో॥ * 9 క్షే॥ * పూరి * కోణార్క్ *గయ *ప్రయాగ * అయోధ్య * నైమిశారణ్యం * కోల్‌కత్తా * భువనేశ్వరి ట్రావెల్స్ విశా॥ * 98496 56525/ 81215 56525.

గోవా, కర్నాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

వాటర్‌ఫాల్స్- జగదల్‌పూర్ యాత్ర *15/1/18 * 3 రో॥ * 8 క్షే॥ * దంతేశ్వరి * మూజియం *గుప్తేశ్వర్ * బాలాజీమందిర్ * జైపూర్ * రైలులో * భువనేశ్వరి ట్రావెల్స్ విశా॥- 1 * 98496 56525/ 81215 56525.

13రో॥ నేపాల్ ముక్తినాథ్ యాత్ర- కాశీ, లుంబిని, జనక్‌పూర్, పోక్రా, పశుపతినాథ్. రైల్లో యాత్ర తేది: 11-3-2018 మనిషి ఒక్కరికి: 19,999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

1 రో॥ పూరి, కోణార్క్, యాత్ర. రైల్లో యాత్ర తేది: 14-01-2018 అన్ని ఖర్చులతో ఒక్కరికి 1499/- Shree Rajesh Travels, VSP. 9347559136, 9963186928.

గుప్తేశ్వర్ *చిత్రకూట్ వాటర్ పాల్స్ యాత్ర * 15/1/18 * 2 రో॥ దంతేశ్వరి (శక్తిపీఠం) * జగదల్‌పూర్ కేవ్స్ *తారకేషన్ వాటర్ పల్స్ * బాలాజీ మందిరం * మ్యూజియం * భువనేశ్వరి ట్రావెల్స్ ✆ 98496 56525/ 81215 56525.

10 రో॥ బద్రీయాత్ర:- హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్ రైల్లో యాత్ర. తేది: 10-06-18, మనిషి ఒక్కరికి 11,999/-. Shree Rajesh Travels, Vizag. 9347559136, 9963186928.

భద్రాచలం- గోదావరినదిపై బోటుయాత్ర * 2 రో॥ * 15/01 రాత్రి * పాపికొండలు * పేరంటాలపల్లి * పోచారం * పర్ణశాల * ద్వారకతిరుమల * మద్ది ఆంజనేయస్వామి * భువనేశ్వరి ట్రావెల్స్ ✆ 98496 56525/ 98669 55238.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



గొయ్యి.. చూడకుంటే ప్రమాదమోయీ!

అరకులోయ - పాడేరు రహదారిలో డుంబ్రిగుడ మండలం బురదగెడ్డ వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెన వద్ద 20 అడుగుల లోతున పెద్ద గొయ్యి పడటంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు భయపడుతున్నారు. గొయ్యి ఉందని ఇక్కడ ప్రమాద సూచిక ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.
– బి.శంకరరావు, డుంబ్రిగుడ

మురుగు వీధిలో..

అనకాపల్లి పట్టణంలోని రింగు రోడ్డు సమీపంలో శ్రీ వారి వీధిలో మురుగు పారుదల వ్యవస్థ అధ్వానంగా ఉంది. మురుగు నీరు పోయేందుకు మార్గం లేక రహదారిపైకి చేరుతోంది. మురుగు నీటిలో నుంచి రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
– సాయిచరిత, అనకాపల్లి



పౌర పాత్రికేయం..
మీరూ స్పందించండి!

ఫొటో, వివరాలు పంపాల్సిన నంబరు
96186 78903



సమస్య ఏదైనా.. తీవ్రత తెలిసేలా చిత్రంతో పాటు వివరాలు క్లుప్తంగా ఇస్తూ మీ పేరు, ఊరు తప్పనిసరిగా తెలియజేయగలరు.



గొయ్యి ఉంది జాగ్రత్త

చోడవరంలోని అన్నవరం వీధిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద తాగునీటి పైపులైన్ పిట్ వాల్వ్ ఏర్పాటు కోసం గొయ్యి తవ్వారు. పనులు పూర్తయిన తర్వాత గొయ్యిపై రక్షణగా మూత ఏర్పాటు చేయకుండా వదిలేశారు. రాత్రి సమయాల్లో వాహన చోదకులు ఆదమరిస్తే గొయ్యిలో పడే ప్రమాదముంది. – వాసు, చోడవరం

పూడిమడక రోడ్డులో పూడిక



అనకాపల్లి నుంచి పూడిమడక వెళ్లే రహదారిలో మురుగు కాలువల్లో వ్యర్థాలను నెలల తరబడి తొలగించడం లేదు. దీంతో మురుగు నీరంతా రహదారిపైకి చేరుతోంది.
– బి.శ్రీనివాస్, అనకాపల్లి

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

నేడు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు సర్వశిక్షా అభియాన్ పీవో శివరామ్‌ప్రసాద్ తెలిపారు. బుధవారం ఏయూ కాన్వొకేషన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 90 మంది మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపాల్టీ, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు సంబంధించిన ఉపాధ్యాయులతో పాటు అన్ని కేటగిరీలు హెచ్.ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్, పీఈటీ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఈ అవార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు, స్టేట్ ఎస్.ఎస్.ఎ ప్రాజెక్టు అధికారి హాజరవుతున్నట్లు చెప్పారు.

ఆరుగురు ఉపాధ్యాయినులకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు

విశాఖ గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఆరుగురు ఉపాధ్యాయినులు సావిత్రిబాయి పూలే రాష్ట్ర స్థాయి పురస్కారాలకు ఎంపికయ్యారని సర్వశిక్షా అభియాన్ జిల్లా పథక సంచాలకుడు శివరామ్‌ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎస్ఎస్ఏ రాష్ట్ర పథక సంచాలకుడు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రకటించారన్నారు. జిల్లా నుంచి ఉత్తమ కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిణిగా పద్మనాభం కేజీబీవీ ఎస్ఓ కుమారిగంగా, ఉత్తమ స్కూల్ అసిస్టెంట్‌గా ఎస్.రాయవరం మండలం చెట్టుపల్లి ఎంపీయూపీ పాఠశాల ఉపాధ్యాయిని రమాదేవి, ఎస్జీటీ కేటగిరిలో పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం ఎంపీపీఎస్ ఉపాధ్యాయిని అనసూయ, తెలుగు విభాగంలో సబ్బవరం కేజీబీవీ ఉపాధ్యాయిని లెక్కల లలితభానుకుమా, బయో సైన్స్ విభాగంలో రాంబిల్లి కేజీబీవీ ఉపాధ్యాయిని సరోజిని, ప్రత్యేక విద్యా బోధన విభాగంలో గాజువాక భవిత కేంద్రం ఉపాధ్యాయిని ఉమాదేవి ఎంపికయ్యారని పేర్కొన్నారు.

వామనావతారంలో అప్పన్న దర్శనం



ఊరేగుతున్న అప్పన్నస్వామి

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి మంగళవారం వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాపత్ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో స్వామికి వేకువ జామున సుప్రభాత సేవ, ఆరాధనలు జరిగాయి. రాత్రి 7గంటలకు స్వామి దర్శనాలు నిలుపు చేశారు. అనంతరం స్వామిని శోభాయమానంగా అలంకరించారు. ఉభయ దేవేరులతో స్వామిని ఆస్థాన మండపంలో అధిష్ఠింపజేశారు. వేద పారాయణం, దివ్య ప్రబంధ పారాయణం చేశారు. తర్వాత స్వామిని ముత్యాల పల్లకిలో అధిష్ఠింపజేశారు. హరినామ సంకీర్తనలతో మాడ వీధుల్లో స్వామి తిరువీధి ఉత్సవం వైభవంగా జరిగింది.

శ్రీనివాస కల్యాణానికి భారీ ఏర్పాట్లు

లక్ష్మీపురం (చోడవరం గ్రామీణం); న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురంలో వచ్చేనెల ఆయిదో తేదీన హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్లుపై మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీనవర్గాలైన నివసించే ప్రదేశాల్లో శ్రీనివాస్‌ని కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుమల నుంచి భజన బృందం వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఆరోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆరు గంటల వరకు సాంస్కృతిక హరికథ భజన, అన్నమాచార్య కీర్తనలు వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 8.30 వరకూ స్వామి కల్యాణం ఉంటుందన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమరసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 దేవాలయాను నిర్మించామన్నారు. ప్రతిచోట కల్యాణం నిర్వహిస్తామన్నారు. అలాగే రోలుగుంట, అనకాపల్లిలో దేవాలయాలను నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సమన్వయకర్త నరసింహాచారి, నాగేశ్వరరావు, సర్పంచి ఆదిగణపతి నాయుడు, అప్పారావు, కామరాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో స్థల పరిశీలన చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేకాధికారి శ్రీనివాస్

ప్రభుత్వ భూముల పరిశీలన

చందనాడ, బుచ్చిరాజుపేట(నక్కపల్లి), న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం సేకరించిన భూములను సంయుక్త కలెక్టర్ సృజన మంగళవారం పరిశీలించారు. నక్కపల్లి వచ్చిన ఆమె రాజయ్యపేట, చందనాడ, బుచ్చిరాజుపేట, నల్లమట్టిపాలెం, ఎన్.నర్సాపురం గ్రామాల్లో భూములను పరిశీలించారు. ఉపమాక గ్రామ కంఠం, నక్కపల్లిలోని కొంత భాగాన్ని దేవస్థానం భూమిగా చూపడంతో రిజిస్ట్రేషన్లు జరగడంలేదని ఎంపీటీసీ సభ్యుడు కొప్పిశెట్టి హరిబాబు జేసీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కాలం ఇక్కడ ఎటువంటి ఇబ్బందులేదని, ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు ఆపేశారని అన్నారు. దీని కారణంగా యజమానులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి జేసీ హామీ ఇచ్చారు. ఈ బాధ్యతను ఆర్డీఓ కోరాడ సూర్యారావుకు అప్పగించారు. తహసీల్దార్ ఎస్.రాణి అమ్మాజీ, ఆర్.ఐ. బంగారాజు తదితరులున్నారు.




భూముల వివరాలు చూస్తున్న జేసీ

7న అనకాపల్లిలో 'మిస్టర్ విశాఖ 2018' పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకొని జన జాగరణ సమితి నగర శాఖ, విశాఖ జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈనెల ఏడున అనకాపల్లిలో 'మిస్టర్ విశాఖ 2018' జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.గురునాథరావు చెప్పారు. మంగళవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాల్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువకుల చేతిలో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న స్వామి వివేకానంద సందేశం స్ఫూర్తితో జనజాగరణ సమితి బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు, కొట్నివీధిలో గల రామాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు వివరించారు. 50 కేజీల లోపు నుంచి 75 కేజీల పైన మాస్టర్స్ ఒక తరగతి మాత్రమేనని, ప్రతి తరగతికి 5 బహుమతులు, మూడు తరగతులకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. శరీర తూకాలు ఏడవ తేదీ మధ్యాహ్నం 3.30గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9553115056, 9966860419 చరవాణి సంఖ్యలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ సభ్యులు జి.స్వరూప్, అనుదీప్, కె.దామోదర్, సాయికిరణ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాల్ని విడుదల చేస్తున్న గురునాథరావు






ఈనాడు, హైదరాబాద్ – న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం

తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ పండ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. టోకునే కాకుండా చిల్లరగానూ ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒక చోట వీటి స్టాళ్లు కన్పిస్తే.. నేడు ఏ గల్లీలో చూసినా పండ్లు విక్రయించే చిల్లర వ్యాపారులు కనిపిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరగడం వీటి అమ్మకాలు ఊపందుకోవడానికి ఒక కారణం.

దేశవాళితో పాటు విదేశీ రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇవి ఒకప్పుడు పెద్దపెద్ద వాణిజ్య కేంద్రాల్లో కన్పించేవి. ప్రస్తుతం వాటిని దాటి ఇళ్ల ముంగిట తోపుడు బండ్లపైనా దర్శన మిస్తున్నాయి. గతంతో పోల్చితే ధరలు దిగి రావడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.



ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు



✦ నానాటికీ పెరుగుతున్న వినియోగం ✦ విదేశీ పండ్లపైనా మక్కువ ✦ వాణిజ్య కేంద్రాలను దాటి తోపుడు బండ్లపైనా అమ్మకాలు

అమెరికా స్ట్రాబెర్రీ... న్యూజిలాండ్ కివి... వాషింగ్టన్ ఆపిల్.. కాలిఫోర్నియా ద్రాక్ష.. ఆస్ట్రేలియా లియన్ పియర్.. డ్రాగన్.. ఎడారి దేశాల ఖర్జూరాలు.. ఇలా అనేక రకాల విదేశీ పండ్లు ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో దర్శనమిస్తున్నాయి. విదేశీ రకాలైన జామ, బొప్పాయి, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్ ఆపిల్, దానిమ్మ, నేల పనస, కర్బూజ తదితర రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అన్ని రకాల రుచులను ఆస్వాదించడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కివీ, స్ట్రాబెర్రీ లాంటి విదేశీ రకాలను ఇళ్ల వద్దకు తెచ్చి విక్రయిస్తుండటం విశేషం. ఆరోగ్యవంతులైనా... అనారోగ్యంతో బాధపడే వారైనా పండ్లను తినవచ్చు. కొన్నిటిలో పీచు పదార్థం ఎక్కువ ఉండటం వల్ల మలబద్ధక సమస్య ఉండదు. మరికొన్ని రకాలు అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు పండ్లను తీసుకోవడం వల్ల బరువును తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

భారీగా పెరిగిన దిగుమతులు..

జిల్లాలో ఏడాది పొడవునా సీజన్ వారీగా పండ్లను అందుబాటులో ఉంచుతున్నారు.. ఫలాలు తిని ప్రయోజనం పొందాలన్న వైద్యుల సూచన మేరకు పండ్ల కొనుగోలు పెరిగినట్లు వ్యాపారులు అంటున్నారు. వేసవి కాలంలో మామిడి, బొప్పాయి, ద్రాక్ష, శీతాకాలంలో యాపిల్, కమలా, వర్షాకాలంలో పైనాపిల్, దానిమ్మతో పాటుగా కర్బూజా, తెలద్రాక్ష, నల్లద్రాక్ష, బత్తాయి పండ్ల అందుబాటులో ఉంచుతున్నారు. అనకాపల్లిలో 10వరకు హోల్‌సేల్ పండ్ల మార్కెట్‌లు ఉన్నాయి. వీరి నుంచి రిటైల్ వ్యాపారులు కొనుగోలు చేసి ప్రజలకు ఎక్కడికక్కడ అమ్ముతున్నారు. అనకాపల్లిలో గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి వచ్చిన హోల్‌సేల్ వ్యాపారులు అన్ని రకాల పండ్లను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. వీటితో పాటుగా డ్రై ఫ్రూట్‌ను కూడా గ్రామీణ జిల్లావాసుల కోసం ఇక్కడికి రప్పిస్తున్నారు. గతంలో ఇవి కావాలంటే విశాఖ నగర ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చేది. డ్రై ఫ్రూట్స్ ప్రాధాన్యం పెరగడం, వీటి కొనుగోలుపై ఆసక్తి చూపడంతో స్థానికంగా అందుబాటులోకి తెచ్చారు.



ఎక్కడ నుంచి వస్తున్నాయంటే..

గ్రామీణ జిల్లా కేంద్రం అనకాపల్లిలో పండ్ల వ్యాపారం గత ఏడాది లాభసాటిగానే జరిగిందని వ్యాపార వర్గాలు అంటున్నారు. ఏడాదికి రూ.3కోట్లకు పైగా వ్యాపార లావాదేవీలు మార్కెట్లో జరుగుతాయి.



● **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్‌లాండ్స్, కెనడా, చైనా నుంచి ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



● **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ.1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ. 3వేల వరకు అమ్ముడుపోతోంది.



● **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ.1000 వరకు పలుకుతోంది.



● **పియర్స్‌లో ఆకుపచ్చ, ఎరుపు రకాలు..** వీటిలో విదేశీ రకం కెనడా నుంచి దిగుమతి అవుతున్నాయి. స్వదేశీ రకం సిమ్లా నుంచి ఎక్కువగా వస్తున్నాయి. ఆకుపచ్చ, ఎరుపు రకాల్లో ఇవి ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండింటికి ఆదరణ ఉంది. 32 పండ్లు ఉండే పెట్టె విదేశీ రకం అయితే రూ.2వేలు, స్వదేశీ రకం రూ.15 వందల వరకు అమ్ముడుపోతున్నాయి.



● **సంత్రాలు..** కెనడా, చైనా, నెదర్‌లాండ్స్ నుంచి వస్తున్నాయి. ఈ రకాలు ఎక్కువగా జూస్‌కు వినియోగిస్తారు. విదేశీ కావడంతో ధర ఎక్కువే 10 కిలోల పెట్టె ధర రూ.2వేల వరకు ఉంది. దేశవాళి రకాలు మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తాయి. ధర విదేశీ రకంతో పోలిస్తే సగాని కంటే తక్కువే.



పోషకాలు.. ఔషధ గుణాల సమ్మేళనం...

ప్రతి పండు పోషకాల సమ్మేళనమే. ఆయా సీజన్‌లో వచ్చే ఫలాలను తినడం ఎంతో మేలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల పండ్లు రోగాలను నయం చేస్తాయి. అధిక రక్తపోటు, అల్జీమర్స్ లాంటి జబ్బులకు ఔషధాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.



● విటమిన్ సి, కె., రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

● జామపండులోని పీచు పదార్థం వల్ల మలబద్ధకం ఉత్పన్నం కాదు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. ఈ పండును తీసుకోవడం కడుపు నిండిన భావన కలుగుతుంది. సరైన పోషకాలు అందుతాయి. దీంతో ఇతర ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య తగ్గుతుంది. ఏ విటమిన్ ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



● దానిమ్మలో పొటాషియం, ఏ, సి, బి6 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రొమ్ము, ప్రొస్టేట్ ఇతర కేన్సర్లు రాకుండా నివారిస్తాయి. గర్భిణులు దానిమ్మ పండ్లు తీసుకుంటే శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తుంది. కాలేయ సమస్యలు నివారిస్తుంది. దానిమ్మ వివిధ రకాల అలెర్జీలను నియంత్రణలో ఉంచుతుంది.

● నేరేడు పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచడటంతోపాటు కళ్లు, చర్మ సౌందర్యానికి మంచివి. శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెంచడానికి ఇవి దోహదం చేస్తాయని అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

● బొప్పాయిలో ఉండే పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌తో పాటు పెద్దపేగు కేన్సర్ ముప్పును తప్పిస్తుంది. వీటిలో సి, ఎ విటమిన్లు ఉంటాయి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ వ్యాధి నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తుంది. కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

● అన్ని ఫలాల కంటే చౌక అరటి పండు. దీనిలో తక్షణం శక్తిని ఇచ్చే గుణం ఉంటుంది. కాలంతో పని లేకుండా అన్ని సీజన్లలో ఇవి దొరుకుతాయి. యాంటీ ఆక్సిడెంట్లుతోపాటు విటమిన్లు, మినరళ్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల అరటి పండులో 90 కాలరీల శక్తి, 10 గ్రాముల పీచు, 12 గ్రాముల చక్కెర లభిస్తుంది. జీవక్రియలకు ఉపయోగపడే పోషకాలతోపాటు కాల్షియం, ఐరన్ ఉంటుంది. రక్తపోటును నియంత్రించి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.



అందుబాటు ధరల్లో...

- రాము, పండ్ల వ్యాపారి, అనకాపల్లి



గ్రామీణ జిల్లాలోనూ పండ్ల కొనుగోలుపై ఆసక్తి పెరుగుతోంది. వినియోగదారుల సౌకర్యార్థం వివిధ రకాల పండ్లను అందుబాటులో ఉంచుతున్నాం. అన్నివర్గాల ప్రజలు కొనుగోలు చేసేందుకు వీలుగా వీటి ధరలు ఉండడం, వీటిని తినడం వల్ల ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉంటున్నాయి. సీజన్ వారీగా దొరికే పండ్లను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల పండ్లను అందుబాటులో ఉంచుతున్నాం.

అన్ని రకాలు కొంటున్నారు...

- గోపి, వ్యాపారి, అనకాపల్లి



గత ఏడాది పండ్ల వ్యాపారం బాగుంది. మార్కెట్లో సీజన్ వారీగా అందుబాటులో ఉండే అన్ని రకాల పండ్లను అందుబాటులో ఉంచడం వల్ల వీటిని కొనుగోలు చేయడంపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. హోల్‌సేల్ ధరల్లోను పండ్లను ప్రజలకు అందించడం వల్ల వీటి ధరలు తక్కువగానే ఉంటున్నాయి. అన్నివర్గాల ప్రజలు పండ్లను పౌష్టికాహారంగా తీసుకుంటున్నారు.

విదేశీ పండ్లలో.. పోషకాలు భలే...

● **కివి:** ద్రాక్షలాగానే ఇది తీగకు వేలాడే పంట. పులుపు తీపి కలిగిన రుచి ఉంటుంది. విటమిన్ సి, కె, ఇ అధికంగా ఉంటాయి. ఔషధ గుణం సంపన్నం.

● **ప్లమ్:** చూడటానికి చిన్న ఆపిల్, చిన్న సైజు టమాటాలా కనిపిస్తుంది. పెద్ద రేగు పండు సైజులో ఉంటుంది. ఇందులో క్యాల్షియం, సి, బి విటమిన్లు, మెగ్నీషియంతోపాటు ఇతర పోషకాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఫైబర్ వల్ల జీర్ణశక్తి పెంచుతుంది.

● **డ్రాగన్:** క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్పరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సర్లను నియంత్రిస్తుంది.

● **చెర్రీ:** ఇవి నగరానికి అధికంగా దిగుమతి అవుతుంటాయి. ఇందులో కార్బొహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.

● **స్ట్రాబెర్రీ:** విదేశాలతోపాటు మన వద్ద కూడా ఇది పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.

మైనపు పూత, కార్బైడ్‌లతో జాగ్రత్త...

చాలా విదేశీ పండ్లను విదేశాల నుంచి రప్పిస్తున్నారు. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. అమెరికా నుంచి ఆపిల్స్ హైదరాబాద్ మార్కెట్‌కు రావాలంటే తక్కువలో తక్కువ 40 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద ఉంచి బాగా కడిగితే మైనపు పూతతోపాటు రసాయన అవశేషాలు లేకుండా చేసుకోవచ్చు. విదేశాల నుంచి వస్తున్న పండ్లను కొని తినాలంటే దుకాణం నుంచి తెచ్చాక తినే వరకు చాలా భద్రంగా కాపాడాలి. 2 డిగ్రీల ఉష్ణోగ్రత లోపు నిల్వ చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా వాటిపై ఉన్న మైనపు పూత కరిగి త్వరగా పాడయ్యేందుకు ఆస్కారం ఉంది. మామిడి పండ్ల సీజన్‌లో వాటిని ఎక్కువగా మగ్గించడానికి కార్బైడ్ వినియోగిస్తుంటారు. శరీర అవయవాలను ఇది తీవ్రంగా దెబ్బ తీస్తుంది. అయితే ప్రస్తుత రకాల్లో దీనిని వినియోగించడం తక్కువ. మైనపు పూత విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి...

● పండ్లలో సహజంగానే ఫ్యాట్, సోడియం, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ అసలు ఉండదు. అతి ప్రధానమైన పోషకాలు లభిస్తాయి. వివిధ రోగాలతో బాధపడే వారికి పండ్లు తినాలని వైద్యులు సూచిస్తుంటారు.

● అరటి పండ్లు, కమలాల్లో పొటాషియం అధిక స్థాయిలో లభ్యమవుతుంది. ఇది ఎక్కువగా ఉన్నవి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

● పండ్లలోని పీచు పదార్థాల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాణాలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడే ముప్పు తగ్గుతుంది. జీర్ణక్రియకు సహాయపడి మలబద్ధకం రాదు.

● సి విటమిన్ శరీరంలోని కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గాయాలు తొందరగా మానేలా చేస్తుంది. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

మార్కెట్లకు పండ్ల కళ

హైదరాబాద్‌లోని గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి రకరకాల పండ్లు విక్రయానికి తేవడంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విరివిగా వస్తాయి. ఆపిల్, బత్తాయి, సంత్రా, దానిమ్మ, జామ, సపోట, పైనాపిల్, ద్రాక్ష దిగుమతి అవుతున్నాయి. మహారాజ రకం ఆపిల్‌పై ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. దానిమ్మలో గణేష్, బేదా రెండు రకాలు వినియోగదారులను ఆకట్టుకుంటాయి. ఇప్పుడిప్పుడే ద్రాక్ష పంట చేతికందడంతో మార్కెట్‌కు వస్తోంది. గింజ లేని ద్రాక్షకు మంచి డిమాండ్ ఉంది. ఇది హోల్‌సేల్ కావడంతో వినియోగదారులకు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇక్కడ లేదు. నలుగురు కలిసి వారికి కావాల్సిన పండ్ల రకాలు ఒకటి రెండు పెట్టెల చొప్పున కొనుగోలు చేసుకుని విడివిడిగా పంచుకుంటారు.

అలర్జీలు ఉంటే.. 'అవి' తినొద్దు

- డాక్టర్ రమణప్రసాద్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు, కిమ్స్



సాధారణ జలుబు నుంచి కాపాడుకోవడానికి నిమ్మజాతి పండ్లు నిమ్మకాయ, బత్తాయి, ఆరెంజ్, ఉసిరి కాయ మంచిది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటీస్, అలర్జిక్ బ్రాంకైటిస్, ఆస్తమా ఉన్నవారు వీటిని తీసుకుంటే మాత్రం కొందరిలో సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి శ్వాసకోశ అలర్జీలు ఉన్నవాళ్లు ఈ రకాల పండ్లకు దూరంగా ఉండటమే మంచిది. కొందరు అప్పటి వరకు మంచిగా ఉన్నా సరే... ఈ రకాల పండ్లు తిన్నా, జ్యూస్ తాగినా.. కొంత సేపటికి ఒక్కసారిగా గొంతులో నస, దగ్గు, జలుబు, ముక్కు కారడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి వారు వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మేలు. సీతాఫలం కూడా ఆస్తమా ఉన్నవారిలో సమస్యను ఎక్కువ చేస్తుంది. సాధారణంగా ఆపిల్, బొప్పాయి, సపోటా, దానిమ్మ పండ్లు అలర్జీలకు గురి చేయవు. ఇవి తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో పండ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా శుభ్రంగా కడిగి తీసుకోవాలి. సిట్రస్ అధికంగా ఉండే వాటిని ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ పెరిగి ఆస్తమా తీవ్రతకు కారణమవుతుంది. బెర్రీ పండ్లు కూడా అలర్జీలకు కారణమవుతాయి.

కిడ్నీ రోగులు వీటికి దూరంగా ఉండాల్సిందే..

- డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, సీనియర్ నెఫ్రాలజిస్టు, నిమ్స్



కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆపిల్, బొప్పాయి తప్ప అన్ని రకాల పండ్లకు దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే పండ్లలో పొటాషియం శాతం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో ఇది అవసరం. అదే కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో పొటాషియంను మూత్ర పిండాలు వడ పోయలేవు. ఫలితంగా రక్తంలో పేరుకు పోతుంది. దీంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. పుచ్చకాయ, దానిమ్మ, అరటి, మామిడి పండ్లు, సపోటాల్లో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. వీటికి దూరంగా ఉండాలి. అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఎక్కువ పండ్లు తీసుకోవాలి. కాల్షియం, పొటాషియం ఉన్నవి తీసుకోవడం వల్ల రక్త నాళాలు బాగా పనిచేస్తాయి. 5-10 శాతం బీపీ తగ్గించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, పండ్లు తీసుకోవడం వల్ల బీపీని నియంత్రణలో పెట్టుకోవచ్చు. మధుమేహం ఉన్నవాళ్లు అన్ని రకాల పండ్లు మితంగా తినొచ్చు. అయితే భోజనంతో పాటు తినకూడదు. భోజనంలో చాలా కేలరీలు ఉంటాయి. శరీరంలో సుగర్ స్థాయి పెంచుతాయి. స్నాక్స్, అల్పాహారం సమయంలో వీటిని తీసుకోవాలి. ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు.

బెల్లం దిమ్మలతో కళకళ

రికార్డుస్థాయిలో అమ్మకాలు



మార్కెట్‌లో అమ్మకానికి వచ్చిన బెల్లం దిమ్మలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో మంగళవారం ఎక్కడ చూసినా బెల్లం దిమ్మలే కనిపించాయి. చాలాకాలం తర్వాత మార్కెట్ కళకళలాడింది. జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన అనకాపల్లి మార్కెట్‌లో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. జిల్లా నలు మూలల నుంచి రైతులు తీసుకువచ్చిన 42,581 దిమ్మలు అమ్మారు. ఈ సీజన్‌కు ఇదే అత్యధికం. గత ఏడాది ఇదే సమయానికి 31వేల దిమ్మలు అమ్మకాలు చేశారు. అప్పటికి అదే అత్యధికమని భావించారు. ఈసారి ఆ రికార్డు అధిగమించారు. భారీగా బెల్లం రావడంతో సహజంగానే అన్ని రకాల ధరలు తగ్గాయి. మంగళవారం ఒక్కరోజే దాదాపు రూ.2.13 కోట్ల విలువైన అమ్మకాలు సాగాయి. సంక్రాంతి పండగ నిమిత్తం పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు ఇక్కడ నుంచి ఎక్కువగా సరకు ఎగుమతి అవుతున్నట్లు వర్తకులు తెలిపారు. రైతులు కూడా పండగ ఖర్చుల నిమిత్తం నూతన సంవత్సరంలో అధికంగా బెల్లం తయారు చేస్తుంటారు. బెల్లం అమ్మకాల ద్వారా వచ్చే డబ్బుతోనే జిల్లాలో అధిక శాతం రైతులు పండగ ఖర్చులు చేస్తారు. అందుకే ప్రస్తుతం అన్ని ప్రాంతాల నుంచి మార్కెట్‌కు సరకు వస్తోంది.

నేటి నుంచి దుస్తుల అమ్మకం

గవరపాలెం(అనకాపల్లి), న్యూస్‌టుడే: స్థానిక గవరపాలెం శ్రీగౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం నుంచి దుస్తుల అమ్మకాలు చేపట్టనున్నట్లు అధ్యక్షుడు కర్రి మహాలక్ష్మినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రైతులకు తక్కువ ధరలకే కాటన్ చీరలు, పంచెలు, దుప్పట్లు, తువ్వాళ్లు, లుంగీలు అమ్ముతామన్నారు. ఇందునిమిత్తం ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు.

సర్వం సిద్ధం

- స్వచ్ఛతలో హ్యాట్రిక్ దక్కేనా...
- నేడు దిల్లీ బృందం పరిశీలన



కొత్తవీధిలోని ప్రజామరుగుదొడ్డి

నర్సీపట్నం, నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) మున్సిపాలిటీగా మూడోసారి అవార్డు కోసం నర్సీపట్నం తహతహలాడుతోంది. పురపాలక సంఘం పరిధిలోని స్వచ్ఛతను పరిశీలించేందుకు బుధవారం దిల్లీ బృందం ఇక్కడికి రానుంది. దీంతో మున్సిపల్ అధికారులు పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఏళ్ల తరబడి ఆరుబయట మలవిసర్జన ప్రాంతాలుగా కొనసాగుతున్న ప్రాంతాలను ఇప్పటికే పూర్తిగా మార్చారు. ఇంకా అక్కడక్కడ కొనసాగుతున్న ఈ పరిస్థితిని కూడా గత కొన్ని రోజుల నుంచి పక్కాగా అరికట్టారు.



స్వచ్ఛతపై ప్రచార బోర్డులు

మున్సిపాలిటీకి గతంలో రెండుసార్లు స్వచ్ఛ అవార్డులు లభించాయి. వీటి కాలపరిమితి ఆరునెలల సమయం ముగియడంతో ఇప్పుడు మూడోసారి కూడా మున్సిపాలిటీ స్వచ్ఛ పరీక్షకు సిద్ధమైంది. దిల్లీకి చెందిన క్వాలిటీ కంట్రోల్ బృందం ఇక్కడ అన్నింటినీ నిశితంగా పరిశీలించి సంతృప్తి చెందిన అనంతరం ధ్రువపత్రం అందజేస్తుంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లకు వాడుక నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. పరిశుభ్రత ప్రాధాన్యాన్ని పేర్కొని ఉన్న బోర్డులను ఏర్పాటు చేశారు. ఇప్పుడు కూడా మున్సిపాలిటీకి అవార్డు దక్కినట్లయితే ఇక్కడి స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీకి 150 మార్కులు కలుస్తాయి. దీంతో హ్యాట్రిక్ ధ్యేయంగా అన్ని అంశాల్లో మున్సిపాలిటీని మరింత స్వచ్ఛంగా తీర్చిదిద్దామని అధికారులు పేర్కొంటున్నారు.

దోషులను గుర్తించేందుకు రంగంలోకి...

(మొదటిపేజీ తరువాయి) దరఖాస్తులను పట్టుకుని బుధవారం నుంచి రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేయనున్నారు. తెదేపా అధిష్ఠానం ఆదేశం మేరకు కొద్దిరోజుల క్రితం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పేరిట నాయకులు ప్రతి ఇంటికి వెళ్లారు. ఆయా ఇళ్లలో ప్రభుత్వం నుంచి ఏ సాయం కోరుకుంటున్నారో తెలుసుకున్నారు. పింఛన్లకు విజ్ఞప్తులు వచ్చినప్పుడు అర్హులా, కాదా అన్నది నాయకులు పరిశీలించి వివరాలు తీసుకున్నారు.

ఇలా సేకరించిన వివరాల ప్రకారం 1650 మంది మాత్రమే పింఛన్లకు అర్హులు ఉన్నారని తెదేపా నాయకులు అధిష్ఠానానికి నివేదించారు. కొద్దిరోజుల క్రితం మంత్రి అయ్యన్న తెదేపా నాయకులతో సమావేశమై పింఛన్ల అంశంపై చర్చ ప్రారంభించినప్పుడు నాయకులంతా పింఛన్లకు అర్హులు ఎక్కువ మంది ఉన్నారని, మొదట అనుకున్న దానికంటే రెండు రెట్లు పెరుగుతున్నారని వివరించారు. వృద్ధులకు పింఛను ఇవ్వాలంటే 65 ఏళ్ల వయసు ఉండాలి. చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు సరిపోతుంది. రోజుల తేడాలో 1650 నుంచి అర్హుల దరఖాస్తులు 5019కి పెరిగిపోవడంతో మంత్రి విస్తుపోయారు. తనదైన శైలిలో సమాచారం రప్పించుకున్నారు. డబ్బులు తీసుకుని నర్సీపట్నంలోని కొన్ని కేంద్రాల్లో ఆధార్ కార్డుల్లో వయసు మార్చేసినట్టు ఆయనకు సమాచారం అందింది. ఇది నీచమైన పని అని, క్షమించరాని నేరమని భావించిన అయ్యన్న నేరుగా జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి విచారణ చేయించాలని ఆదేశించారు. ఏ కేంద్రంలో వయసు మార్పు జరిగిందో నిగ్గు తేల్చి ఆ కేంద్రాల అనుమతి రద్దు చేసి ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు కేసు నమోదు చేయాలని సూచించారు. దీంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఆధార్ కేంద్రాల్లో మార్పులు జరిగాయా, లేక ఈ-సేవా కేంద్రాల్లో వ్యవహారం నడిచిందా అన్న కోణంలో పరిశీలన జరుగుతుందని సమాచారం. ఇలా వయసు మార్పులు చేయించి దరఖాస్తులు చేయించింది ఎవరన్నది కూడా ఆరా తీయిస్తున్నట్టు తెలుస్తోంది.



సభకు హాజరైన ప్రజలు

అవసరాలకు అనుగుణంగా బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి) బడ్జెట్ రూ. 1.56 లక్షల కోట్లుగా మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి మాత్రం ఆగడం లేదని, అయినా ఏం చేద్దామనే ఉద్దేశంతో పాదయాత్రలు చేస్తున్నారో ఎవరికీ అర్థం కావడంలేదని పరోక్షంగా జగన్‌నుద్దేశించి విమర్శించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి కేంద్రం సాయంతో చేపడుతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరతారన్నారు. జరుగుతున్న పనులు, అభివృద్ధిని చూడలేక ప్రతిపక్ష నాయకులు ఒక్కొక్కరూ ఒక్కో విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. విపక్షాలు చేసే అర్థంలేని మాటలను పట్టించుకునే తీరిక మాకులేదని, ప్రజల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మరోవైపు నిరుద్యోగ భృతిని త్వరలోనే అమలు చేయనున్నారని, ఇందుకు అవసరమైన విధివిధానాలు తయారు చేస్తున్నారని వివరించారు. దేశంలో పలు రాష్ట్రాల్లో దీన్ని అమలు చేసినా, విజయవంతం కాలేదని, ఇక్కడ ఎటువంటి సమస్య తలెత్తకుండా విజయవంతంగా అమలుచేయడానికే ప్రభుత్వం దృష్టిసారించిందని తెలిపారు. కేవలం యువతకు భృతి ఇవ్వడమేకాకుండా, వారి ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేయించాలన్న ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. పెళ్లికానుకల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. ప్రతిఒక్కరికీ పక్కా ఇల్లు ఉండాలన్న ఆలోచన ఎన్టీఆర్‌కు వచ్చిందనేనని వివరించారు.

రాష్ట్రంలో లక్షల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, రాష్ట్ర, కేంద్రం నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 3.5 లక్షలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 14 లక్షల ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని, దీని విలువ సుమారు రూ. 6వేల కోట్లుంటుందన్నారు. జియోట్యాగింగ్ చేయడానికి నిర్వహించిన సర్వేలో ఈ అవినీతి బయటపడిందన్నారు. రైతు, డ్వాక్రా రుణమాఫీ కార్యక్రమాలను చేపట్టామని, రూ. 24వేలకోట్లు రైతు రుణాలను మాఫీ చేయాల్సి ఉండగా ఇంతవరకు రూ.14వేల కోట్ల మేర చెల్లింపులు చేశామన్నారు. నెలాఖరులోగా రూ. 800కోట్లు చెల్లిస్తామన్నారు. పొదుపు సంఘాలకు జరగాల్సిన చెల్లింపులు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. పూర్వ గ్రామాభివృద్ధి కోసమే ఎక్కువగా వినతులు వచ్చేవని, ప్రస్తుతం వ్యక్తిగత సమస్యల కోసమే ప్రాధాన్యత పెరిగిందన్నారు. అభివృద్ధి మరింతగా జరగాలంటే ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా సంపూర్ణంగా సహకారం అందిస్తేనే సాధ్యపడుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి పలువురు రైతులకు రైతు రథం తాళాలను అందించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. తర్వాత మంత్రిని, జేసీ సృజనను ఎమ్మెల్యే వంగలపూడి అనిత సత్కరించారు. ఎంపీడీఓ పి.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నర్సీపట్నం ఆర్డీఓ కోరాడ సూర్యారావు, సర్పంచి వీసం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఒకరి దుర్మరణం



గండినాయుడు (పాత చిత్రం)

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం జోడుగుళ్ల కూడలి వద్ద అనకాపల్లి- ఆనందపురం జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం లారీ ఢీకొని సబ్బవరం గ్రామానికి చెందిన గండి నాయుడు (35) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్సై ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గండినాయుడు మంగళవారం ఉదయం టీ తాగేందుకు జోడుగుళ్ల కూడలికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో అనకాపల్లి నుంచి పెందుర్తి వెళ్తున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో గండినాయుడు వెనక చక్రం కింద పడి నలిగి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదని, ఇటీవల పెళ్లి సంబంధం కుదిరిందని తండ్రి సన్నిబాబు తెలిపారు. ఇంతలోనే ఈ దారుణం జరిగిపోయిందని విలపించాడు.

ఎన్నాళ్లీ భయం.. ఉండిదిగా అభయం

(మొదటిపేజీ తరువాయి) చర్చించుకునే వెసులుబాటు ఇంటి నుంచే మొదలవ్వాలి. అందుకు తల్లి చొరవ తీసుకోవాలి. తల్లి స్నేహితురాలిగా ఉంటే చాలా వరకు సమస్యలు పరిష్కరించుకుని దుర్ఘటనలు జరగకుండా చూసేందుకు అవకాశం ఉంటుంది. బాలికలు అన్నం తినకపోయినా, నిద్ర పట్టక బాధ పడుతున్నా, మనస్సులో ఏదో ఆందోళనతో బయటకు వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తున్నా తల్లి గుర్తించాలి. ఏం జరిగిందో తెలుసుకుని పరిష్కారానికి కృషి చెయ్యాలి. ఆడపిల్లలు అన్ని విషయాలు తండ్రులతో చెప్పుకోలేరు. కాబట్టి తల్లే స్నేహితురాలి పాత్ర పోషిస్తే వారి భవిష్యత్తులో ఏదైనా సమస్య ఎదురైనా చొరవతో వారి బాధలు చెప్పుకోగలుగుతారు. వారికి ఇంటి నుంచి రక్షణ దొరుకుతుందన్న అభయం కలుగుతుంది.

ఓ కంట కనిపెట్టాల్సిందే:

ప్రస్తుతం మార్కులు, ర్యాంకులు ప్రామాణికంగా మారిన చదువుల కారణంగా చిన్నప్పటి నుంచే పిల్లలను వసతి గృహాలకు పరిమితం చేస్తున్నారు. మన్యంలో, మైదానంలో కూడా అధికశాతం బాలికలు వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్నారు. దీంతో తల్లిదండ్రులకు దూరంగానే వారి బాల్యం గడిచిపోతుంది. వారికి మంచి చెడూ చెప్పే పెద్దవాళ్లు లేకపోవడంతో ఎక్కువ మంది చెడు స్నేహాలతో బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పిల్లలను లక్షలు వెచ్చించి చదివిస్తున్నామని కాకుండా లక్షణంగా పెంచడం అలవరచుకోవాలి. పిల్లలను తెలిసిన వారింట్లో, బంధువుల ఇళ్లలో ఒంటరిగా వదిలి వెళ్లకూడదు. పాఠశాలకు బస్సుల్లో, ఆటోల్లో ఒంటరిగా పంపించకుండా అందరితో కలసి పంపించాలి. తల్లిదండ్రులు పాఠశాలకు దగ్గరలోనే నివాసం ఉండేలా చూసుకుంటే రోజూ పాఠశాలకు వెంట పెట్టుకుని పంపేందుకు, ఓ కంట కనిపెట్టేందుకు అవకాశం ఉంటుంది.

నిర్భయ చట్టం ఆయుధం:

లైంగిక దాడుల నుంచి బాలికలను, మహిళలను రక్షించేందుకు పలు చట్టాలు అందుబాటులో ఉన్నాయి. దిల్లీ సామూహిక అత్యాచారం సంఘటన తీరు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఈ ఘటన అనంతరం ప్రభుత్వం నిర్భయ చట్టం అమల్లోకి తీసుకువచ్చింది. అత్యాచారమే కాకుండా లైంగికంగా వేధించినా ఈ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తారు. నేరం రుజువైతే కేసు తీవ్రతను బట్టి ఈ చట్టం కింద మరణశిక్ష కూడా విధించే అవకాశాలున్నాయి.

ఫోక్సాతో ప్రొటెక్షన్:

పిల్లలపై లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఎఫెన్సెస్ యాక్టు-2012ను తీసుకువచ్చారు. 18 ఏళ్లలోపు ఆడపిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే ఈ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తారు. వీటి విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఉంటుంది. కేసు నమోదు చేయగానే పోలీసులు బాలల సంక్షేమ కమిటీకి తెలియజేస్తారు. మిగిలిన చట్టాలతో పోల్చితే ఈ చట్టం ప్రకారం నమోదు చేసిన కేసుల్లో నిందితులపై నేరం రుజువైతే కఠిన శిక్షలు విధిస్తారు. గూడెంకొత్తవీధి మండలం ఏకలవ్య పాఠశాలలో బాలికపై ఉపాధ్యాయుడు అత్యాచార ఘటనపై వచ్చిన ఫిర్యాదుకు చింతపల్లి డీఎస్పీ అనిల్ నిందితుడిపై ఫోక్సా చట్టం కిందే కేసు నమోదు చేశారు.

రక్షణకు బలమైన చట్టాలు



నిర్భయ, ఫోక్సా చట్టాలు చాలా బలమైనవి. వీటి కింద కేసు నమోదైతే బెయిల్ పొందడం కూడా కష్టతరం అవుతుంది. చట్టాల గురించి ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి. మహిళల సంరక్షణకు అనేక చట్టాలు అందుబాటులో ఉన్నాయి. గర్భంలో ఉన్నప్పటి నుంచి వృద్ధాప్యం వరకు సంరక్షణ అనేక చట్టాలు ఉన్నాయి. వాటి గురించి అవగాహన పెంచుకుని వినియోగించుకోవాలి.

– రొబ్బ నానిబాబు, హైకోర్టు న్యాయవాది

అత్యాచార కేసుల్లో నిందితులను వదలం



అత్యాచార ఘటన కేసుల్లో ఉన్న నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదలం. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో అమాయక గిరిజన బాలికలు మాయమాటలకు నమ్మి మోసపోతున్నారు. వారికి చట్టాలపై, మెరుగైన జీవితంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. – అనిల్, డీఎస్పీ చింతపల్లి

అనర్హుల ఏరివేత తప్పదు

మంత్రి అయ్యన్నపాత్రుడు



అవ్వా.. నీకు పింఛనిస్తాలే అంటున్న మంత్రి అయ్యన్న

యర్రవరం (నాతవరం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల్లో అర్హులకు మాత్రమే అవకాశం కల్పించాలని, అధికారులు విచారణ సక్రమంగా చేయాలంటూ మంత్రి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా నాతవరం మండలం యర్రవరంలో సర్పంచి లాలం అచ్చియ్యమ్మ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. తప్పుడు వయసు ధ్రువపత్రాలతో పింఛను పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని, అనర్హులకు వేటు వేస్తేనే అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. వయసు మార్పు చేస్తున్న మీసేవా కేంద్రాల నిర్వాహకులపై కేసు నమోదు చేయిస్తామన్నారు. జన్మభూమిలో రాష్ట్ర వ్యాప్తంగా ఈఏడాది 5లక్షల పింఛన్లు కొత్తగా ఇస్తున్నామని, దీంతో రాష్ట్రంలో 50లక్షల మందికి పింఛన్లు పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాజకీయాల కతీతంగా ఎంపిక చేయాలని తమ నాయకులకు స్పష్టం చేస్తున్నట్టు తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో కూడా ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోందని, మంజూరైన ఇళ్లను వెంటనే కట్టాలన్నారు. సంపూర్ణ మరుగుదొడ్ల గల మండలంగా ప్రకటించేలా అన్ని గ్రామాల్లో చురుగ్గా వీటి నిర్మాణం చేపట్టాలన్నారు. యర్రవరం జడ్పీపాఠశాలను అభివృద్ధి చేస్తామని, గునుపూడి, యర్రవరం జడ్పీ పాఠశాలలకు తనకు ఇష్టమని తెలిపారు. కార్యక్రమంలో ముందుగా తహసీల్దారు ఆధ్వర్యంలో పలు శాఖల అధికారుల తమ కార్యాచరణ వివరించారు. డివిజనల్ ప్రత్యేకాధికారిగా విచ్చేసిన డీఎఫ్ఓ శేఖర బాబు ప్రతిజ్ఞ చేయించగా, ఎంఈఓ అమృతకుమార్ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చదివారు. ఆర్డీవో సూర్యారావు, డీపీవో కృష్ణకుమారి, ఎంపీపీ సన్యాసిదేముడు, జడ్పీటీసీ సభ్యులు కరక సత్యనారాయణ, తాండవ ఛైర్మన్ పి.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

నాతవరంలో జూనియర్ కళాశాలకు అనుమతి

ఎన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్న నాతవరం జూనియర్ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారని మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అయిదు ఎకరాల స్థల సేకరణ అనంతరం తనకు అందిన నివేదికను స్వయంగా ముఖ్యమంత్రికి ఇచ్చానని పరిశీలించిన ముఖ్యమంత్రి కళాశాల ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారని యర్రవరం సభలో ప్రకటించారు. ఇంటరు బోర్డు కార్యాలయంలో పనులు త్వరగా పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరంలో దీన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. రెండో ప్రాధాన్యతలో యర్రవరంలో కళాశాల ఏర్పాటు చేయిస్తామని హామి ఇచ్చారు. చెర్లోపాలెం గ్రామం జాతీయ అవార్డు సాధించడం పట్ల మంత్రి అభినందించారు.

జన్మభూమి బృందం 'గో బ్యాక్'!



నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

కుసర్లపూడి (రోలుగుంట), న్యూస్‌టుడే: తమ గ్రామం మీదుగా నర్సీపట్నం మండలం సుబ్బారాయుడిపాలెం వెళ్లే తారురోడ్డు మరమ్మతుల విషయంలో పాలకులు చేస్తున్న జాప్యంపై మండలంలోని కుసర్లపూడి గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో జన్మభూమి గ్రామసభ మొదలవగానే 'గోబ్యాక్' అనే నినాదంతో ర్యాలీగా బయల్దేరిన గ్రామస్థులు స్థానిక రామకోవెల వద్ద జన్మభూమి గ్రామసభకు కొద్దిసేపు ఆటంకం కలిగించారు. ఇందుకు సంబంధించి గతంలో అనేక పర్యాయాలు వినతులు సమర్పించినా ప్రయోజనం లేదని పేర్కొన్నారు. రోడ్డు దుస్థితిని పరిశీలించిన తర్వాతే గ్రామసభను కొనసాగించాలంటూ ఈ ప్రాంతానికి చెందిన ఆటో, ట్రాక్టర్ల డ్రైవర్లు, ఇతర వాహనదారులు మండల ప్రత్యేకాధికారి ఆనందరావుకు వివరించారు. అంతవరకూ జన్మభూమి గ్రామసభను నిర్వహించొద్దని పట్టుబట్టారు. దీనిపై ఆనందరావు, రోలుగుంట ఎస్సై హరికృష్ణలు కలుగజేసుకుని రహదారి పనులు పూర్తిచేస్తామని సర్ది చెప్పడంతో వీరు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత జీడిపిక్కల కర్మాగార కార్మికులు, ఆటో కార్మిక సంఘం నాయకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ విలీనంతో రూపుమారిన అనకాపల్లి

అవినీతి లేని పాలన అందిస్తున్నాం



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంపీ ముత్తంశెట్టి

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఎంతో ముందుచూపుతో అనకాపల్లి, భీమిలి పురపాలక సంఘాలను జీవీఎంసీలో విలీనం చేశామని.. దీని వలన రెండు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మాధవసదన్‌లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విశాఖ నగరంతో సమానంగా అనకాపల్లిని అభివృద్ధి చేస్తున్నామని, అవినీతి లేని పాలన అందిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా నేతలు కృషి చెయ్యాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అనకాపల్లి పట్టణంలోని అందరికీ సొంత ఇళ్లు ఉండాలన్నదే ధ్యేయంతోనే 7 వేల ఇళ్లు మంజూరు చేయించామన్నారు. పట్టణంలో కొత్తగా 1,800 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేశారని.. వారందరికీ ఉగాది నుంచి అందిస్తామని అన్నారు. ఆడపిల్లలను చదివించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ముత్తంశెట్టి అందరితో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చంద్రన్న కానుకలను ఎంపీ, ఎమ్మెల్యేలు అందజేశారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు లబ్ధిదారులకు ఇచ్చారు. సభలో జోనల్ కమిషనర్ సుబాని, ఈఈ ఉదయ్‌కుమార్, గృహనిర్మాణ డీఈ వెంకటేశ్వరరావు, ప్రణాళికా విభాగం అధికారి అమ్మాజీరావు, తెలుగుదేశం పార్టీ నేతలు బుద్ద నాగజగదీశ్వరరావు, గుత్తా ప్రభాకర్ చౌదరి, బొలిశెట్టి శ్రీనివాసరావు, డాక్టరు కె.సత్యవతి, కె.విష్ణుమూర్తి, పాల్గొన్నారు.

జన్మభూమి-మావూరు గ్రామసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. నగర పరిధితో పాటు నర్సీపట్నం, ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గాల్లో 22 వార్డుల్లో సభలు నిర్వహించారు. మొదటిరోజు 116 గ్రామసభలకు గాను 114 నిర్వహించారు. నక్కపల్లిలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, యర్రవరంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. తీరని సమస్యలపై అక్కడక్కడా ప్రజలు సభల్లో నిరసన తెలిపారు.

వేదికపై నేతలు.. దిగువన అధికారులు



స్థలం లేక వెనుక కూర్చున్న అధికారులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: వాస్తవానికి జన్మభూమి అధికారిక కార్యక్రమం. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అనకాపల్లి పట్టణంలో తొలిరోజు మంగళవారం నిర్వహించిన జన్మభూమి పార్టీ కార్యక్రమంలా సాగింది. స్థానిక మాధవసదన్ ఆవరణలో దీన్ని ఏర్పాటు చేశారు. ఆవరణలో తెలుగుదేశం పార్టీ జెండాలు రెపరెపలాడాయి. పార్టీ నేతల హడావుడి ఎక్కువగా కనిపించింది. వేదికపై తెలుగుదేశం నేతలు కూర్చున్నారు. దీంతో స్థలం లేక కొందరు ఉన్నతాధికారులు వెనక్కు వచ్చి కూర్చోగా మరికొందరు దిగువనే ఉండిపోయారు. జన్మభూమి సభావేదికలో ముందు వరసలో ఏడు కుర్చీలు వేశారు. వీటిలో ఎంపీ, ఎమ్మెల్యేతోపాటు జోనల్ కమిషనర్‌కు మాత్రమే సీటు దక్కింది. మిగిలిన కుర్చీల్లో పార్టీ నాయకులే ఆశీనులయ్యారు. స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణతోపాటు పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొనడంతో వీరిద్దరి అనుచరులైన నేతలు అధికంగా తరలివచ్చారు. వీరిలో చాలామంది వేదికపై కూర్చున్నారు. గత ఏడాది ఇదే వేదికపై నిర్వహించిన జన్మభూమి సభలో కూడా నేతల హడావుడే కనిపించింది. అధికారులు చాలామందికి చోటులేక నిల్చుండిపోయారు. ఈ విషయం వెంటనే 'ఈనాడు'లో ప్రచురితం కావడంతో చర్చనీయాంశమైంది. తర్వాత నిర్వహించిన సభల్లో అటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తపడ్డారు. అధికారులకు ముందువరసలో సీట్లు కేటాయించారు. సరిగ్గా ఏడాది గడిచిపోయింది. క్యాలెండర్ మార్చివేసినట్లు గత ఏడాది జరిగిన సంఘటనను మరిచిపోయారు. యథావిధిగానే నేతలంతా ముందువరసలో కూర్చోగా అధికారులు ప్రజల మధ్యలో కూర్చోవాల్సి వచ్చింది. ప్రతిరోజు ఒక అంశంపై చర్చ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. తొలిరోజు సంక్షేమం, సంతృప్తి అనే అంశంపై చర్చ జరగాల్సి ఉంది. వీటిలో ప్రజల్ని భాగస్వాములను చెయ్యాలి. అయితే దీని జోలికే ఎవ్వరూ పోలేదు. సభలో కూడా జీవీఎంసీ అధికారులే ఎక్కువగా కనిపించారు. ఈఈ, డీఈలతోపాటు గృహనిర్మాణ శాఖ డీఈ, పేదరిక నిర్మూలన పథకం ప్రాజెక్టు అధికారులు వేదిక వెనుక వరసలో కూర్చున్నారు. జీవీఎంసీ ప్రణాళికా విభాగం అధికారితోపాటు ఏఈలు అంతా దిగువన ప్రజలమధ్యనే ఉండిపోయారు.

నువ్వెంతంటే.. నువ్వెంత..

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అనకాపల్లి మండలం భట్లపూడి గ్రామసభలో సర్పంచి నొట్ల జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు జెర్రిపోతుల ఉమామహేశ్వరి తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. వీరికితోడుగా వీరి భర్తలు రంగంలోకి దిగడంతో మరింత గందరగోళం నెలకొంది. గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న శ్మశానవాటిక, రూ.15 లక్షలతో చేపడుతున్న పంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులకు నేటి వరకు ఎందుకు బిల్లులు చెల్లించలేదని సర్పంచి నొట్ల జ్యోతి, ఆమె భర్త శంకర్ శేఖర్ మండల ఇంజినీర్‌ను నిలదీశారు. అభివృద్ధి పనులకు అధికార అండతోనే కావాలనే బిల్లులు ఆపేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఎంపీటీసీ సభ్యురాలు జెర్రిపోతుల ఉమామహేశ్వరి సర్పంచితో వాగ్వాదానికి దిగారు. ఆర్డీవో సూర్యకళ, తహసీల్దార్ సత్యనారాయణ సమక్షంలోనే వాదులాడుకోవడంతోపాటు ఎంత అడిగినా వీరు, వీరి భర్తలు మైకులు ఇవ్వకపోవడంతో ఆర్డీవో సూర్యకళ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలపరంగా వాదులాడుకోవడానికి ఇది వేదిక కాదని, మైకులు అడిగినా ఎందుకు ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ తతంగాన్ని వీడియో తీస్తున్న పోలీసుల తీరును ఆక్షేపించారు. తీసిన వీడియోను కానిస్టేబుల్ చేత డిలీట్ చేయించారు.



వేదికపై వాదులాడుకుంటున్న సర్పంచి జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు ఉమామహేశ్వరి

అర్హులందరికీ పింఛన్లు, కార్డులు

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

అడ్డూరు (చోడవరం గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లాలో అర్హులైన వారందరికి పింఛన్లతో పాటు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చోడవరం మండలంలోని అడ్డూరు, గంధవరం, భోగాపురం, వెంకన్నపాలెం గ్రామాల్లో ఐదో జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డూరు గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ చోడవరం మండలంలో కొత్తగా 2,600 పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామస్థుల నుంచి వచ్చే వినతులను జన్మభూమి సభలోనే ఆన్‌లైన్‌లో సిబ్బంది నమోదు చేస్తారన్నారు. జన్మభూమి సభలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డుతో పాటు ఆధార్‌కార్డు కచ్చితంగా ఉండాలన్నారు. రేషన్ కార్డులేకపోతే ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధిని కోల్పోతారని చెప్పారు. వీరంతా ఆయా కుటుంబాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకువెళ్తారని తెలిపారు. జన్మభూమిలో వచ్చే చాలా సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. సమాజ వికాసం-కుటుంబ వికాసంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3గంటలకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై సీఎం లైవ్‌లో మాట్లాడుతారని అన్నారు. ఏ సమస్య ఉన్నా 1100 ఫోన్‌చేస్తే వెంటనే పరిష్కారం మార్గంచూపడం జరుగుతుందన్నారు. అంతకుముందు సీఎం సందేశాన్ని పంచాయతీ విస్తరణాధికారి ఆంజనేయులు చదవి వినిపించారు. గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ చేతులమీదుగా చంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థుల అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జన్మభూమి మా ఊరు సభకు ప్రజలు పలుచగా రావడాన్ని చూసిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధితాధికారులను సభకు ఎక్కువ మంది వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ సభలో జడ్పీ సీఈఓ జయప్రకాష్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, తహసీల్దారు రవి,. సర్పంచి నాగిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సభ వద్ద ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్

BANK EXAMS

GENERAL AWARENESS

★ Bank of Madhura Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer: Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్

ENGLISH METHODOLOOGY

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger

★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).

★ Foreign phraseology can be learnt through translation.

★ Word-for word translation is the focus.

★ Vocabulary is taught through bilingual list.

★ Grammar is taught deductively (Rules first-Examples next).

★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.

★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.

★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.

★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.

✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.

✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.

✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.

★ Translation in every form is banished from the class room.

★ Attaing oral fluency (speech training) is the prime focus.

★ Vocabulary is taught by means of objects/ natural context.

★ Grammar is taught inductively (Examples first Rules-next)

★ Unit of teaching is a sentence.

★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.

★ Cramming of words is discouraged (memorisation).

★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.

✪ Laborious method as it needs lot of preparation by the teacher.

✪ Complete banishment of use of M.T is not possible.

✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.

✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.

★ Mother tongue is used to activate the target language by the teacher.

★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.

★ Rules of grammar are not taught separately.

★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.

★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.

★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.

★ Not necessary to use costly aids.

★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.

✪ May be suitable for adult learners.

✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.

★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.

★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.

★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.

★ It gives due importance to Text Books and Readers.

★ Permits the use of mother tongue wherever necessary.

★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.

★ It helps to increase the vocabulary of the students.

★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.

✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.

★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.

★ Imperative drills (command) make the learners to acquire the language.

★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.

★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.

★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.

★ Learning is made permanent as it is experienced.

★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.

✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

పరుగు పరుగులో గెలుపు ఆరాటం

నువ్వా నేనా అన్నట్టుగా సాగుతున్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే

ప్రతి పోటీలో క్రీడాస్ఫూర్తి... ప్రతి బంతిలో గెలుపే పరమావధి... పరుగు పరుగులో ఉత్సాహం... వెన్ను చూపని పోరాటంతో విజయం దిశగా యువత సాగిపోతోంది. నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగుతోన్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. మంగళవారం కైలాసగిరి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్, భీమిలిలోని జీవీఎంసీ మినీ మైదానంలోనూ మ్యాచ్‌లు జరిగాయి.

ప్రిజమ్ డిగ్రీ జట్టు గెలుపు

ప్రిజమ్ డిగ్రీ కళాశాల జట్టు 46 పరుగుల తేడాతో సాంకేతిక ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ జట్టుపై గెలుపొందింది. తొలుత ప్రిజమ్ డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 131 పరుగుల భారీస్కోర్ చేసింది. జయచంద్ర 38, శివ 22, అనిల్ 31 పరుగులు చేశారు. తర్వాత సాంకేతిక ఇన్‌స్టిట్యూషన్స్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 85 పరుగులు చేసి ఓటమి పాలైంది.



భీమిలి జీవీఎంసీ మినీ మైదానంలో...

గోపి హ్యాట్రిక్‌తో గాయత్రి జట్టు విజయం



గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ జట్టు 27 పరుగుల తేడాతో సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ టూరిజం జట్టుపై విజయం సాధించింది. తొలుత గాయత్రి జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 88 పరుగులు చేసింది. త్రినాథ్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సన్ బౌలర్లు అవినాష్, కిశోర్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ టూరిజం జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 62 పరుగులే చేసి ఓటమి పాలైంది. గాయత్రి బౌలరు గోపి హ్యాట్రిక్ సహా 4 వికెట్లు పడగొట్టాడు.

విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు జయభేరి

విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ జట్టు 83 పరుగుల తేడాతో రఘు కాలేజ్ ఆఫ్ ఫార్మశీ జట్టుపై భారీ విజయాన్నందుకుంది. తొలుత విశ్వనాథ ఇనిస్టిట్యూషన్స్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 141 పరుగుల భారీస్కోర్ చేసింది. అప్పలరెడ్డి 45 పరుగులు చేశాడు. అనంతరం రఘు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 58 పరుగులే చేసి ఓటమిని చవిచూసింది.



కైలాసగిరి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో...



ఆదిత్య డిగ్రీ జట్టు విజయ దుందుభి

ఆదిత్య డిగ్రీ జట్టు 7 వికెట్ల తేడాతో ఎస్.వి.వి.పి. వి.ఎం.సి. డిగ్రీ కళాశాల జట్టుపై విజయదుందుభి మోగించింది. తొలుత ఎస్‌వీవీపీ వీఎంసీ డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 77 పరుగులు చేసింది. ఎల్.వి.నవీన్ రాణించి 40 పరుగులు చేశాడు. అనంతరం ఆదిత్య డిగ్రీ కళాశాల జట్టు 7.5 ఓవర్లలో 3 వికెట్లకు 78 పరుగులు చేసి విజయ లక్ష్యాన్నందుకుంది.

విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విజయం

విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జట్టు 7 వికెట్ల తేడాతో అవంతి ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై గెలుపొందింది. మొదట అవంతి ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 66 పరుగులు చేసింది. తర్వాత విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జట్టు 8.1 ఓవర్లలో 3 వికెట్ల నష్టపోయి లక్ష్యాన్ని అందుకుంది.





డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ జట్టు గెలుపు

డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో సంయుక్త డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత సంయుక్త డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 58 పరుగులు చేసింది. అనంతరం డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ జట్టు 9.1 ఓవర్లలో 4 వికెట్లకు 59 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. బి.శ్రీను 30 పరుగులు చేశాడు. సంయుక్త బౌలరు సాయి 4 వికెట్లు తీసినా జట్టును గెలిపించలేకపోయాడు.

03-01-2018 బుధవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది Vs రఘు డిగ్రీ కాలేజి, దాకమర్రి

ఉదయం 10.30 గంటలకు: సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs ఎ.క్యూ.జె. డిగ్రీ & పీజీ కాలేజి, గుడిలోవ

మధ్యాహ్నం 12.30 గంటలకు: టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక Vs దాడి వీరునాయుడు కాలేజి, అనకాపల్లి

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: సుజన కాలేజి ఆఫ్ ఫార్మశీ, ఆనందపురం Vs పైడా కౌశిక్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, గంభీరం

ఉదయం 10.30 గంటలకు: ఎన్.ఎస్.ఆర్.ఐ.టి, శొంఠ్యాం Vs వైజాగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

మధ్యాహ్నం 12.30 గంటలకు: బి.వి.కె. డిగ్రీ కాలేజి, ద్వారకానగర్ Vs అనిట్స్, సంగివలస

డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐ.ఎన్.ఎస్. శాతవాహన

ఉదయం 8.30 గంటలకు: వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, పినగాడి Vs సెయింట్ జేవియర్స్ డిగ్రీ కాలేజి, పెందుర్తి

ఉదయం 10.30 గంటలకు: విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ Vs ఆదిత్య డిగ్రీ కాలేజి, గాజువాక

మధ్యాహ్నం 12.30 గంటలకు: చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది Vs రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

04-01-2018 గురువారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, దువ్వాడ Vs డా॥ వి.ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, మద్దిలపాలెం

ఉదయం 10.30 గంటలకు: విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, మిందివానిపాలెం Vs ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి

మధ్యాహ్నం 12.30 గంటలకు: గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ Vs ఎన్.ఎస్.ఆర్.ఐ.టి. శొంఠ్యాం (OR) వైజాగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: సుజన కాలేజ్ ఆఫ్ ఫార్మశీ, ఆనందపురం (OR) పైడా కౌశిక్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, గంభీరం Vs సాయి గణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల (OR) ఎ.క్యూ.జె. డిగ్రీ & పీజీ కాలేజి, గుడిలోవ

ఉదయం 10.30 గంటలకు: శ్రీచైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది (OR) రఘు డిగ్రీ కాలేజి, దాకమర్రి Vs చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది (OR) రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, దాకమర్రి

డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐ.ఎన్.ఎస్. శాతవాహన

ఉదయం 8.30 గంటలకు: వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, పినగాడి (OR) సెయింట్ జేవియర్స్ డిగ్రీ కాలేజి, పెందుర్తి Vs విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ (OR) ఆదిత్య డిగ్రీ కాలేజి, గాజువాక

ఉదయం 10.30 గంటలకు: టి.ఎస్.ఆర్. టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక (OR) దాడి వీరునాయుడు కాలేజి, అనకాపల్లి Vs బి.వి.కె. డిగ్రీ కాలేజి, ద్వారకానగర్ (OR) అనిట్స్, సంగివలస

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

పథకాలకు రూ.65వేల కోట్లు

మంత్రి గంటా

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తోందని ఏటా రూ.65వేల కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. కాపులుప్పాడలో సర్పంచి నారుసంతోషీఎల్లాజీ అధ్యక్షతన ఆదివారం జరిగిన 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రూ.24,500 కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. ప్రభుత్వం ద్వారా రేషనుకార్డు, పింఛను, ఉపకారవేతనాలు, బీమా ఇలా ఏదో ఒక పథకం కింద లబ్ధి పొందని కుటుంబం ఒక్కటి కూడా లేదన్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబం సగటున రూ.లక్ష లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సాధికార మిత్రలను నియమించి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. చంద్రన్న బీమా కింద ఒక్క భీమిలి నియోజకవర్గంలోనే గతేడాది కాలంగా రూ.1.50 కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ గృహాల కేటాయింపులో అవినీతి జరిగిందని, సంక్షేమ నిధులు దుర్వినియోగం చేస్తున్నారంటూ ఆరోపిస్తూ మంత్రి వద్దకు వచ్చేందుకు జనసేన, వైకాపా నాయకులు ప్రయత్నించడంతో సభావేదిక వద్ద కాసేపు గందరగోళం నెలకొంది. అనంతరం మంత్రి గంటా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందించారు. వేదిక ఆవరణలో ఆరోగ్య, పశువైద్యశిబిరం, పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. జన్మభూమి జిల్లా ప్రత్యేకాధికారిణి వైవీ అనురాధ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, ఎంపీడీవో హరిప్రసాదరావు, ఎంపీపీ యరబాల కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యుడు సరగడ అప్పారావు, సర్పంచి నారు సంతోషి ఎల్లాజీ, ఎంపీటీసీ సభ్యులు కోడిబోయిన గౌరీరాంబాబు, తెదేపా నేతలు బోర బంగారరెడ్డి పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి గంటా

మేడ పైనుంచి పడి ఉపాధ్యాయుడి మృతి



జయరాజు (దాచిన చిత్రం)

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మండలంలోని కొత్తూరు పంచాయతీ శారదానగర్ 9వ వీధికి చెందిన గుమ్మడి జయరాజ్(51) మంగళవారం రాత్రి తన ఇంటి మేడపై నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి దుర్మరణం పాలయ్యారు. స్థానికుల కథనం మేరకు.. కశింకోట ఒకటో నెంబరు పాఠశాల నుంచి జయరాజు ఇటీవల బదిలీపై అదే మండలం జె.తుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ప్రధానోపాధ్యాయుడుగా వచ్చారు. ఆయన భార్య గ్లోరియా అనకాపల్లి మండలంలోని సుందరయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్నారు. వారికి ఒక కుమార్తె ఉంది. కుమార్తెకు ఈనెల 24న వివాహం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఇంటి వద్ద మేడపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడటంతో ఆయన తీవ్రగాయాల పాలై, అధిక రక్తస్రావం అయ్యిందని బంధువులు చెప్పారు. వెంటనే ఆయన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. దీంతో మృతదేహాన్ని ఆసుపత్రిలోనే భద్రపరిచారు. విషయం తెలియడంతో అనకాపల్లి, కశింకోట మండలాల ఉపాధ్యాయులు, బంధువులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఇటు శారదానగర్‌లోని ఆయన నివాసం వద్ద బంధువులు, మిత్రులు గుమిగూడారు. ఆయన మృతిపట్ల పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఇరవై రోజుల్లో పెళ్లి వేడుకలు జరగాల్సి ఉన్న ఇంట ఇలా జరగడం పట్ల వారంతా ఆవేదన చెందుతున్నారు.

తాగి వాహనం నడిపినందుకు జైలు

నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 12 మందిపై కేసులు నమోదు చేసి మంగళవారం కోర్టుకు హాజరుపర్చామని పట్టణ ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. వారిలో పది మందికి రూ.600 నుంచి రూ.1500 మధ్య జరిమానా విధించగా, కశింకోటకు చెందిన పట్నాల అప్పారావుకు రూ.600 జరిమానాతోపాటు మూడు రోజుల జైలు, సత్యనారాయణపురానికి చెందిన పెద్దింటి అప్పారావుకు రూ.600 జరిమానా, 5 రోజుల జైలుశిక్షను స్పెషల్ జ్యుడీషియల్ సెకెండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్వీ.రమణగుప్తా విధించినట్లు సీఐ తెలిపారు.

కంపోస్టుయార్డులో పసికందు మృతదేహం



చెత్తలో పసికందు మృతదేహం

తుమ్మపాల(నెహ్రూచౌక్), న్యూస్‌టుడే: ఆడపిల్ల పుట్టడం భారం అనుకున్నారో ఏమో.. ఇలా పుట్టిన బిడ్డను తీసుకొచ్చి చెత్తలో పడేశారు. ఈ హృదయ విషాదకర ఘటన తుమ్మపాల గ్రామంలో అందరినీ కంటతడి పెట్టించింది. గ్రామస్థులు కథనం ప్రకారం.. ఎవ్వరో తెలియని వ్యక్తులు మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో అప్పుడే పుట్టిన ఆడశిశువును గ్రామంలో ఉన్న చెత్తలో పడేశారు. మృతిచెందిన శిశువు చుట్టూ కుక్కలు, పందులు ఉండటం చూసి గ్రామస్థులు పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించారు. గ్రామస్థులు, సిబ్బంది కలిసి శిశువు మృతదేహాన్ని అక్కడే ఖననం చేశారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధులు

6, 7 తేదీల్లో విజ్ఞాన్‌లో యువతరంగ్ వేడుకలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల్లో ప్రతిభను ప్రపంచానికి చాటే విధంగా యువతరంగ్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సీఈఓ వవన్‌కృష్ణ తెలిపారు. వీఐపీ రోడ్డులో గల ఓ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6, 7 తేదీల్లో విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో యువతరంగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫిల్మ్‌మేకింగ్, డ్రామా, ఫొటోగ్రఫీ, సంగీతం, డ్యాన్సు, పెయింటింగ్, మైక్రో ఆర్ట్, నెయిల్ ఆర్ట్ లాంటి అంశాలతో పాటు క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, చెస్, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు లక్ష రూపాయల విలువ గల బహుమతులు అందజేస్తామని చెప్పారు. ప్రధానంగా ఈ యువతరంగ్‌లో పూర్వ విద్యార్థులతో సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానంలో ఉన్న వారికి అవార్డులు అందజేస్తామని చెప్పారు. 7వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి ఐ.ఎ.ఎస్ అధికారులు వి.వి. లక్ష్మీనారాయణ, అద్దంకి శ్రీధర్‌బాబు, దర్శకులు అనీల్ రావిపూడి, నటుడు నాగశర్మ, హర్షవర్ధన్, గాయనీమణులు గీతామాధురి, రమ్య బెహరా, ధనుంజయ్, జానకీరావు, ఐ.ఎన్.ఎస్ కర్ణ కమాండర్ వరుణ్ సింగ్ తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు. సుమారు 25 వేల మంది విద్యార్థులు, 35 మంది అతిథులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నర్సింహం, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషారావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, డీన్లు మధుసూదనరావు, హరిగోవిందరావు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు 'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎగ్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

maa — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

GEMINI — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

రాగి పంటలో సస్యరక్షణ

ఈ సీజన్‌లో రైతులు సాగు చేసిన రాగి పంటను పురుగులు, తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయి. నివారణకు ఊటుకూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ. వీరయ్య, వి. శిల్పకళ సూచనలు.

గులాబి రంగు పురుగు: ఇది సజ్జ, కొర్ర పంటలను కూడా ఆశిస్తుంది. బాగా ఎదిగిన లార్వాలు లేత గులాబిరంగులో ఉంటాయి. లార్వాలు కాండాన్ని తొలిచి సొరంగాలు చేసి లోపలి భాగాలను తినడంతో మొవ్వ ఎండిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే అవి తెల్ల కంకులుగా మారుతాయి. లార్వా పురుగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు పాకి నష్టపరుస్తాయి. దీని నివారణకు, పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి ఏరివేయాలి. అవసరాన్ని బట్టి ఒకటి, రెండు శాతం మొక్కల్లో పురుగు ఆశించినప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లీటరు నీటికి చొప్పునకలిపి పిచికారి చేయాలి.


అగ్గి తెగులు

అగ్గి తెగులు: ఈ తెగులు నారుమడిలోను, తరువాత నాటిన పంటను ఆశిస్తుంది. ఎదిగిన మొక్కల ఆకులు కణుపులు, వెన్నులపైన దారపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు ఉంటాయి. కణుపులపై తెగులు ఆశిస్తే కణుపులు విరగుతాయి. వెన్నుపై ఆశిస్తే గింజలు తాలుగా మారుతాయి. దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. ముందు జాగ్రత్త చర్యగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఈ తెగులును తట్టుకునే రత్నగిరి, శ్రీచైతన్య, భారతి రకాలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలపై అక్కడక్కడా మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 1 గ్రాము కార్బెండిజిమ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసుకు మించి వాడరాదు. నారు నాటే ముందు బ్లైటాక్స్ లేదా మాంకోజెబ్ 3 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటడం ద్వారా పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లి విత్తే పద్ధతిలో .3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

- ★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.
- ★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.
- ★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.
- ★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.
- ★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.
- ★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రం చేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.
- ★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్దిగా బెల్లం కలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.
- ★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. ఈ మందుల వాడకం ప్రారంభిస్తే 3-5 రోజులపాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో మందులు మార్చకూడదు.
- ★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

మన బండి కదిలేదెన్నడో?

వడ్డాది (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే

రోజుల తరబడి చెరకు రైతుల పడిగాపులు

వడ్డాది కాటా సిబ్బంది చేతివాటంతో తిప్పలు

వడ్డాది కాటాలో చెరకు బళ్లు రోజులు తరబడి నిలిచి పోతున్నాయి. కాటాకి వెళ్లిన బండి ఎప్పుడు తిరిగి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. చెరకు అన్‌లోడింగ్ అయి బయటకి రావడానికి నాలుగైదు రోజులు పట్టేస్తోంది. రోజుల తరబడి బండి యార్డులోనే ఉండి పోవడం వల్ల చెరకు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. సకాలంలో లారీలు తిరుగుతున్నా కాటాలో మాత్రం చెరకు బళ్లు తరగడం లేదు. అనుమతులు లేకుండా కొన్ని బళ్లు ముందుకు వెళ్లడమే ఇందుకు కారణమని రైతులు ఆరోపిస్తున్నారు.

↓ వడ్డాదిలో చెరకు కాటా



గోవాడ చక్కెర కర్మాగారం పరిధిలోనే వడ్డాది కాటా చాలా పెద్దది. ఇక్కడి నుంచి ఏటా 36వేల టన్నుల చెరకు కర్మాగారానికి వెళ్తుంది. రోజుకి 200 టన్నుల వరకు సరఫరా అవుతుంది. వడ్డాది, బంగారుమెట్ట, చిన్నప్పన్నపాలెం, వీరవిల్లి అగ్రహారం, విజయరామరాజుపేట గ్రామాల నుంచి రైతులు ఈ కాటాకు చెరకు తెస్తున్నారు. సాధారణంగా ఒకటి, రెండు రోజుల్లోనే చెరకు బండి అన్‌లోడింగ్ అయి బయటికి రావాలి. ప్రస్తుతం వారం రోజుల వరకు సమయం పట్టేపస్తోంది. తూకంలో కూడా మోసాలు జరుగుతున్నాయనిచ సిబ్బంది కొందరు వ్యక్తులతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చెరకు బళ్లను తూకం వెయ్యడంలో సీరియల్ సక్రమంగా పాటించడం లేదు. డబ్బులు తీసుకుని వెనుక వచ్చిన బళ్లను కూడా ముందు తూకం వేస్తున్నారు. ఈ విధంగా కొందరు సిబ్బంది అక్రమార్జన చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరవిల్లి అగ్రహారం నుంచి బళ్లు ఇలా ముందుకు వెళ్తున్నాయని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆదివారం కొంతమంది రైతులు వెళ్లి కాటాలో పనిచేస్తున్న సిబ్బందిని నిలదీశారు. వారం రోజుల నుంచి చెరకు బళ్లు కాటాలోనే ఉండిపోయాయని, అన్‌లోడింగ్ జరగడానికి ఎన్నిరోజుల పడుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు పడితే రైతులు ఏమైపోవాలని ఆందోళన వ్యక్తం చేశారు.

5న ముఖ్యమంత్రి చంద్రబాబు

ధర్మసాగరం రాక!

నాలుగు గంటల పాటు గ్రామంలోనే సీఎం

నర్సీపట్నం గ్రామీణం, విశాఖపట్నం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటన ఖరారైంది. ముఖ్యమంత్రి పర్యటన వివరాలను మంత్రి అయ్యన్నపాత్రుడు నాతవరం మండలం ఎర్రవరం సభలో వెల్లడించారు. ఈనెల 4న నగరానికి రానున్న సీఎం 5న తిరుగు ప్రయాణం కానున్నారు. 4వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక విమానంలో విశాఖకు వస్తారు. విమానాశ్రయం నుంచి 12.40 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి నేరుగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వెళ్తారు. అక్కడ జరిగే జన్మభూమి-మావూరు గ్రామసభలో పాల్గొంటారు. సాయంత్రం 4.40 గంటలకు ఇచ్ఛాపురం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి విశాఖ విమానాశ్రయానికి 5.40 గంటలకు చేరుకుంటారు. నేరుగా పోర్టు అతిథి గృహానికి వెళ్లి 4వ తేదీ రాత్రి అక్కడే బసచేస్తారు. 5న ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి నర్సీపట్నం వెళ్తారు. ఆ మండల పరిధి లోని ధర్మసాగరంలో జరిగే జన్మభూమి-మావూరు గ్రామసభలో సీఎం పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి హెలికాప్టర్‌లో విజయనగరం జిల్లా బొబ్బిలి వెళ్తారు. అక్కడ జరిగే సభలో పాల్గొని సాయంత్రానికి విశాఖకు చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు తిరుగుప్రయాణం కానున్నారు. 4వ తేదీ పర్యటన వివరాలను అందచేసిన సీఎం కార్యాలయం 5వ తేదీ పర్యటన వివరాలను ఇంకా ఖరారు చేయలేదు. సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆర్డీఓ కోరాడ సూర్యారావుతో కలిసి మంగళవారం సాయంత్రం ఈ గ్రామాన్ని సందర్శించారు. సభ జరిగే ప్రదేశం పరిశీలించారు. వీరి వెంట తహసీల్దార్ వి.వి.రమణ తదితరులు ఉన్నారు. ఈ గ్రామాన్ని ఎ.ఎస్.పి. అరీఫ్ హాఫీజ్ మంగళవారం సాయంత్రం సందర్శించారు. గ్రామీణ సి.ఐ. ఎల్.రేవతమ్మతో కలిసి ఈ గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన సుకల అప్పలనాయుడుతో కలిసి ధర్మసాగరం కూడలి తదితరాలను పరిశీలించారు. బందోబస్తుపై చర్చించారు.



ధర్మసాగరం కూడలిని పరిశీలిస్తున్న ఎ.ఎస్.పి ఆరీఫ్ హాఫీజ్

కొత్త రేషనుకార్డులు సిద్ధం

అత్యంత అర్హులు 4,218

అర్హత ఉన్న వారు 17,092

అనర్హులు: 2,764

తిరస్కరణకు గురైన దరఖాస్తులు: 13,740

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అర్హులైన వారికి పంపిణీ చేసేందుకు రేషను కార్డులను పౌరసరఫరాల శాఖ అధికారులు సిద్ధం చేశారు. జిల్లాకు రేషను కార్డులను కేటాయిస్తూ గతనెల 31న ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. అదేరోజు రాత్రి అర్హులతో కూడిన కార్డుదారుల జాబితాలు అందాయి. వెనువెంటనే పౌరసరఫరాల శాఖ అధికారులు కార్డులను ముద్రించి పంపిణీకి సిద్ధం చేశారు. మంగళవారం నుంచి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు. కార్డులను ముద్రించిన అధికారులు వార్డులు, మండలాల వారీ కేటాయించి పంపిణీ కోసం తరలించారు. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా రేషనుకార్డుల కోసం 37,817 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల్లో పొందపర్చిన వివరాల ఆధారంగా ప్రజా సాధికార సర్వేలో సేకరించిన వివరాలతో సరిచూశారు. ఆ సమయంలో రేషను కార్డులకు అత్యంత అర్హులు (మోస్ట్ ఎలిజిబుల్)గా 4,218 మందిని గుర్తించారు. వీరికి తక్షణమే కార్డులను సిద్ధం చేశారు. రెండో కేటగిరీలో అర్హులుగా 17,092 మందిని గుర్తించారు. వీరి వివరాలను మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. వీరిలో అత్యధికులు 60 ఏళ్లకు పైబడి ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహనిర్మాణపథకాలు, పింఛన్లకు ఆశపడి కొంతమంది ఇంటిలో పెద్దల పేరుతో మరోసారి రేషను కార్డు కోసం దరఖాస్తులు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వద్ద ఉన్న ప్రజాసాధికార సర్వేలో సేకరించిన అంశాలతో సరిచూసినప్పుడు వెల్లడైంది. దీంతో అర్హులుగా పరిగణిస్తూ మరో విడత విచారణ తర్వాత కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.

మొత్తంగా అత్యంత అర్హులు, అర్హుల కేటగిరీలో ఉన్న మొత్తం 21,310 కార్డులను జిల్లాకు పంపారు. 2,764 దరఖాస్తులను అనర్హులుగా పరిగణించి తిరస్కరించారు. మరో 13,743 దరఖాస్తుదారులకు ఇప్పటికే కార్డులున్నందున వాటిని తిరస్కరించిన జాబితాలో చేర్చారు. మొత్తంగా జిల్లాలో రేషను కార్డుల కోసం చేసిన దరఖాస్తుల్లో 16,507 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగతా వారికి కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు.



కొత్త కార్డులకు సంక్రాంతి కానుకలు

ఈనెల 12వ తేదీలోపు కొత్తకార్డులను ప్రభుత్వ యంత్రాంగం పంపిణీ చేయనుంది. దీంతో సంక్రాంతి కానుకలు కొత్తకార్డుదారులకు కూడా అందనున్నాయి. నగర పరిధిలో సర్కిల్-1లో 3347, సర్కిల్-2లో 3396, సర్కిల్-3లో 2638 వెరసి 9381 కార్డులు వచ్చాయి. మిగతా 11,929 కార్డులు గ్రామీణ జిల్లాకు కేటాయించారు. గ్రామీణ జిల్లాలో నర్సీపట్నంకు అత్యధికంగా 812, దేవరాపల్లి మండలానికి అత్యల్పంగా 79 మంజూరయ్యాయి.

25 మందికి పదోన్నతులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో 25 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 18 మంది జూనియర్ సహాయకులు, టైపిస్టులు, వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు కలెక్టరేట్‌తో పాటు ఆర్డీవో కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయాల్లో సీనియర్ సహాయకులుగా నియమించారు. ప్రభుత్వ డ్రైవర్లు, ఆఫీసు సబార్డినేట్లుగా సేవలందిస్తోన్న ఏడుగురికి జూనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించారు. వీరికి వివిధ మండలాలు, కలెక్టరేట్‌లో పోస్టింగ్ ఇచ్చారు.

కేరళలో కశింకోట శిక్షకుని ప్రదర్శన

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోటకు చెందిన శిక్షకులు సత్యనారాయణ కేరళ రాష్ట్రంలోలో జరిగిన తైక్వాండో పోటీలో ప్రాచీన కుంగ్‌ఫూ ఖడ్గ కళాప్రదర్శన ఇచ్చారు. కానూరు జిల్లా పయ్యనూర్ పట్టణం రంజీవర్ స్టేడియంలో డిసెంబరు 27 నుంచి 29 వరకు జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక డ్రాగన్ టైగర్ సంస్థ శిక్షకులు డి.వి.వి. సత్యనారాయణ ప్రదర్శన ఇచ్చి అందరి ప్రశంసలు పొందారు. ఈమేరకు కేరళరాష్ట్ర మంత్రి శ్రీకృష్ణన్ చేతులమీదుగా జ్ఞాపిక అందుకున్నారు. ఈపోటీలు ఇండియన్ నేవీ అకాడమీ వైస్ ఎడ్మిరల్, తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు బి.వి.రమణయ్య డి.వి.వి.ప్రసాద్ తదితరులు సమక్షంలో జరిగాయి.



పయ్యనూర్ పట్టణం రంజీవర్ స్టేడియంలో ప్రదర్శననిస్తున్న సత్యనారాయణ

అరకులోయ

మృతుని కుటుంబానికి చేయూత

అరకులోయ, న్యూస్‌టుడే: పెదలబుడు పంచాయతీ గరడగుడలో విద్యుదాఘాతంతో మృతి చెందిన మోహన్‌రావు కుటుంబానికి ఆర్థికంగా చేయూత నందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు చెప్పారు. అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రిలో మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను ఐటీడీఏ పీవో రవిసుభాష్‌తో కలిసి పరామర్శించారు.

11 వరకు సార్వత్రిక విద్య పరీక్ష ఫీజు చెల్లింపు

అరకులోయ, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్యలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు ఈ నెల 11లోగా ఫీజు చెల్లించాలని సీఏహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు మంగళవారం చెప్పారు. అపరాధ రుసుముతో ఈ నెల 18 తుది గడువుగా పేర్కొన్నారు. సంబంధిత ధ్రువపత్రాలతో పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

పండగలా జన్మభూమి

✦ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

✦ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

అరకులోయ, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని, గ్రామసభల దృష్టికి వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అధికారులకు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో జన్మభూమి గ్రామసభలు మంగళవారం వేడుకగా ప్రారంభమయ్యాయి. చినలబుడులో సర్పంచి పూర్ణ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీలకు నెలకు 75 యూనిట్ల వరకు విద్యుత్తును ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ఆర్‌డబ్ల్యూస్ పనులకు సంబంధించి థర్డ్ పార్టీతో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. చినలబుడులో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.5 లక్షలతో సోలార్ పథకం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. మాలిసింగారం పాఠశాలలో అదనపు భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతగిరి: ప్రజా సమస్యల పరిష్కరమే ధ్యేయంగా జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీపీ పైడితల్లి చెప్పారు. అనంతగిరి గ్రామసభలో తహసీల్దారు జయప్రకాష్ అధికారులు, ప్రజాప్రతినిధులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సర్పంచి నీలవేణి, ఎంపీటీసీ సభ్యుడు గంగరాజు, బూర్జలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి గ్రామీణం: రొంపల్లి గ్రామసభకు జడ్పీ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీవో రమేష్‌రామన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు వినతులు అందజేశారు.



జోలాపుట్టులో రేషనుకార్డులను అందజేస్తున్న అధికారులు

డుంబ్రిగుడ: సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదికగా నిలుస్తోందని ప్రత్యేకాధికారి లచ్చన్న అన్నారు. అరుకు, కొల్లాపుట్టు, కొర్రాయి, సాగరలో గ్రామసభలుజరిగాయి. సర్పంచులు వెంకటరాజు, జమున, లక్ష్మి, గంగాధర్, ఎంపీపీ జమున, తహసీల్దార్ బాబుసుందరం పాల్గొన్నారు.

మరుగుదొడ్లు పూర్తి చేసేలా చర్యలు

చినలబుడు పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో మంజూరైన 285 మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో రవిసుభాష్ అధికారులను ఆదేశించారు. గన్నెలలో తహసీల్దార్ అరుణ ఆధ్వర్యంలో జన్మభూమి జరిగింది. ఎన్టీఆర్ గృహనిర్మాణంలో 78 మంది లబ్ధిదారులకు విడతల వారీగా బిల్లులు చెల్లించనున్నట్లు వర్క్ ఇన్స్‌పెక్టర్ కాంతి చెప్పారు. ఎంపీపీ అరుణకుమారి, వైస్ఎంపీపీ అమ్మన్న, నోడల్ అధికారి వేణుగోపాలరావు, ఐటీడీఏ పీహెచ్‌వో ప్రభాకరరావు, ఎంపీడీవో మల్లికార్జున రావు, ఎంఈవో భారతీరత్నం పాల్గొన్నారు.

హుకుంపేట: అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామసభల్లో ప్రజలకు వివరించాలని ప్రత్యేకాధికారి కుర్మినాయుడు సూచించారు. అడ్డుమండ, బరమోసీ, భీమవారం, అండిబ పంచాయతీ కేంద్రాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. మరుగుదొడ్ల నిర్మాణాలపై పంచాయతీలు దృష్టిసారించాలన్నారు. సర్పంచి మహేష్, ఎంపీడీవో రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు గ్రామీణం: జోలాపుట్టు, మాకవరం జన్మభూమి గ్రామ సభల్లో అధికారుల ఎదుట స్థానికులు సమస్యలను ఏకరువు పెట్టారు. మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ కల్పిస్తూ ధ్రువపత్రాలను



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సర్వేశ్వరరావు

అందజేశారు. సర్పంచి రామస్వామి, గృహ నిర్మాణ శాఖ ఏఈ ప్రేమానందం, సీడీపీవో లలితకుమారి, వ్యవసాయ అధికారి పాత్రుడు, పాల్గొన్నారు. మాకవరం గ్రామసభ ఎంపీడీవో ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఎస్సై అరుణ్‌కిరణ్ బందోబస్తు నిర్వహించారు.

పెదబయలు: అడుగులపుట్టు, బొండాపల్లి, పొయిపల్లిలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఎంపీడీవో వెంకన్నబాబు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఇళ్ల మంజూరుపత్రాలు, రేషన్‌కార్డులను అందజేశారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పొయిపల్లి, బొండాపల్లిలో తహసీల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. సహాయ గిరిజన సంక్షేమాధికారిణి శాంతాకుమారి, ప్రధానోపాధ్యాయుడు కోటిబాబు, అధికారులు పాల్గొన్నారు.



అడుగులపుట్టులో చంద్రన్న కానుకల పంపిణీలో అధికారులు

సమస్యలపై నిలదీత

- చినలబుడు గ్రామ సభలో సమస్యలను పరిష్కరించడం లేదంటూ స్థానికులు అధికారులు, ఎమ్మెల్యేను నిలదీశారు. తుడుం, మాలిసింగారం, గొందివలస, దొరవలస గ్రామాల్లో బయో టాయ్‌లెట్లను సక్రమంగా నిర్మించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై అధికారులను నిలదీస్తుండటంతో ఎమ్మెల్యే అసహనానికి గురయ్యారు.
- కొల్లాపుట్టులో రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరు కోరుతూ గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని స్థానికులు అధికారులను నిలదీశారు. సాగర పంచాయతీ సున్నంమెట్టకు రోడ్డు నిర్మించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పునరుద్ధరించాలని, బయోమెట్రిక్ విధానాన్ని మెరుగుపరచాలని డిమాండు చేశారు.
- అరుకు, కొల్లాపుట్టు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి.
- బోయ, వడ్డెరలను ఎస్టీల్లో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ కొర్రాయి, కొల్లాపుట్టు, అరుకు, సాగర సర్పంచులు, అఖిలపక్ష నాయకులు, వార్డు సభ్యులు, గిరిజనులు తీర్మానం చేసి అధికారులకు అందజేశారు.
- వ్యవసాయ శాఖ పంపిణీ చేస్తున్న విత్తనాలు అందడం లేదని జోలాపుట్టు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని డిమాండు చేశారు. ఉపాధి పనులు చేసిన వారి కంటే.. చేయని వారికే చెల్లింపులు చేస్తున్నారనంటూ అధికారులపై మండిపడ్డారు. తాగు నీటి పథకం పనిచేయకుంటే పట్టించుకోవడం లేదంటూ సంబంధిత అధికారిని నిలదీశారు.



కొల్లాపుట్టులో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

- మాకవరం - మేబ రహదారి నిర్మాణం, కుంబీరపడ వద్ద అర్ధంతరంగా నిలిచిన తాగునీటి పథకం, మాకవరంలో పనిచేయని తాగునీటి పథకంపై స్థానికులు అధికారులను నిలదీశారు.
- బొండాపల్లిలో గ్రామసభలో ఎంపీపీ ఉమామహేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆరు బయటే గ్రామసభ నిర్వహించాల్సి వచ్చింది. సౌకర్యాలు కల్పించమని చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిచ్చింది.
- లక్ష్మీపేట గ్రామసభలో లాగబూసి గ్రామానికి చెందిన స్థానికులు తాగునీటి సమస్యపై అధికారులను నిలదీశారు. ఎంపీపీ ఉమామహేశ్వరరావు స్పందిస్తూ సంక్రాంతి తర్వాత పైపులైను పనులు చేపడతామని చెప్పగా వారు శాంతించారు. బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ సీపీఎం నాయకులు ఆందోళన చేపట్టడంతో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామని అధికారులు చెప్పారు. గ్రామసభను సర్పంచి కమల భర్త ప్రసాద్ అంతా తానై నడిపించారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: క్రిస్మస్ కానుకల పంపిణీలో వైఫల్యాలను దృష్టిలో ఉంచుకుని సంక్రాంతి కానుకల పంపిణీలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా డీఆర్ డిపో నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. క్రిస్మస్‌కు ముందు ఒకటి, రెండు సరకులు లేకుండా పంపిణీ చేసిన అధికారులు ప్రస్తుతం పూర్తి స్థాయిలో సరకులను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. పెదలబుడు డిపో పరిధిలో మంగళవారం సంక్రాంతి కానుకల పంపిణీని తెదేపా గ్రామ అధ్యక్షుడు దాసుబాబు ప్రారంభించారు. రఘునాథ్, అర్జున్, గణపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెదలబుడులో లబ్ధిదారులకు అందజేస్తున్న కానుకల సంచులు



సూచీ ఏర్పాటు చేయాల్సిన ఉప్ప కూడలి

మార్గ సూచీల్లేక తికమక

హుకుంపేట, న్యూస్‌టుడే: అరకులోయ - పాడేరు రహదారిలో ఉప్ప కూడలి వద్ద సూచీలను ఏర్పాటు చేయకపోవడంతో పర్యటకులు అయోమయానికి గురవుతున్నారు. పాడేరు నుంచి అరకులోయ వెళ్లాల్సిన పర్యటకులు ఈ కూడలిలో సూచీలు లేక ఉప్ప రహదారిలో వెళ్తున్నారు. పది కి.మీ. దూరం వెళ్లిన తర్వాత దారి తప్పినట్లు గుర్తించి తిరిగి వెనక్కు వస్తున్నారు. రోజుకు 10 నుంచి 20 వాహనాలు ఇలా దారి తప్పి వెళ్తున్నాయి. అధికారులు స్పందించి ఉప్ప కూడలిలో మార్గ సూచీలను ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

వేతనాలు పెంచాలని ఆందోళన

హుకుంపేట, న్యూస్‌టుడే: సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు వేతనాలు పెంచాలని సీఐటీయూ ఆధ్వర్యంలో హుకుంపేట పీహెచ్‌సీ ఎదుట మంగళవారం ఆందోళన కార్యక్రమం జరిగింది. సీఐటీయూ నాయకురాలు హైమావతి మాట్లాడుతూ.. తెలంగాణలో సీహెచ్‌డబ్ల్యూలకు రూ.6 వేలు కనీస వేతనం ఇస్తుంటే.. ఏపీ రూ.400 ఇవ్వడం దారుణమన్నారు. పెద్దమ్మి, చీలకమ్మ, ముత్యాలమ్మ, సావిత్రి పాల్గొన్నారు.




హుకుంపేట పీహెచ్‌సీ ఎదుట ఆందోళన చేస్తున్న సీహెచ్‌డబ్ల్యూలు

అరకులోయ


ప్రమాదానికి గురైన వ్యాను

కూరగాయల వ్యాన్ బోల్తా

అరకులోయ, న్యూస్‌టుడే: బోసుబెడ సమీపంలో కూరగాయల వ్యాన్ అదుపుతప్పి మంగళవారం ఉదయం బోల్తా పడింది. అరకులోయ నుంచి విశాఖ పట్నం వెళ్తున్న వ్యాన్ అదుపు తప్పి కల్వర్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ గాయపడ్డారు.


బొర్రా గుహలు

బొర్రా గుహలను సందర్శించించేందుకు కొద్ది రోజుల కిందట పశ్చిమ బంగా నుంచి పర్యటకులు వచ్చారు. గుహలను సందర్శించి బయటకు వచ్చారు. కిలోమీటరు దూరంలో ఉన్న వాహనం వద్దకు వెళ్తుండగా.. మార్గం మధ్యలో అత్యవసరమై మరుగుదొడ్ల కోసం చూడగా కనిపించకపోవడంతో తప్పని పరిస్థితిలో సమీపంలోని ఓ ఇంటికి వెళ్ల రూ.100 చెల్లించి మరుగుదొడ్డిని వినియోగించాల్సి వచ్చింది.. పర్యటక ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి.



అత్యవసరమైతే.. ఉగ్గ పట్టుకోవాల్సిందేనా?

అనంతగిరి, న్యూస్‌టుడే

దేశమంతా స్వచ్ఛభారత్ మంత్రం జపిస్తుంటే.. పర్యటక శాఖ అధికారులు ఆదాయంపై ఉన్న శ్రద్ధ సందర్శకులకు సదుపాయాలు కల్పించడంపై దృష్టిసారించడం లేదన్న విమర్శలున్నాయి. పెద్ద ఎత్తున మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతోపాటు శత శాతం నిర్మాణాలు చేపట్టేలా అన్ని శాఖల అధికారులను భాగస్వాములను చేసింది. పర్యటక శాఖ ఈ క్రతువుకు దూరంగా ఉంటూ పర్యటక ప్రాంతాల్లో సందర్శకులు పడుతున్న ఇబ్బందులను చూస్తూ మిన్నకుండిపోతోంది.

తప్పని తిప్పలు

అనంతగిరి మండలంలో డముకు వ్యూపాయింట్, కాఫీతోటలు, తాడిగుడ జలపాతం, బొర్రా గుహలు సందర్శనీయ ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిలో బొర్రా గుహల వద్ద గుహలకు సమీపంలో మరుగుదొడ్లను పర్యటక శాఖ ఏర్పాటు చేసింది. ఇక్కడ మినహా మరెక్కడా మరుగుదొడ్లు లేకపోవడంతో పర్యటకులు ఇబ్బందులు పడుతున్నారు. డముకు వ్యూపాయింట్, కాఫీతోటల్లో ఎక్కడా మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు అవస్థలు పడాల్సి వస్తోంది. అత్యవసర సమయాల్లో ఎటు వెళ్లాలో తెలియక దిక్కులు చూడాల్సిన పరిస్థితులున్నాయి. తాడిగుడ జలపాతం వద్ద మరుగుదొడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరైనా నేటికీ నిర్మాణ పనులు పూర్తికాలేదు.

వినతులు సమర్పించినా..

పర్యటక కేంద్రాల్లో ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, పర్యటక ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు పలు మార్లు పర్యటక శాఖ అధికారులకు వినతులు అందజేశారు. బొర్రా గుహలకు బయట మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పర్యటకులు అధికంగా వచ్చే సమయంలో గుహల వద్ద వరుసలో నిలబడాల్సి వస్తోందని, తక్షణమే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని బొర్రా ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, స్థానిక నాయకులు అప్పారావు, రఫీ తదితరులు అధికారులకు వినతులు అందజేసినా.. ప్రయోజనం శూన్యంగానే ఉంది.


మరుగుదొడ్లు నిర్మించాల్సిన వ్యూపాయింట్

చాలా ఇబ్బందిగా ఉంది

అనంతగిరి మండలంలోని అన్ని పర్యటక కేంద్రాలను సందర్శించాం. బొర్రా గుహల వద్ద మినహా మరెక్కడా మరుగుదొడ్ల జాడ కనిపించలేదు. దీంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తక్షణమే మరుగుదొడ్ల ఏర్పాటుకు పర్యటక శాఖ చర్యలు చేపట్టాలి.

- స్వప్నకుమారి, పర్యటకురాలు, విజయవాడ

ఒకరికి ఒకరు




ప్రతి నెలా మొదటి వారంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పింఛన్లు పొందేందుకు వరస కడుతున్నారు. పింఛన్లు అందించే పంచాయతీ కార్యాలయాలకు చేరుకుంటున్నారు. కించాయిపుట్టు పంచాయతీలో పింఛను తీసుకునేందుకు ఇద్దరు వృద్ధ మహిళలు ఒకరికి ఒకరు తోడుగా మంగళవారం వచ్చారు. అంధత్వంతో బాధపడుతున్న వృద్ధురాలిని మరో వృద్ధురాలు రోడ్డు దాటించి పంచాయతీ కార్యాలయానికి తీసుకురావడం 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

సుందర అరకులోయకు చర్యలు

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రా ఊటీ అరకులోయను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీడీఏ పీవో రవిసుభాష్ చెప్పారు. గిరిజన మ్యూజియం ఆవరణలో దుకాణ సముదాయ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఐటీడీఏ నిధులు రూ.1.4 కోట్లతో 26 దుకాణాలను నిర్మించనున్నట్లు చెప్పారు. సెల్లార్‌లో వాహనాల పార్కింగ్‌కు వీలుగా నిర్మాణం చేపతామన్నారు. దుకాణ సముదాయం అందుబాటులోకి వస్తే అరకులోయలో ట్రాఫిక్ ఇబ్బందులు చాలా వరకు తీరతాయన్నారు. ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి ఎండపల్లివలస రైల్వేస్టేషన్ వరకు రింగు రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వనరులను సద్వినియోగం చేసుకోవాలి : అరకులోయ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు చెప్పారు. అరకులోయ మీదుగా రంపచోడవరం వరకు నాలుగు వరసల రహదారిని నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. అరకులోయలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు, రైతుబజార్ ఏర్పాటుకు పనులు ప్రారంభమైనా పలు కారణాల వల్ల నిలిచిపోయాయన్నారు. సర్పంచి గులాబి, ఎంపీపీ అరుణకుమారి, మండల ప్రత్యేకాధికారి ప్రభాకరరావు ఉప ఎంపీపీ అమ్మన్న, ఎంపీటీసీ సభ్యురాలు భవాని, ఉప సర్పంచి సత్యానందం, తెదేపా మండల అధ్యక్షుడు బాబూరావు, గిరిజన సంక్షేమశాఖ ఈఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న పీవో రవిసుభాష్, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

అనంతగిరి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘాలు రూపొందించిన క్యాలెండర్, దైనందనిలను ఆయా సంఘాల నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. యూటీఎఫ్ డైరీలను ఆంధ్రా బ్యాంకు మేనేజరు సంతోష్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రాంబాబు ఆవిష్కరించారు. రఘు, మల్లేష్, ప్రసాద్, అప్పలరాజు, భాస్కర్‌రావు పాల్గొన్నారు. చిలకలగెడ్డలో ఏపీటీఎఫ్ డైరీ, దైనందనిని ఎంఈవో వెంకట్రావు ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు సన్యాసిరావు, నాయకులు సుబ్బారావు, పడాల్, త్రినాథ్, అద్దు, మంజునాథ పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని సంఘ అధ్యక్షుడు కన్నయ్య, జడ్పీటీసీ సభ్యురాలు కుజ్జమ్మ ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి మహేశ్వరరావు, కౌన్సిలర్లు గాసన్న, సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి రఘునాథ్, గౌరవ అధ్యక్షుడు కొండలరావు, కోశాధికారి అప్పన్న, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, బాలకృష్ణ, చందర్‌రావు పాల్గొన్నారు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు, కార్యదర్శి జలంధర్, రాజబాబు క్యాలెండరు, డైరీని ఆవిష్కరించారు. జోగారావు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య దైనందినిని ఎంఈవో భారతీరత్నం మంగళవారం ఆవిష్కరించారు. విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు చిట్టిబాబు, నాయకులు బాలన్న, నారాయణ, గంగరాజు, రమణ పాల్గొన్నారు.

పెదబయలు గ్రామీణం: పెదబయలు మండల పరిషత్తు కార్యాలయంలో యూటీఎఫ్ క్యాలెండర్‌ను సంఘ మండల అధ్యక్షుడు సత్యనారాయణ మంగళవారం ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సూరయ్య, సర్పంచుల సంఘ మండల అధ్యక్షుడు సింహాచలం, సంఘ నాయకులు పాల్గొన్నారు.

బోయలను ఎస్టీలో చేర్చవద్దని వినతి

అరకులోయ, అనంతగిరి, న్యూస్‌టుడే: బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో విప్ కిడారి సర్వేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. సర్పంచి పూర్ణ మాట్లాడుతూ.. ఆర్థికంగా అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితే గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. జడ్పీటీసీ పూర్వ సభ్యుడు కిల్లో సురేంద్ర, గిరిజన సంఘ నాయకులు రామారావు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని ప్రభుత్వం వేంటనే ఉపసంహరించుకోవాలని గిరిజన సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై తీర్మానం ఎంపీడీవో రమేష్‌రామన్‌కు అందజేశారు. మోస్యా, నాగులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాబేజీపై తగ్గుతున్న ఆసక్తి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కూరగాయల సాగు చేస్తున్న రైతులు క్యాబేజీపై ఆసక్తి చూపడం లేదు. క్యాబేజీ సాగు చేస్తే నష్టపోతున్నామని వారంతా వాపోతున్నారు. ఉద్యాన శాఖ నాణ్యమైన విత్తనాలు అందించకపోవడంతో మార్కెట్‌లో కొనుగోలు చేసిన విత్తనాలు పొలంలో వేస్తే పంటకు చీడపీడలు వ్యాపించి దిగుబడులను దెబ్బతిశాయని చెబుతున్నారు. దోడిపుట్టు, గత్తురమండ, పేటమాలిపుట్టు, గూడమాలిపుట్టు, వనబసింగి గ్రామాల్లో రైతులు ఏటా క్యాబేజీ సాగు చేపడతారు. గతేడాది సాగు చేసిన రైతులు నష్టపోయామని ఈ ఏడాది అరకొరగా సాగు చేపట్టారు. వనబసింగి, గత్తురమండ గ్రామాల్లో సాగు చేపట్ట లేదు. మాలిపుట్టు గ్రామంలో సాగు చేపట్టిన రైతులు పంటకు చీడపీడలు వ్యాపించాయని ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది 50 ఎకరాల్లో సాగు చేపట్టిన రైతులు ఈ ఏడాది 20 ఎకరాలకే పరిమితమయ్యారు. చీడపీడల నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై ఉద్యాన అధికారులు అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.


చీడపీడలు సోకిన క్యాబేజీ

చోడవరం

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: 2 కంట్రీస్,
సాయిలక్ష్మి: ఎంసీఏ సాయి సిరిమాక్స్: ఒక్క క్షణం ఎల్‌కె.పూర్ణా: హలో,
రవి టాకీస్(కొత్తకోట): 2 కంట్రీస్
శ్రీ వెంకటేశ్వర (రావికమతం): ఎంసీఏ
కనకరత్నం(మాడుగుల): ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

చోడవరం : పుష్కల గ్యాస్ ఏజన్సీ నుంచి సిలెండర్లను బుధవారం చోడవరం, రాయపురాజుపేట, నరసాపురం, వెంకన్నపాలెం గ్రామాలకు పంపిణీ చేస్తారు. సమాచారానికి నం. 245122లో సంప్రదించగలరు.

ఏకరూప దుస్తుల పంపిణీ

టి.అర్జాపురం, కొత్తకోట (రావికమతం), న్యూస్‌టుడే: మండలంలోని టి.అర్జాపురం, కొత్తకోట ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు మంగళవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. టి.అర్జాపురం ఉన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతుల విద్యార్థులు 263 మందికి ఒకొక్కరికి రెండు జతల మండల తెదేపా అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, విద్యా కమిటీ, ఉపాధ్యాయులు అందజేశారు. కొత్తకోట ప్రాథమిక పాఠశాల (ఆసమ్మ బడి)లోని 70 మంది విద్యార్థులకు ఎంపీపీ దంగేటి రామకృష్ణ, సర్పంచి కోట నీలవేణి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో అర్జాపురం హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ మత్సా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు జగన్నాథేశ్వరరావు, కొత్తకోట ఆసమ్మ బడి ప్రధానోపాధ్యాయుడు చెల్లం నాయుడు, తెదేపా నాయకుడు కోట గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.


జాబ్‌కార్డులు అందజేస్తున్న ప్రజాప్రతినిదులు

గందరగోళంగా.. గంగవరం రహదారి పనులు

- పనుల్లో తీవ్ర జాప్యం
- మూలుగుతున్న రూ.1.81 కోట్లు
- తాఖీదులకు స్పందించని గుత్తేదారు

రత్నంపేట (రోలుగుంట), న్యూస్‌టుడే

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా... వాటిని సకాలంలో వినియోగించకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు తాఖీదులు జారీచేస్తున్నా గుత్తేదారులు స్పందించడంలేదు. అటు పనులు పూర్తికాక, ఇటు రహదారి సక్రమంగాలేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. రోలుగుంట మండలంలోని రత్నంపేట తారురోడ్డు పనులే ఇందుకు నిదర్శనం.

- గంగవరం సమీపంలో చెరువుగట్టు అనుకుని రక్షణగోడ నిర్మాణానికి తీసిన పెద్దగొయ్యి ప్రమాదకరంగా తయారైంది. ఇప్పటికే ఈ కాలువలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్నట్లు గిరిజనులు మండిపడుతున్నారు.
- వంతెన నిర్మాణాన్ని చేపట్టి సుమారు ఎనిమిది నెలలు పూర్తయినప్పటికీ ఈ పనులు నత్తనడకలా సాగుతున్నాయి.

రత్నంపేట నుంచి శివారు గ్రామమైన గంగవరం వరకు తారురోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.81కోట్లు మంజూరుచేసింది. నర్సీపట్నానికి చెందిన ఓ గుత్తేదారుడు పనుల హక్కులు పొందారు. 2017వ సంవత్సరం అక్టోబరు నాటికి ఈ రహదారి పూర్తిచేయాల్సి ఉంది. మధ్యలో వంతెనతో పాటు కల్వర్టులు, రక్షణగోడలు నిర్మించాల్సి ఉంది. అయితే హక్కులు పొందిన గుత్తేదారు మాత్రం ఈ వ్యవహారంలో కనీసం స్పందించడంలేదు. సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరం ఉండే ఈ రోడ్డు పొడవునా ఉండే చెట్లు, ఇతర పిచ్చిమొక్కలను తొలగించి చదునుచేసి ఓరూపాన్ని తీసుకురావాల్సి ఉంది. ఇందుకు అధికారులు కేటాయించిన గడువు పూర్తయినా రోడ్డు పనుల్లో మాత్రం ఎలాంటి ప్రగతిలేదు. రత్నంపేట-గంగవరం గ్రామాల మధ్యలోని వంతెన నిర్మాణాన్ని కోటవురట్ల మండలానికి చెందిన వ్యక్తికి గుత్తేదారుడు (సబ్ కాంట్రాక్టరు) అప్పగించినట్లు తెలుస్తోంది. ఈయన కూడా సకాలంలో చేపట్టడంలేదని రత్నంపేట, గంగవరం గ్రామస్థులు మండిపడుతున్నారు. అలాగే ఈ రెండు గ్రామాల మధ్యలో ఉన్న కంకర రహదారి సగంభాగం యంత్రాలతో తవ్వేసిన కారణంగా ఈ మార్గంలో నాలుగు చక్రాల వాహనాలు ప్రయాణించేందుకు ఇబ్బందిగా తయారైంది.


రెండేళ్లగా నిర్మాణంలో వంతెన


తవ్వేసిన మట్టిరోడ్డు

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం

రత్నంపేట-గంగవరం తారురోడ్డు పనుల్లో గుత్తేదారుడు చేస్తున్న జాప్యాన్ని పలుసార్లు ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకెళ్లాం. అధికారులను పిలిపించి గట్టిగా హెచ్చరించారు. ఈ రోడ్డు పూర్తయితే కష్టాలు తొలగిపోతాయిని భావిస్తే నిర్మాణం పనులు ప్రారంభించినప్పటి నుంచీ కొత్తగా కష్టాలొచ్చి పడ్డాయి. దీనిపై త్వరలోనే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదుచేస్తాం.



- పిట్ల బుల్లిబాబు, ఉప సర్పంచి, రత్నంపేట.

ఎప్పటికప్పుడు తాఖీదులు

రహదారి నిర్మాణంలో భాగంగా హక్కులు పొందిన గుత్తేదారుడికి ఎప్పటికప్పుడు తాఖీదులు జారీచేస్తున్నాం. అయినా స్పందించడంలేదు. ఇదే విషయాన్ని మాస్థాయిలో మేం ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం. స్పందించకపోతే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు వివరిస్తాం.



- సత్యనారాయణ, డీఈఈ (ప్రాజెక్ట్సు) చోడవరం.

ఉపాధి కూలీలకు కొత్త జాబ్‌కార్డులు

చినపాచిల (రావికమతం), న్యూస్‌టుడే: మండలంలోని చినపాచిల పంచాయతీ పరిధిలోని ఉపాధి కూలీలకు మంగళవారం కొత్త జాబ్‌కార్డులు అందజేశారు. ఈ పంచాయతీ పరిధిలోని చినపాచిల, మత్స్యపురం గ్రామాల్లో సుమారు 450 మందికి పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. వీరందరికి కొత్తగా జాబ్‌కార్డులను జారీ చేస్తున్నారు. పంచాయతీకి జారీచేసిన కొత్త జాబ్‌కార్డులను ఎంపీటీసీ సభ్యుడు సాసుబిల్లి నూకరాజు, ఉప సర్పంచి శంకరరావులు మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఉపాధి కూలీలకు వీటిని అందజేశారు.

వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు


చోడవరం గ్రామీణం : చోడవరం కొత్తూరు శివారు యమహా షోరూం సమీపాన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులు మంగళవారం రాత్రి తీవ్రంగా గాయపడ్డారు. గజపతినగరం గ్రామానికి చెందిన ఆడారి ముత్యాలనాయుడు, పొలిమేర పండు చోడవరం ద్విచక్రవాహనంపై వచ్చి తిరుగు ప్రయాణమవుతుండగా.. ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొని పరారైంది. ఈ ప్రమాదంలో ఇద్దరి తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయి అపస్మారక స్థితికి చేరుకున్నారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వీరిని 108లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.


గాయపడిన ముత్యాలనాయుడు


అపస్మారక స్థితిలో పండు

ఎమ్మెల్యే ఇంటికి వచ్చిన కలెక్టర్

చోడవరం, న్యూస్‌టుడే: శాసనసభ్యుడు కేఎస్ఎన్ఎస్ రాజును కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. పట్టణంలోని కోటవీధిలో నివాసమంటున్న ఎమ్మెల్యే ఇంటికి కలెక్టరు వచ్చారు. రాజు తల్లి సావిత్రమ్మ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. కుటుంబ వివరాల అడిగి తెలుసుకున్నారు. జడ్పీ సీఈవో, నియోజకవర్గ ప్రత్యేకాధికారి జయప్రకాశనారాయణ కూడా ఎమ్మెల్యేను పరామర్శించారు. జడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి సన్యాసిరావు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ(పెదబాబు), కార్యకర్తలు ఉన్నారు.


ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్


సంఘానికి విరాళం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్ల సంఘ ప్రతినిధులు

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేయాలని ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నిర్ణయించింది. ఈ మేరకు సంఘ నిధిని ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. మంగళవారం స్థానిక స్వయంభూ గౌరీశ్వర ఆలయంలో ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘాధ్యక్షునిగా బొంగరాల సురేష్, కార్యదర్శిగా కుప్పిల అప్పలస్వామి, ఉపాధ్యక్షుడిగా జూరెడ్డి కల్యాణంలను మళ్లీ తిరిగి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికిగాను చేయాల్సిన భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను రచించాలని సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రసాదు, ఆడారి తులసీరావు, జుత్తాడ జగదీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గౌరీ పార్వతికి పౌర్ణమి పూజలు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక స్వయంభూ గౌరీశ్వరుని దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా గౌరీ పార్వతికి పంచామృతాలతో మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమార్చన నిర్వహించి వెండి చీరతో మకర తోరణం అలంకరించారు. మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ పసుమర్తి మల్లిక్, అర్చకులు కొడమంచిలి గణేష్, చలపతి, శ్రీ గౌరీఅన్నపూర్ణ అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చదరంగం ఆటతో ఏకాగ్రత

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చదరంగం ఆటతో ఏకాగ్రత, లక్ష్యం అలవడతాయని జాతీయ చదరంగం ఆటగాడు ఎం.మల్లికార్జునరావు అన్నారు. స్థానిక ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్‌లో మంగళవారం చదరంగం ఆటపై పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఆట పట్ల ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలన్నారు. ఆటలో సందేహాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యా సంస్థల ఛైర్మన్ రమణాజీ, డీన్ వాసు, ప్రిన్సిపల్ సూర్య, ఎకడమిక్ సమన్వయకర్త భాస్కరరావు, ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా విజయబాబు



చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్‌గా ఐ. విజయబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ కమిషరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యూకేషన్(సీసీఈ) వారు విజయబాబును ప్రిన్సిపల్‌గా నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేశారు.

అభివృద్ధి.. సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

★ ఉత్సాహంగా జన్మభూమి గ్రామసభలు

మర్రివలస (రావికమతం), న్యూస్‌టుడే: రాష్ట్రం రూ.వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి సంక్షేమాన్ని విడవకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టపడి పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథాన నడిపిస్తున్నారని మండలాధ్యక్షుడు దంగేటి రామకృష్ణ చెప్పారు. జన్మభూమిలో భాగంగా తొలిరోజు మర్రివలస, కన్నంపేట, చీమలపాడు, కొత్తకోటల్లో గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా మర్రివలస, కన్నంపేట, కొత్తకోట గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఎంపీపీ రామకృష్ణ పాల్గొని తెదేపా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో జయప్రకాశరావు, తహసీల్దార్ సిద్ధయ్యలతో కూడిన రెండు అధికారుల బృందాలు గ్రామ సభలను నిర్వహించి ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గురించి వివరించాయి. కొత్తకోట, కన్నంపేట గ్రామాల్లో పింఛన్లు, మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వకపోవడం వంటి విషయాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. కన్నంపేటలో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయట్లేదు. మరుగుదొడ్లు నిర్మించుకున్నా బిల్లులు చేయట్లేదని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా పండ్ల మొక్కల పంపిణీ చేయలేదని ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ సర్పంచి దంట్ల వెంకటరమణ గ్రామ సభలో ప్రశ్నించగా అధికార పార్టీ సర్పంచి, ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచి ఆధ్వర్యంలో జరిగిన అవినీతిపై నిలదీశారు. ఎస్సై శేఖరం సర్దిచెప్పడంతో వివాదం సమసింది. కొత్తకోటలో పింఛన్లు ఎందరికి మంజూరు చేశారో గ్రామసభలోనే ప్రకటించాలని వైకాపా నాయకులు, కుల వివక్ష పోరాట సమితి కార్యకర్తలు అధికారులు, అధికార పార్టీ నాయకుల్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయప్రకాష్‌రావు, తహసిల్దార్ సిద్ధయ్యతో కూడిన రెండు మండల స్థాయి అధికారుల బృంధాలు ఆయా గ్రామాల్లో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించాయి. సర్పంచిలు, ఎంపీటీసీ సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలి రోజు రెండు గ్రామాల్లో నిర్ధేశిత సమయం కంటే ఆలస్యంగా జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ప్రజలు ముందుగానే వచ్చినా అధికారులు ఆలస్యంగా రావడంతో ప్రజలు అసహనానికి గురైనారు.



కొత్తకోట గ్రామ సభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జన్మభూమి రుణం తీర్చుకుందాం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: గ్రామాలను అభివృద్ధిచేసి జన్మభూమి రుణం తీర్చుకోవడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దాడి సూరినాగేశ్వరరావు పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమం మంగళవారం నుంచి ఉత్సాహంగా ప్రారంభమైంది. తొలిరోజు విజయరామరాజుపేట, మంగళాపురం, వడ్డాది, లోపూడిలలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా విజయరామరాజుపేటలో ఆయన మాట్లాడారు. గ్రామాలను అభివృద్ధి చేసుకుని, జన్మభూమి రుణం తీర్చుకోవడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలన్నారు. మండల ప్రత్యేకాధికారి కేశవ్‌పాండే మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విజయరామరాజుపేట, మంగళాపురం గ్రామాల్లో అర్హులైనవారికి పింఛన్లు మంజూరు చెయ్యడం లేదంటూ వైకాపా, కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకున్నవారికి కూడా బిల్లులు రాలేదని యల్లపు విజయ్‌కుమార్, వేగి మహలక్ష్మినాయుడులు ఆరోపించారు. ఉపాధి కూలీలకు సంవత్సరం నుంచి బకాయిలు చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళాపురంలో రుణమాఫీ పత్రాలు ఇచ్చినా మాఫీ సొమ్ము బ్యాంకుల్లో జమ కాలేదని, పింఛన్లు మంజూరు చేయడానికి అధికార పార్టీ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని మాజీ సర్పంచి, వైకాపా నాయుకుడు కంటే రామకృష్ణ ఆరోపించారు. వైకాపా నాయకుల ఆందోళనతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు చోడే కొండమ్మ, సర్పంచులు దొడ్డి కిషోర్, పత్తి రాము, బత్తుల అరుణ, అదట్రావు వెంకట సత్యవతి, ఎంపీటీసీ సభ్యులు కంటే సుబ్బయ్యమ్మ, యల్లపు అన్నపూర్ణ, దొండా అరుణ, ఎంపీడీఓ కొండలరావు, తహసీల్దార్ కేవీవీ శివ, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ....

జె.పి.అగ్రహారం (రోలుగుంట), న్యూస్‌టుడే: మండలంలోని జె.పి.అగ్రహారం, కుసర్లపూడి గ్రామాల్లో తొలిరోజు జన్మభూమి గ్రామసభలు కొనసాగాయి. మండల స్థాయి అధికారులంతా రెండు బృందాలుగా ఏర్పడి వీటిని నిర్వహించారు. ఎంపీడీవో శచీదేవి నేతృత్వంలో ఓ బృందం, మండల డిప్యూటీ తహసీల్దార్ చైనులు నాయకత్వంలో మరో బృందంగా ఏర్పడి ఈసభలను కొనసాగించారు. ఈ సభలకు ఆయా గ్రామాల సర్పంచులు రొంగల సత్యవతి, గండి తాతాజీలు అధ్యక్షత వహించారు. ఈ సభలకు మండల స్థాయి అధికారులు విజత, కరుణ, కె.సత్యనారాయణ, వైద్యాధికారిణి విజయకుమారి, శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విజయరామరాజుపేటలో పింఛన్ల కోసం స్థానికుల ఆందోళన

'జన్మభూమి' కమిటీల పెత్తనమేంటి?

★ కుసర్లపూడి గ్రామసభలో రసాభాస

కుసర్లపూడి (రోలుగుంట), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక ప్రభుత్వ పథకాల అమలులో గ్రామాల్లోని జన్మభూమి కమిటీలతో ముడిపెట్టడం సరికాదని మండలంలోని కుసర్లపూడి గ్రామస్థులు నిసరన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభను అడ్డుకున్నారు. వైకాపా నాయకుడు మడ్డు అప్పలనాయుడు సారధ్యంలో పలువురు గ్రామసభలో ఆందోళనకు దిగారు. వీటిపై సరైన సమాధానం ఇచ్చేవరకూ సభను కొనసాగించొద్దని వారు పట్టుబట్టారు. మండల ప్రత్యేకాధికారి ఆనందరావు కలుగజేసుకుని నచ్చజెప్పే ప్రయత్నించినా వారి ఆందోళన చల్లారలేదు. ఇరువర్గాలు ఘర్షణకు దిగటంతో తోపులాట చోటుచేసుకుంది. ఎస్సై హరికృష్ణ కలుగజేసుకుని మీ సమస్యలకు సంబంధించి ఎవరో ఒకరు వచ్చి వేదికపై నివేదించుకోవచ్చునని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే మండల వైకాపా నాయకులు మడ్డు అప్పలనాయుడు కలుగజేసుకుని గ్రామంలోని డ్రైనేజీలను పూర్తిగా కప్పేయడంతో గ్రామంలో వాడిన నీరంతా రోడ్లపైనే ప్రవహిస్తోందన్నారు. దీనిపై తెదేపా నాయకుడు గండి సింహాద్రి సమాధానమిస్తూ త్వరలోనే అన్ని వీధుల్లోనూ పూర్తిస్థాయిలో సిమెంట్‌రోడ్డు, డ్రైనేజీల వ్యవస్థ అభివృద్ధి చేస్తామని ఇందులో భాగంగానే ఈ పనులను చేపట్టడానికి ఎవరైనా ముందుకొచ్చినా వారికే అప్పగిస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కుసర్లపూడి గ్రామనాయకులు సబ్బవరపు పెద్దినాయుడు, సబ్బవరపు సత్యంనాయుడు, ఎల్.వెంకటరమణ, పోలిరెడ్డి రాజేశ్వరరావు, మర్రి రవి, చుక్కా సత్తిబాబు, గాలి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



కుసర్లపూడిలో ఇరు వర్గాలను సముదాయిస్తున్న ఎస్సై హరిక్రిష్ణ

సంక్షేమ పథకాలపై అవగాహన ర్యాలీ

గాంధీగ్రామం (చోడవరం గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీగ్రామం, నర్సయ్యపేట, అంకుపాలెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కళాశాల యూనిట్ 1, 2, 3 ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రిన్సిపల్ విజయబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై విద్యార్థులు అవగాహన కల్పించుకొని గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు ఆడారి అర్జున అప్పారావు, బి.పద్మ, వైస్ ప్రిన్సిపల్ దుడ్డు శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు విఘ్నేశ్వరరావు, వి.సూర్యనారాయణ, మాల్యాద్రి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

మురుగు సమస్యను పరిష్కరించండి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కాలువులో మురుగుతో చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అడ్డూరు గ్రామానికి చెందిన పిల్లి లక్ష్మీ, వరలక్ష్మీ జడ్పీ సీఈఓ జయప్రకాష్ వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం అడ్డూరు జన్మభూమి సభకు హాజరైన సీఈఓకు తమ ఇంటి ముందు కాలువ పరిస్థితిని చూపించారు. దీంతో సీఈఓ స్పందించి పంచాయతీ కార్యదర్శి శ్రీరామూర్తిని పిలిచి వెంటనే కాలువలో ఉన్న చెత్తాచెదారాలు కార్మికులతో తొలగించడంతో పాటు కాలువలో చెత్త వేయవద్దని గ్రామమంతా దండోరు వేయించాలని ఆదేశించారు. మాజీ సర్పంచి నాగిరెడ్డి సత్యనారాయణ కలగజేసుకొని త్వరలో కాలువ నిర్మాణ పనులు చేపడతామని సీఈఓకు తెలిపారు.

మార్కులు ప్రతిభకు కొలమానం కాదు

రోలుగుంట, న్యూస్‌టుడే: పాఠశాలల్లో చదివే నేటితరం పిల్లలకు పరీక్షల్లో అధికంగా మార్కులు వచ్చినంత మాత్రాన వారు ప్రతిభావంతులుగా పరిగణించకూడదని వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షిసాగర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో మహర్షి సాగర్ విద్యార్థునులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులైన, విద్యార్థులైనా ఆయా సబెక్టులపై మనసు కేంద్రీకరించినపుడే అవగాహన కలగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఓపిక ఉంటే విజయం దానంతట అదే వరిస్తుందన్నారు. పిల్లల్లో సబ్జెక్టులపై భయం, ఆందోళన పోవాంటే సులభమైన మార్గాల్లో భోదనచేయాలని ఇక్కడి ఉపాధ్యాయులకు సూచించారు. తద్వారా ఉపాధ్యాయులే నేటి సమాజానికి మార్గదర్శకులవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రత్యేకాధికారిణి త్రివేణి తోపాటు ఇతర ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థునులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలు చేస్తున్న మహర్షి సాగర్



సమస్యలపై అధికారులను నిలదీస్తున్న సర్పంచి సోము నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గోవింద్, గ్రామస్థులు

సమస్యలపై అధికారులను నిలదీత

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వెంకన్నపాలెం, గంధవరం గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామ సభలో పలు సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు నిలదీశారు. వెంకన్నపాలెంలో గ్రామంలో సర్పంచి మొల్లి సోమినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పిల్లల గోవింద్‌తోపాటు కొంత మంది గ్రామస్థులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కమ్మలపాకలో, చెట్లు కింద ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేయలేదని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావుతోపాటు తహసీల్దారు రవిని నిలదీశారు. ఉపాధి హామీ పనులు రెండు సంవత్సరాల నుంచి నిలిపివేశారంటూ నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ నిధులు కొత్త నీటి పథకం పనులు నిమిత్తం రూ.3.50 లక్షలు కడితే తెదేపా నాయకులు నిలిపివేశారని సర్పంచి సోమినాయుడు ఆరోపించారు. జన్మభూమి కమిటీల పెత్తనం వల్ల ప్రజలకు ఎటువంటి లబ్ది చేకూరడంలేదని కార్యకర్తలే లబ్ది పొందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో కొంతసేపు సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడ్డాయి. గంధవరంలో సర్పంచి పల్లా నర్సింగరావు 25మంది రేషన్‌కార్డులను అర్హులు ఉంటే ఒకరికి ఇచ్చారని ఎంపీడీఓ జి.వి.చిట్టిరాజ్ బృందాన్ని స్థానికులు నిలదీశారు. భోగాపురంలో సర్పంచి ఆడారి సూరి అప్పారావు ఆధ్వర్యంలో గ్రామస్థులు సమస్యలను ఎంపీడీఓ జి.వి.చిట్టి రాజ్ బృందానికి తీసుకువెళ్లారు.

ధర్మప్రచార రథం ప్రారంభం

కొత్తూరు(అనకాపల్లి): సత్యనారాయణపురం కల్యాణగిరిపై ఉన్న శ్రీకనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం మండల ధర్మప్రచార రథం ప్రారంభోత్సవం నిర్వహించారు. మండలంలో ధర్మ ప్రచారం, అధ్యాత్మిక, సేవ, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేక రూపొందించిన వాహనాన్ని ఆలయ వ్యవస్థాపక కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, ఛైర్మన్ కోరుకొండ సాంబశివరావు, దుడ్డు శ్రీనివాసరావు తదితరులు ప్రారంభించారు.

ఎలమంచిలి

విద్యార్థులకు చలిదుస్తుల పంపిణీ

కశింకోట: అనకాపల్లి వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చలిదుస్తులు పంపిణీ చేశారు. స్థానిక బాలసదనంలో ఉన్న 50 మంది విద్యార్థులకు కోట్లు, ప్యాంటులు, మిఠాయిలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు వి.సుశీల మాట్లాడుతూ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పి.పద్మజ, ఎస్.నిర్మల, వి.లక్ష్మి, వి.తాయారు, పి.లక్ష్మి, కె.కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదును పది రోజుల్లో పరిష్కరిస్తాం

ఘనంగా ప్రారంభమైన జన్మభూమి - మా ఊరు



ఏటికొప్పాకలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందిస్తున్న జెడ్పీచైర్ పర్సన్ లాలం భవాని, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తదితరులు

ఏటికొప్పాక (ఎలమంచిలి), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చిన ప్రతి ఫిర్యాదును పదిరోజుల్లో పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేస్తామని జెడ్పీఛైర్‌పర్సన్ లాలం భవాని, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఏటికొప్పాక గ్రామంలో జన్మభూమి గ్రామసభ కార్యక్రమాలను మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లాలం భవాని మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ముందుగా ఏ కార్యక్రమం అయినా ఏటికొప్పాక నుంచే ప్రారంభిస్తామన్నారు. అన్ని పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం రేషన్ కార్డులు, రుణమాఫీ కార్డులు పంపిణీచేశారు. వైకాపా నాయకులు వచ్చి మాట్లాడటానికి మైక్ ఇవ్వాలని కోరారు. ఇది అధికార కార్యక్రమమని.. పార్టీల కార్యక్రమం కాదని.. ఏమైనా చెప్పాలనుకుంటే వినతుల రూపంలో ఇవ్వాలని ఎమ్మెల్యే వీరికి సూచించారు. సర్పంచి కాండ్రకోట చిరంజీవి, ఎంపీపీ పద్మావతి, ఆత్మా ఛైర్మన్ కొలుకులూరి విజయబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు, ఇత్తంశెట్టి నాయుడు, ఊడి రామకృష్ణ, నానేపల్లి వెంకునాయుడు, రాయి సత్యనారాయణ, దారా పోలిశెట్టి, ఎంపీడీఓ సందీప్, అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు. అనంతరం పీఎన్‌ఆర్‌పేటలో గ్రామసభ నిర్వహించారు.

మార్టూరు (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు దత్తత గ్రామమైన మార్టూరులో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్మెల్యే పంచకర్ల పాల్గొన్నారు. తెదేపా ప్రభుత్వం చేపట్టిన పింఛన్ల పెంపు, డ్వాక్రా, రైతు రుణమాఫీ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, సిమెంట్ రోడ్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, సీఎం సహాయనిధి ఇలా అన్ని విషయాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులు, వాటి స్థితి, అధికారులు ప్రణాళికబద్ధంగా తయారుకాకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్వాక్రా మహిళలకు రుణాలు పంపిణీ చేశారు. వెదురువాడ, చోడపల్లి గ్రామాల్లోనూ జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎంజీఎస్ ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి మిల్టన్లు ఆధ్వర్యంలో అధికారులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, జడ్పీటీసీ సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు రాజాన రమేష్‌కుమార్, సర్పంచులు ఈగల అప్పలనాయుడు, గట్టా లక్ష్మి, కేవీ.రమణ, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ బలరాముడు, ధర్మిరెడ్డి సన్యాసినాయుడు, పుర్రె శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వడిశెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చోడపల్లి జన్మభూమికి హాజరైన మహిళలు

టి.సిరసపల్లి, వెంకటాపురం(మునగపాక): రేషన్ డిపోల ద్వారా కనీసం లీటర్ కిరోసిన్ అయినా సరఫరా చేసి ఇబ్బందులు తీర్చాలని టి.సిరసపల్లి గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మండలంలోని వెంకటాపురం, టి.సిరసపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మన ఊరు గ్రామం కార్యక్రమాలు నిర్వహించారు. టి.సిరసపల్లిలో పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. వెంకటాపురంలోనూ జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. మండల వైద్యాధికారి బి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. తహసీల్దార్ జి.రాంబాబు, ఎంపీడీఓ డి.శాంతలక్ష్మి, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, సర్పంచులు మద్దాల ధనలక్ష్మి, సుందరపు వెంకట కనక అప్పారావు, ఎంపీటీసీ సభ్యురాలు యల్లపు జగదీశ్వరి, ఎంఈఓ పద్మావతి, ఎ.డి.ఎ తంబా శ్రీదేవి, వ్యవసాయాధికారిణి పావని, పశువైద్యాధికారిణి సౌజన్య పాల్గొన్నారు.



కిరోసిన్ సరఫరా చేయాలని అధికారులకు విన్నవిస్తున్న టి.సిరసపల్లి గ్రామస్థులు



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న మాజీ ఎంపీపీ మంజు, ఎంపీడీఓ శాంతలక్ష్మి

నాణ్యత పాటించాలి

వెదురువాడ (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: నిర్మాణ, అభివృద్ధి పనుల్లో నాణ్యత పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదేనని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. అచ్యుతాపురం, మార్టూరులో రోడ్డు నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వర్టు నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తిచేస్తారని పీఆర్‌డీఈ శశిభూషణరావును అడిగి తెలుసుకున్నారు. పక్షంరోజుల్లో కల్వర్టును పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈలు సోమశేఖర్, రామారావు పాల్గొన్నారు.



కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలోని రాంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం విద్యార్థులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థుల చేత పలు వేషధారణలు చేయించారు. సంక్రాంతి పండగ ఆవశ్యకతను పిల్లలకు వివరించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. అంగన్‌వాడీ కార్యకర్త రత్నం తదితరులు పాల్గొన్నారు. బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.



రాంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థుల వేషధారణ

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు తక్షణం పరిష్కరించడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారని తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీలో మంగళవారం రెండోవార్డు కొత్తపాలెం, ఏడోవార్డు పాతవీధి తులసీరావు ఇంటి వద్ద, 18 వార్డు రాంనగర్‌లో వేరువేరుగా గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ఈ సభలను ఆయన లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల ముగింటకే అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి వినతులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. ఇంతటి అవకాశానికి చంద్రబాబునాయుడు కల్పించారన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్నివార్డుల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించి అర్జీలు స్వీకరిస్తామన్నారు. చంద్రబాబునాయుడి సందేశాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, డీఈఈ సురేష్‌కుమార్, తెదేపా నాయకులు ఆడారి శ్రీధర్, సుందరపు బాబ్జి, ఆడారి వెంకట్, మళ్ల కొండబాబు, ఆడారి రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కొత్తపాలెం కొళాయిలను ప్రారంభించారు. పురప్రజల నుంచి వినతులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.



మాట్లాడుతున్న తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్

తెదేపా ఆధ్వర్యంలోనే గ్రామాల అభివృద్ధి

మురకాడ, కట్టుబోలు (రాంబిల్లి), న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు ఆశించినస్థాయిలో అభివృద్ధి చెందాయని జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ లాలం భవాని అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం మురకాడ, మర్రిపాలెం, కట్టుబోలు గ్రామాల్లో జరిగింది. మర్రిపాలెంలో జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, మురకాడలో జరిగిన సభలో జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ భవాని మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి పనులు తెదేపా ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. పింఛన్లు మంజూరైన లబ్ధిదారుల పేర్లను సభలో ప్రకటించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శంకరరావు, ఎంపీపీ కన్నం అనిత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దూళి రంగనాయకులు, తహసీల్దారు మహేశ్వరరావు, ఎంపీడీఓ పి.నిర్మల, సర్పంచులు మంచాల నాగేశ్వరరావు, బొద్దపు కనక, డబ్బీరు కైలాసపతిరావు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు కన్నం తిరుపతిరావు, బొద్దపు అప్పన్నదొర పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్సీ చలపతిరావు, అధికారులు

పాడి పశువులకు బీమా

వెదురువాడ (అచ్యుతాపురం): హెరిటేజ్ డెయిరీ ద్వారా పాడిరైతుల పశువులకు రాయితీపై బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు ఆ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేష తెలిపారు. మండలంలో వెదురువాడలో మంగళవారం 55 మంది పాడిరైతులకు రూ.1.58లక్షల సంక్రాంతి బోనస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న రాయితీ ధరలను కూడా ఈ ఏడాది సవరించి 50శాతం తగ్గించినట్లు తెలిపారు. దీంతోపాటు పశువుల దాణా కూడా రాయితీపై సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డెయిరీ పర్యవేక్షకులు బైరాగి రాజు, నర్సింగమూర్తి పాల్గొన్నారు.



బోనస్ అందజేస్తున్న మేనేజర్ శేష

ఎలమంచిలి

సినిమాలు

రాజా	ఒక్క క్షణం
రామచంద్ర	2 కంట్రీస్
శ్రీసత్యనారాయణ	హలో
శ్రీ సత్యనారాయణ స్క్రీన్2-	జుమాంజి
షిర్డిసాయి	నీ ప్రేమే నా ప్రాణం
పర్తిసాయి	ఎంసీఏ
వేంకటేశ్వర	ప్రాజెక్ట్ జెడ్

బెల్లం ధరలు

అనకాపల్లి: అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో మంగళవారం 42,581 దిమ్మలు అమ్మకాలు చేశారు.

రకం	ధర పదికిలోలు రూ.
రంగులు	346
మధ్యరకాలు	286
నాసిరకాలు	273



నాటకం.. ఎప్పటికీ సజీవం

ఘనంగా ప్రారంభమైన సురభి నాటకోత్సవాలు





నాటకోత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న పెదబాబు, రఘునాథ్, సత్యవతి తదితరులు; శ్రీకృష్ణలీలలు నాటకంలో రసవత్తర ఘట్టం

మునగపాక, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి అందరి అభిమానం పొందిన వ్యక్తి మాజీమంత్రి కొణతాల రామకృష్ణ అని చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలు పి.సత్యవతి అన్నారు. ఎలాంటి పదవులు లేకపోయినా ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అభిమానులు భారీఎత్తున సురభి నాటకోత్సవాలు నిర్వహించి తమ ప్రేమ చాటుతున్నారన్నారు. నాటకం ఎప్పటికీ సజీవంగా ఉంటుందని చెప్పారు. మునగపాకలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా మంగళవారం రాత్రి నాటకోత్సవాలు నిర్వహించారు. వీటిని సత్యవతి, అనకాపల్లి వర్తక సంఘం కార్యదర్శి కొణతాల పెదబాబు, రఘునాథ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ నల్లబెల్లం సమస్య, రైవాడ నీరు రైతుల హక్కు, విద్యుత్తు ఉద్యమం ఇలా రైతు సమస్యలపై రామకృష్ణ ఎన్నో ఉద్యమాలు చేపట్టి అందరి మన్ననలు పొందారన్నారు. పెంటకోట రమణబాబు, ఆడారి గణపతి అచ్చింనాయుడు, కొణతాల అభిమానులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ(పెదబాబు), కొణతాల రఘునాథ్, పి.వి.జె.కుమార్, డి.వి.కృష్ణారావు, కె.ఎం.నాయుడు, నేమాల పూర్ణ శంకరరావు, కాండ్రేగుల చందు, సి.పి.ఎం నాయకులు మళ్ల సత్యనారాయణ, వేంకటేశ్వర నాట్యమండలి అధ్యక్షులు ఆర్.నాగేశ్వరరావు, పెంటకోట రాము, ఉల్లూరి జగ్గ అప్పారావు, దాడి చిన్నారావు పాల్గొన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర నాట్యమండలి సురభి కళాకారులు ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలలు నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొంది. భారీ సెట్టింగులతో ప్రదర్శించిన నాటకాన్ని తిలకించేందుకు మునగపాక చుట్టుపక్కల మండలాల నుంచి వేలాది మంది ప్రేక్షకులు వచ్చారు.



నాటకాన్ని తిలకిస్తున్న ప్రేక్షకులు



ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ చలపతిరావు, సంఘం నాయకులు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి

దిమిలి (రాంబిల్లి) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య(ఏపీటీఎఫ్) 2018 సంవత్సరపు దైనందిని, క్యాలెండర్‌ను మంగళవారం ఆయన దిమిలిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదప్రజలకు విద్య భారం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించే వసతులు సద్వినియోగం చేసుకొంటూ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని కోరారు. కార్యక్రమంలో అచ్యుతాపురం మండలశాఖ ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బొత్స వెంకటేశ్వరరావు, త్రినాథస్వామి, రాష్ట్ర కౌన్సిలర్‌లు గంగాధర్, ఫాతిమాబేగమ్, సంఘ సభ్యులు సన్నిబాబు, గాలి రమేష్, పట్నాల నాగేశ్వరరావు, విజయలక్ష్మి, కె.రమేష్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

4న అచ్యుతాపురంలో సదరం శిబిరం

అచ్యుతాపురం : ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలో దివ్యాంగులకు గుర్తింపు ధ్రువపత్రాలు అందివ్వడానికి ఈనెల 4న సదరం శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఉదయం 9 గంటల నుంచి ఈ శిబిరం ప్రారంభమవుతుందన్నారు. సదరం ధ్రువపత్రం లేక పింఛన్లు, ఇతర రాయితీలు పొందలేకపోతున్న ప్రతిఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, యువకులు గ్రామాల్లో ఉన్న దివ్యాంగులను ఈ శిబిరానికి తప్పకుండా తీసుకురావాలని ఆయన కోరారు.

డిపో సమస్యలపై ధర్నా

కొత్తూరు(అనకాపల్లి): ఏపీఎస్ఆర్టీసీ అనకాపల్లి డిపో పరిధిలో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఎంప్లాయీస్ సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం డిపో ఎదుట ధర్నా జరిగింది. ఇంటి అద్దె పెంపు బకాయిలు చెల్లించాలని, సిక్కు కోటాను రద్దు చేయాలని సంఘ కార్యదర్శి బిక్కుబాబు, ఏఎస్ పాత్రుడు, డీఎన్ మూర్తి, వైవీఎస్ కుమార్, కుమారి, రమణ కోరారు.

దళితవాడల్లో ఆలయాలు, కల్యాణోత్సవాలు



వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ప్రభాకరరావు

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దళిత వాడల్లో ఆధ్యాత్మికత పెంచడానికి ఆలయాలను నిర్మిస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణోత్సవాల నిర్వహణ బాధ్యుడు ప్రభాకరరావు పేర్కొన్నారు. తిరుమల నుంచి వచ్చిన ఆయన మంగళవారం మండలంలోని సీతానగరంలో ఇటీవల తితిదే నిధులతో నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 72 ఆలయాలను దళిత వాడల్లో చేపట్టామన్నారు. వాటిలో సీతానగరం, గొలిగొండ, చోడవరం, పాడేరు, అరకువేలీల్లో నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఈ ఆలయాల్లో త్వరలో కల్యాణోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు రేజేటి నర్సింహాచార్యులు, గంగుపాం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

7న విద్యార్థులకు లేఖరచన పోటీలు

అనకాపల్లి గ్రామీణం : పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో 7వ తేదీన 47వ యూనివర్సల్ పోస్టల్ యూనియన్ లేఖ రచన పోటీలు నిర్వహిస్తున్నామని పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.ఎల్.నాయుడు పేర్కొన్నారు. మానవుల మధ్య ఆత్మీయతలు పెంచే ఉత్తరాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో తపాలా శాఖ ఈ పోటీలను నిర్వహిస్తుందన్నారు. 'నువ్వు కాలంతో ప్రయాణిస్తున్న ఉత్తరంగా ఊహించుకొని నీ పాఠకులకు ఏం సందేశమిస్తావు' అనే అంశంపై 1000 పదాలకు మించకుండా తెలుగు, ఇంగ్లిష్, హిందీ ఏదైనా భాషలో లేఖరాయాల్సి ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు వరుసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలతోపాటు ప్రశంసాపత్రం అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు మార్చి 31కి 15ఏళ్లలోపు ఉండాలన్నారు. ఈనెల 5వ తేదీలోపు దరఖాస్తు ఫారానికి రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు జతపరిచి, వయస్సు ధ్రువీకరణ పత్రంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ అనకాపల్లి-531001కు అందజేయాలని కే.ఎల్.నాయుడు పేర్కొన్నారు.



ఊంజల్ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా లక్షపత్రి పూజ

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలోని భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం లక్షపత్రి పూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు వెలవలపల్లి కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో భీమలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి పూజలు ప్రారంభమయ్యాయి. అలాగే భీమలింగేశ్వరస్వామిని ప్రత్యేక ఊయల్లో ప్రతిష్ఠించి ఊంజల్‌సేవ నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిగీతాలు ఆలపించారు. పలువురిని ఆకట్టుకొన్నాయి. మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సూరిశెట్టి ఆదిలక్ష్మి, పెంటకోట శ్రీనివాసరావు, మారిశెట్టి అప్పారావు పాల్గొన్నారు.



పీహెచ్‌సీ గేటు ముందు రోగులను భయపెడుతున్న కుక్కలు

మేం కరుస్తాం.. మీరు టీకాలేయించుకోండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రండి.. కరిపించుకోండి.. అన్నట్లు ఉన్నాయి కదూ ఈ కుక్కలు. స్థానిక పీహెచ్‌సీ ముందు రోగులను కరవడానికి సిద్ధంగా ఉన్న శునకాల గుంపును చూస్తే ఆసుపత్రికి వచ్చేది టీకాలకా.. వీటికి చిక్కడానికా అన్న అనుమానం కలగకమానదు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఆర్‌సీ, వెలుగు, జడ్పీ అతిథి గృహాల ఉన్న ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ వద్దే శునకాలు హల్‌చల్ చేస్తున్నాయి. ప్రతిరోజూ పీహెచ్‌సీ ప్రధానద్వారం వద్దనే కాపలా కాస్తూ భయపెడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్దే పరిస్థితి ఇలా ఉందంటే ఇక గ్రామాల్లో వీటి బెడద ఏవిధంగా ఉందో పెద్దగా చెప్పనక్కరలేదు.

పాడేరు

మన్యంలో ఈనాడు

కొయ్యూరు: ఆర్.కొత్తూరు, ఆడాకుల, కంఠారం, కొమ్మిక పంచాయతీల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో ఇమ్మానుయేల్, తహసీల్దార్ రమాదేవి, మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ చెప్పారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పెదబరడ సర్పంచి సత్యనారాయణ అన్నారు. లోతుగెడ్డ కూడలిలోని జీసీసీ డిపో వద్ద లబ్ధిదారులకు మంగళవారం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. సిమెంటు రహదారులు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ☛ జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే ఈశ్వరి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చెప్పారు. ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో మంగళవారం వేడుకగా ప్రారంభమైంది. పాడేరు మండలంలో బడిమెల, డోకులూరు, గొండెలి, బర్సింగి పంచాయతీ కేంద్రాల్లో తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ.. జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బడిమెల కాలనీ నుంచి వల్లాయి వరకు రహదారి నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరైనట్లు చెప్పారు. సబ్ కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీకి సర్వే జరుగుతోందన్నారు. సర్పంచి సావిత్రి, ఎంపీపీ ముత్యాలమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు నూకరత్నం, తెదేపా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు విజయరాణి, ఎంపీడీవో మధుమోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. గొండెలి గ్రామసభలో ఐటీడీఏ పీవో రవిసుభాష్ పాల్గొన్నారు. ఓడీఎఫ్‌గా ప్రకటించిన గ్రామాలకు ఈ నెల 26న రూ.2 లక్షలు చొప్పున ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు చెప్పారు.

చింతపల్లి: ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎంపీపీ మచ్చమ్మ చెప్పారు. ఎర్రబొమ్మలులో సర్పంచి చిన్నబ్బాయి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్, ఎంపీడీవో రెహమాన్ ఎర్రబొమ్మలు పంచాయతీ పరిధిలో వివిధ సంక్షేమ పథకాలకు ఎంపికైన వారి పేర్లను ప్రకటించారు. రేషన్‌కార్డులు, జాబ్‌కార్డులు, కాఫీ సాగుకు సంబంధించి లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ పడాల్ చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. చింతపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చిట్టిబాబు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



బడిమెల గ్రామ సభలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరి



పెదవలసలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చింతపల్లి గ్రామీణం: గొందిపాకలు పంచాయతీలో తహసీల్దారు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. సర్పంచి దేవి, ఎంపీటీసీ సత్యనారాయణ రైతులకు సంక్రాంతి కానుకలు, రుణమాఫీ పత్రాలు, పట్టాభూముల పత్రాలు పంపిణీ చేశారు. అధికారులు పాల్గొన్నారు.

కొయ్యూరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దారు రమాదేవి, ఎంపీడీవో ఇమ్మానుయేల్ చెప్పారు. డౌనూరు, మూలపేట, గదబపాలెంలో గ్రామసభలు జరిగాయి. ఎంపీపీ సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు శ్రీరామ్మూర్తి, మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ మాట్లాడారు. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అల్లూరి సీతారామరాజు మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసిందని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకుల గాంధీ చెప్పారు. రాజేంద్రపాలెంలో మ్యూజియాన్ని ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్‌ను కోరారు. వైస్ ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచులు దేవుడమ్మ, సాయికిరణ్, దారబాబు, రాంబాబు పాల్గొన్నారు.

జి.మాడుగుల: అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని మహిళ కమిషన్ సభ్యురాలు మణికుమారి చెప్పారు. వంజరి, గెమ్మెలి, కె.కోడాపల్లి, కుంబిడిసింగి పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చొరవ చూపాలని స్థానికులకు సూచించారు. కె.కోడాపల్లి గ్రామసభలో ఎమ్మెల్యే ఈశ్వరి పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు. మత్స్యపురం సమీపంలో రూ.1.5 కోట్లతో వంతె నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచులు కనకాలమ్మ, అప్పలనాయుడు, చెల్లమ్మ, పుష్పాలమ్మ, ఎంపీపీ వరహాలమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, ఎంపీటీసీ సభ్యులు, జానకమ్మ, రామకృష్ణ, ఊర్మిళ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం చక్కని వేదికని మండల ప్రత్యేకాధికారి, ఉద్యాన శాఖ ఏడీ రాధాకృష్ణ చెప్పారు. పెదవలసలో గ్రామ సభ నిర్వహించి చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. సర్పంచి పార్వతమ్మ, ఎంపీపీ బాలరాజు, జడ్పీటీసీ సభ్యురాలు నళినికృష్ణ, ఎంపీడీవో రవిరత్నకుమార్, ఎంపీటీసీ సభ్యురాలు భవాని, అధికారులు పాల్గొన్నారు.



గొందిపాకలు సభలో రుణమాఫీ పత్రం అందజేస్తున్న తహసీల్దారు



ఎర్రబొమ్మలు సభలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ మచ్చమ్మ



తాగునీటి విషయమై డౌనూరులో తహసీల్దార్‌ను ప్రశ్నిస్తున్న స్థానికులు

సమస్యలపై అధికారుల నిలదీత

- నాలుగు విడతల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు, పేదలకు గృహాలు మంజూరు చేయాలని అందజేసిన దరఖాస్తులను ఇప్పటికీ పరిష్కరించలేదని బడిమెల సభలో స్థానికులు అధికారులను నిలదీశారు. తాగునీరు, రహదారులు, రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లకు సంబంధించి వినతులు అందజేశారు. బడిమెల కాలనీలో తాగునీటి సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.
- బర్సింగి పంచాయతీలో గిరిజన సంఘ నాయకులు గ్రామ సభను అడ్డుకున్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని తీర్మానం చేయాలని డిమాండు చేశారు. జన్మభూమి ప్రత్యేకాధికారి, గిరిజన సంక్షేమ డీడీ విజయ్‌కుమార్ వారికి సర్ది చెప్పారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రామసభ ఆలస్యమైంది.
- డౌనూరు పంచాయతీ సుద్దలపాలెంలో తాగునీటి పథకం ప్రారంభం నుంచీ పనిచేయడం లేదని స్థానికులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై అధికారులకు స్థానికుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.
- గెమ్మెలి జన్మభూమి సభలో గిరిజన సంఘ నాయకులు అధికారులను నిలదీశారు. మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయని, ఊడపాలెం గ్రామంలో 30 మరుగుదొడ్లు మంజూరైతే ఇప్పటి వరకు ఒక్కటీ పూర్తి కాలేదన్నారు. బోయలను ఎస్టీలో చేర్చవద్దంటూ ప్రజాప్రతినిధులు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.
- పెదవలస గామ సభకు రెవెన్యూ శాఖ నుంచి ఒక్కరూ హాజరుకాలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని ప్రత్యేకాధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు.

వీసెజ్‌లో భద్రత డొల్ల

బాలికను పనిలోకి తీసుకోవడంపై అనుమానాలు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: దువ్వాడలోని వీసెజ్ పరిధిలో నడుస్తోన్న అనేక పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఓ గిరిజన బాలికపై బస్సు డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన ఘటనతో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సెజ్‌లోని పరిశ్రమలకు చెందిన అధికారులు, సిబ్బందిని సెక్యూరిటీ గేటు నుంచే అనుమతించాల్సి ఉంది. 15 ఏళ్ల బాలికకు హెచ్‌బీఎల్ పరిశ్రమలో హౌస్ కీపింగ్ పనుల కోసం పాస్ మంజూరు చేయడం సెక్యూరిటీలోని డొల్లతనాన్ని బయటపెట్టింది. మైనర్‌లను విధుల్లోకి తీసుకునేలా పాస్ మంజూరు కావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

తొక్కిపట్టిన వారిపైనా పోలీసుల దృష్టి

సెజ్‌లో బాలికపై అత్యాచారం జరిగినప్పటినుంచి విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడటాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. శనివారం సాయంత్రం జరిగిన ఘటనను గోప్యంగా ఉంచడానికి హెచ్‌బీఎల్ పరిశ్రమ ఉన్నతాధికారులు, సెక్యూరిటీ అధికారితోపాటు మరో ఇద్దరు రాత్రి విధులు నిర్వహిస్తోన్న భద్రత సిబ్బంది ప్రయత్నించినట్లు తెలిసింది. సెక్యూరిటీ అధికారి సమక్షంలోనే రాజీ కుదిర్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ సమయంలో డ్యూటీలో ఉండాల్సిన సెక్యూరిటీ గార్డు ఒకరు మద్యం తాగి విధులకు దూరంగా ఉన్నట్లు సమాచారం. బాలిక కుటుంబానికి ఎంతోకొంత ఇచ్చి చేతులు దులుపుకోవడానికి ప్రయత్నించిన వారిపై పోలీసులు దృష్టి సారించారు. విషయం బయటకు రాకుండా చేసేందుకు ప్రయత్నించిన వారిని అదుపులోకి తీసుకొని విచారించాల్సిన అవసరముంది.

యంత్రం.. గాలి మంత్రం



గిరిజన వ్యవసాయం మూస పద్ధతిలో సాగుతుంది. ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం ఆదివాసీ గిరిజన రైతులు వ్యవసాయంలో యాంత్రీకరణపై దృష్టిసారిస్తున్నారు. ధాన్యాన్ని తూర్పార పట్టేందుకు ట్రాక్టరుకు ఫ్యాన్ అమర్చి నూర్పులు సాగిస్తున్నారు. గూడెంకొత్తవీధి మండలం లకవరపుపేట పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో ట్రాక్టర్‌కు పంకా అమర్చి తూర్పార పడుతుండటాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి

షటిల్ పోటీలు ప్రారంభం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పసుపులేటి లక్ష్మమ్మ స్మారక షటిల్ పోటీలు మంగళవారం రాత్రి చింతపల్లిలో ప్రారంభమయ్యాయి. వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వినాయకరావు ఈ పోటీలను ప్రారంభించారు. నర్సీపట్నం, చోడవరం, సీలేరు, పాడేరు, హుకుంపేట తదితర మండలాల నుంచి 65 జట్లు పోటీల్లో పాల్గొనున్నాయి. ఈ నెల 5 వరకు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు నగేష్, భూషణం, గోపి చెప్పారు. జేఈ జ్యోతిబాబు, ఉపాధ్యాయుడు సూరిబాబు, శ్రీను, భగత్ పాల్గొన్నారు.



చింతపల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వినాయకరావు

పాడేరు

సినిమా

వెంకటరమణ

హాలో

104 సమాచారం

పాడేరు పట్టణం: జి.మాడుగుల మండలం గెమ్మెలి పీహెచ్‌సీ పరిధిలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవరపల్లి పరిసర గ్రామాల్లో సంచార వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారు. హుకుంపేట మండలం గడ్డికించుమండ పంచాయతీ దొంతురాయి, మండిపుట్టు తదితర గ్రామాల్లోనూ ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సేవలు కొనసాగుతాయి.

పల్లె కబుర్లు

పాడేరు: వివిధ రూపాల్లో 14 రోజులుగా ఆరోగ్య సహాయకులు ఆందోళన చేస్తుంటే.. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని సీఐటీయూ నాయకులు నాగరాజు అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆరోగ్య సహాయకుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

పాడేరు: డీఎస్సీకి హాజరయ్యే అభ్యర్థులకు ఎస్ఎఫ్ఐ ఏజెన్సీ యువజన సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య ఓ ప్రకటనలో చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 5 న యువజన కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

పాడేరు పట్టణం: పెదబయలు మండలం లింగేటి తపాల కార్యాలయం పరిధిలో ఉత్తరాలు బట్వాడా చేసేందుకు పోస్టుమెన్ లేక రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచి కాసులమ్మ మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పోస్టుమెన్ నియామకానికి చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు.

పాడేరు పట్టణం: డి.గొందూరు పంచాయతీని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దత్తత తీసుకున్నారు. ఈ నెల 9 వరకు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అప్పారావు మంగళవారం చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు తీరుపై సర్వేతోపాటు వైద్య శిబిరం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

జి.మాడుగుల: జన్మభూమిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి ధర్మన్న పడాల్ డిమాండు చేశారు. గత జన్మభూమిలో ఇచ్చిన వినతులకు ఇప్పటి వరకు పరిష్కారం చూపలేదన్నారు.

చుక్క నీరివ్వని ఎన్టీఆర్ సుజల

పాడేరు, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు నామమాత్రపు రుసుముతో శుద్ధ జలం అందించేందుకు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల పథకం లక్ష్యానికి దూరంగా నిలుస్తోంది. పాడేరులో ఏర్పాటై మూడున్నర ఏళ్లు గడుస్తున్నా.. ప్రజలకు శుద్ధ జలం అందని పరిస్థితి. స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం పక్కన అప్పటి ఐటీడీఏ పీవో వినయ్‌చంద్ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఆర్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షణలో ఈ పథకం ఎక్కువ రోజులు పనిచేయలేదు. బోరు తవ్వించిన అధికారులు నీటిని శుద్ధి చేసేందుకు సాంకేతిక పద్ధతులు పాటించకపోవడంతో మూన్నాళ్లకే మూలకు చేరింది. ఏడాదిన్నర కిందట తిరిగి ఐటీడీఏ పీవో హరినారాయణన్ ఈ పథకానికి రూ.3 లక్షల నిధులు కేటాయించి వినియోగంలోకి తీసుకువచ్చారు. నిర్వహణ బాధ్యతలు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు కాకుండా గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఈ రెండు శాఖల మధ్య అవగాహన, సమన్వయ లోపంతో పథకం సిద్ధమై ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు వినియోగంలోకి రాలేదు. దీనిపై ఈ రెండు శాఖలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. ఉన్నతాధికారులు దృష్టిసారించి వేసవి నాటికైనా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరముంది. పాడేరు పంచాయతీ కార్యనిర్వహణాధికారి రాజశేఖరబాబు దృష్టికి తీసుకువెళ్లగా.. ఎన్టీఆర్ సుజల పథకం పంచాయతీ ఆధీనంలోనే ఉందని, సిబ్బందిని ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.



పాడేరు పీఎంఆర్సీ రోడ్డులో పనిచేయని ఎన్టీఆర్ సుజల పథకం

విధుల్లోకి ఉపాధి హామీ పథకం ఏపీవో

చింతపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం చింతపల్లి ఏపీవో లక్ష్మీనారాయమూర్తి మంగళవారం విధుల్లో చేరారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయడంలో వెనుకబడ్డారన్న కారణంతో పూర్వ ఎంపీడీవో భాగ్యారావు ఏపీవో లక్ష్మీనారాయణమూర్తిని మాతృశాఖకు సరెండర్ చేశారు. దీంతో మూడు నెలలుగా మండలంలో ఏపీవో పోస్టు ఖాళీగా ఉంది. ఎంపీడీవో భాగ్యారావు ఉద్దేశపూర్వకంగానే వేధింపులకు పాల్పడుతున్నారంటూ ఏపీవో పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాగ్యారావు వ్యక్తిగత సెలవులో వెళ్లడం, జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రారంభంకానుండటంతో ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా రెహమాన్‌ను నియమించింది. ఈ క్రమంలోనే ఉపాధి హామీ పథకం ఏపీవోగా లక్ష్మీనారాయణమూర్తిని కొనసాగిస్తూ డ్వామా పీడీ ఉత్తర్వులు జారీ చేశారు.



లక్ష్మీనారాయణమూర్తి

జన్మభూమి బాటలో ఉద్యోగులు

పాడేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులందరూ జన్మభూమి - మా ఊరు బాట పట్టారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ బోసిపోయాయి. ఈ నెల 11 వరకు గ్రామసభలు జరగనుండటంతో అప్పటి వరకు కార్యాలయాల్లో సిబ్బంది పెద్దగా కనిపించే అవకాశాల్లేవు. ఐటీడీఏ కార్యాలయంలో ఉన్న ఆరోగ్య, విద్య, కాఫీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, పట్టు శాఖల అధికారులంతా మంగళవారం జన్మభూమి కార్యక్రమానికి తరలి వెళ్లడంతో కార్యాలయాలు నిర్మానుష్యంగా కనిపించాయి. వివిధ పనులపై కార్యాలయాలకు వస్తున్న ప్రజానీకం అధికారులు, కీలక ఉద్యోగులు అందుబాటులో లేక వెనుదిరుగుతున్నారు.

'అభివృద్ధి పేరుతో బాక్సైట్ తవ్వకాలకు యత్నం'

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: అభివృద్ధి పేరుతో బాక్సైట్ తవ్వకాలు చేపట్టేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని మావోయిస్టు పార్టీ గాలికొండ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి గోపి ఆరోపించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న కాఫీ తోటలను ఏపీఎఫ్‌డీసీకి అప్పగించే ప్రయత్నాన్ని మానుకోవాలని మంగళవారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. సప్పర్ల, ఆర్‌వీనగర్, రొంపుల, పెదవలస తదితర ప్రాంతాల్లో గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న కాఫీతోటలను ఏపీఎఫ్‌డీసీకి అప్పగించేందుకు డీఎస్పీ అనిల్ చర్యలు తీసుకుంటున్నారన్నారు.

చెట్టుపై నుంచి పడి గిరిజనుడి మృతి

పాడేరు పట్టణం: వనుగుపల్లికి చెందిన పూజారి బాలయ్య (45) సోమవారం పనసచెట్టు ఎక్కి కొమ్మలను తొలగిస్తూ ప్రమాదవశాత్తూ కిందపడి గాయపడ్డాడు. కుటుంబసభ్యులు అతడ్ని పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు కేజీహెచ్‌కు తరలించాలని సూచించారు. మైదాన ప్రాంతానికి వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేదని, వైద్య సేవలు అందించాలని వారు కోరగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాలరాజు సూచించారు. పెదవలస గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో రూ.1.5 కోట్లతో నిర్మించిన అదనపు భవనాన్ని మంగళవారం జడ్పీటీసీ సభ్యురాలు నళినికృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సర్పంచి పార్వతమ్మ, మండల ప్రత్యేకాధికారి రాధాకృష్ణ, ఎంపీడీవో రవిరత్నకుమార్, ఎంపీటీసీ సభ్యురాలు భవాని పాల్గొన్నారు.



పెదవలసలో భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలరాజు, జడ్పీటీసీ సభ్యురాలు నళినికృష్ణ

గడుతూరు వెళ్లని 108 వాహనం

పురిటినొప్పులతో గర్భిణి పాట్లు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: నెలలు నిండిన గర్భిణి పురిటి నొప్పులతో బాధ పడుతుంటే ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు 108 సిబ్బంది గ్రామానికి చేరుకోలేమని చెప్పడం ఆలస్యంగా వెలుగుచూసింది. మండలంలోని గడుతూరు గ్రామానికి చెందిన చిన్నారి గర్భిణి. డిసెంబరు 29వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో ఆమెకు పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. 108 వాహనం కోసం చిన్నారి భర్త ఫోన్ చేయగా.. గడుతూరు గ్రామానికి రాలేమని సిబ్బంది సమాధానం చెప్పారని గ్రామానికి చెందిన జవ్వాది రామకృష్ణ మంగళవారం చెప్పారు. ప్రైవేటు వాహనంలో కంఠవరం వరకు తీసుకురావాలని సూచించారన్నారు. దీంతో అప్పటికప్పుడు సమీపంలో గ్రామంలో ఉన్న ప్రైవేటు వాహనాన్ని రూ.2500కు మాట్లాడుకుని గర్భిణిని పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువెళ్లామన్నారు. రహదారి బాగోలేదన్న సాకుతో 108 సిబ్బంది గ్రామాలకు రాకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. పాడేరు ఆసుపత్రిలో ప్రసవమైన తర్వాత తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం గ్రామం వరకు వచ్చిందని, 108 వాహనం రావడానికి ఇబ్బందేంటని ప్రశ్నించారు. దీనిపై ఐటీడీఏ పీవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ముమ్మరంగా స్టేడియం నిర్మాణం

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లిలో మినీ స్టేడియం నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. స్టేడియం నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరు కాగా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్టేడియాన్ని నిర్మిస్తున్నారు.



నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతం

జెన్‌కో ఉద్యోగి ఇంట్లో చోరీ

సీలేరు, న్యూస్‌టుడే: జెన్‌కో ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. నాలుగు తులాల బంగారం, రూ.10 వేల నగదును ఎత్తుకుపోయారు. జెన్‌కోలో జేపీఏగా పనిచేస్తున్న కిల్లో లక్ష్మయ్య సీలేరులో ఐదో క్రాస్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్వగ్రామమైన కాట్రగెడ్డకు కుటుంబ సభ్యులతో వెళ్లారు. సోమవారం సీలేరు చేరుకుని రాత్రి విధులకు వెళ్లారు. విధులు ముగించుకుని మంగళవారం ఉదయం ఇంటికి వచ్చారు. గేటుకు వేసిన తాళం తీసి లోపలకు వెళ్లగా.. ప్రధాన ద్వారం తలుపు తాళాలు తీసి కనిపించాయి. పడక గదిలోకి వెళ్లి చూడగా బీరువా తెరచి. . దుస్తులు, సామగ్రి చెల్లాచెదురుగా పడటం చూసి చోరీ జరిగిందని గమనించారు. బీరువాలో దాచిని నాలుగు తులాల బంగారం, రూ.10 వేల నగదు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం నుంచి వచ్చిన క్లూస్ టీం బృందం చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు.



దొంగలు పగులగొట్టిన బీరువా

మన్యాన్ని కమ్మేసిన పొగమంచు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లిలో నాలుగు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. అల్పపీడన ప్రభావంతో వాతావరణం మబ్బులతో నిండి ఉంది. దీంతో చలి తీవ్రతతోపాటు మంచు ప్రభావం తగ్గింది. మంగళవారం ఉదయం పొగమంచు దట్టంగా కురిసింది. దీంతో వాహనచోదకులు లైట్ల వెలుగులో రాకపోకలు సాగించారు. చింతపల్లిలో 6.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



చింతపల్లిలో దట్టంగా కురుస్తున్న పొగమంచు

మాడుగుల

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: 2 కంట్రీస్ సాయిలక్ష్మి: ఎంసీఏ, సాయి సిరిమార్క్స్: ఒక్క క్షణం
ఎల్‌కె.పూర్ణా: హలో
రవి టాకీస్ (కొత్తకోట): 2 కంట్రీస్
శ్రీ వెంకటేశ్వర (రావికమతం): ఎంసీఏ
కనకరత్నం (మాడుగుల): ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

చోడవరం: స్థానిక పుష్కల గ్యాస్ ఏజన్సీ నుంచి సిలెండర్లను బుధవారం చోడవరం, రాయపురాజుపేట, నరసాపురం, వెంకన్నపాలెం గ్రామాల వినియోగదారులకు పంపిణీ చేస్తారు. ఇతర సమాచారానికి నం. 245122లో ఫోన్ చేసి సంప్రదించగలరు.

ఎమ్మెల్యే రాజుకు కలెక్టరు పరామర్శ

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం శాసనసభ్యుడు కేఎస్‌ఎన్‌ఎస్ రాజును కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. కోటవీధిలో నివాసముంటున్న ఎమ్మెల్యే ఇంటికి కలెక్టరు వచ్చారు. రాజు తల్లి సావిత్రమ్మ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. కుటుంబ వివరాల అడిగి తెలుసుకున్నారు. జడ్పీ సీఈవో జయప్రకాశనారాయణ కూడా ఎమ్మెల్యేను పరామర్శించారు.

ఆదమరిచారు... ఆక్రమించేశారు!

రహదారి పక్కనున్న స్థలాలు కబ్జా

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి మండలంలో రహదారుల పక్కనున స్థలాలు, భూములు కబ్జాకు గురువుతన్నాయి. రోడ్డు పక్కన స్థలం కనిపిస్తే చాలు పాకలు వేసేస్తున్నారు. మరికొంత మంది అయితే ఏకంగా పక్కా భవనాలు నిర్మించేస్తున్నారు. దీనివల్ల రోడ్లు కుదించుకుపోతున్నాయి. వారు కబ్జా చేస్తే ఎవరు పట్టించుకోలేనప్పుడు... మనం పాక వేస్తే మనల్ని ఎవరంటారులే అనే దీమాతో ఈ ఆక్రమణల పర్వం యథేచ్ఛగా సాగిపోతోంది.



తెనుగుపూడి రోడ్డు పక్కనున్న స్థలంలో శాశ్వత నిర్మాణాలు

ఎటు చూసినా ఆక్రమణలే

మండలంలో ఏ రోడ్డు చూసినా ఎంతో కొంత ఆక్రమణలు కనిపిస్తాయి. ముఖ్యంగా కాశీపురం, తెనుగుపూడి, దేవరాపల్లి, కలిగొట్ల, ఎం.అలమండ, వేచలం గ్రామాల్లో రోడ్లకు ఆనుకుని ఉన్న స్థలాలు చాలా వరకు ఆక్రమణలకు గురయ్యాయి. దీని వల్ల విశాలంగా ఉండే రహదారులు ఇరుగ్గా మారిపోయాయి. ఎం.అలమండ, కలిగొట్లలో ఎదురెదురుగా వాహనాలొస్తే కనీసం తప్పుకుని వెళ్లడానికి కూడా అవకాశం లేని పరిస్థితి ఉంది. తెనుగుపూడి, కాశీపురం ప్రధాన కూడళ్లలో ఆక్రమణల పర్వం యథేచ్ఛగా సాగుతోంది. తెనుగుపూడిలో ఆక్రమణ గురించి అధికారులకు ఫిర్యాదు చేసినా వారు స్పందించక పోవడంతో ఇటీవల ఈ ఆక్రమణల విషయాన్ని మండల సమావేశంలో తెనుగుపూడి ఎంపీటీసీ సభ్యుడు పెంటకోట అప్పలనాయుడు ప్రస్తావనకు తీసుకొచ్చారు. వాకపల్లి చెరువు దాటిన తరువాత తారురోడ్డు వరకు ఇద్దరు రైతులు దున్నేసి సరుగుడు, టేకు తోటలు వేసినా ఆర్ అండ్ బి అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదు. అధికారులు ఇదే రీతిలో ఆక్రమణలపై మెతక వైఖరి అవలంబిస్తే, రోడ్డున్నీ కొద్ది రోజులకు మరీ ఇరుకుగా తయారయ్యే ప్రమాదం ఉంది.

దర్యాప్తు చేస్తున్నాం



మండలంలో ఆర్ అండ్ బీ స్థలాల అక్రమణలు మా దృష్టికి వచ్చాయి. వాటి గురించి కొంత వరకు దర్యాప్తు చేశాం. సర్వే చేయాలని మండల సర్వేయర్‌కు దరఖాస్తు చేశాం. ఈ లోగా కొంత మంది ఆక్రమణదారులపై గతంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. రోడ్లు వేసినపుడు అవసరమైన భూముల్ని మా శాఖ స్వాధీనం చేసుకుంది. వాటిని ఆక్రమిస్తే చట్ట రీత్యా నేరమవుతుంది. అటువంటి వారిని గుర్తించి మరో సారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం.

–వెంకటేశ్వరరావు, ఏఈఈ, ఆర్ అండ్ బి దేవరాపల్లి మండలం

రాయి జారిందా... కాలు విరగడం ఖాయం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లిలోని ఆంధ్ర వీధికి వెళ్లే మార్గంలో కాలువపై వేసిన పలకల్లో ఒక పలక ముందు విరిగిపోయి రంధ్రం పడింది. ఆ రంధ్రం ప్రమాదకరంగా మారడంతో మూసేయడానికి దానిపై రాళ్లు పెట్టారు. చీకట్లో రాయిని గమనించక చాలా మంది రాయిని తన్నుకుని పడిపోయారు. మరికొంతమంది విరిగిన పలకపై కాలు వేయడంతో ఆ కాలు రాయికి విరిగిన పలక సందులో నుంచి కాలువలోకి కూరుకుపోవడంతో చాలామంది గాయపడ్డారు. ఇదే పరిస్థితి కుమ్మరి వీధికి వెళ్లే మార్గంలో కూడా ఉంది. దేవరాపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గం వెంటనే స్పందించి మురుగు కాలువలపై విరిగి పోయిన పలకల స్థానంలో కొత్త పలకలు వేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని దేవరాపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

దర్పణం



కాలువపై పలకలు విరిగి పడిన రంధ్రంపై పేర్చిన రాళ్లు

అంధకారంలో మామిడిపల్లి



కాలిపోయిన వీధి దీపం

మామిడిపల్లి (దేవరాపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మామిడిపల్లిలో రెండు రోజుల క్రితం విద్యుత్తు తీగెలు కలిసి పోవడంతో హైఓల్టేజీ వచ్చి వీధి దీపాలు కాలిపోయాయి. దీంతో మూడు రోజుల నుంచి గ్రామంలో వీధి దీపాలు లేక గ్రామంలో అంధకారం అలముకుంది. సుమారు రూ.60 వేల విలువ చేసే ఎల్‌ఈడీ వీధి దీపాలు కాలిపోయాయని సర్పంచి పోతల వెంకట సత్యవతి తెలిపారు. తమ గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి మీదనున్న విద్యుత్తు లైనులో గాలి వేస్తే తీగలు కలిసి మంటలు వస్తున్నాయని, వాటిని సరిచేయాలని ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్తు శాఖ సిబ్బంది పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. వారి నిర్లక్ష్యం వల్లే వీధి దీపాలు కాలిపోయాయని, సకాలంలో వారు స్పందించి వైర్లు సరిచేసి ఉంటే ఈ నష్టం జరిగి ఉండేది కాదని సర్పంచి తెలిపారు.

చురుగ్గా సత్యవరం రహదారి విస్తరణ పనులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సత్యవరం - ఒమ్మలి గ్రామాలను కలిపే లింక్ రోడ్డు మట్టిరోడ్డు కావడంతో పెద్ద గోతులు ఏర్పడి ఎమాత్రం వర్షం వచ్చిన రైతులు ప్రయాణికులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడేవారు. ఎట్టకేలకు పంచాయతీరాజ్ శాఖ సుమారు రూ. 85 లక్షలు మంజూరు చేయడంతో తారురోడ్డుకు రోడ్డు విస్తరణ పనులు, మదుములు, శ్లాబ్ కల్వర్ట్‌లు నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. మరో రెండు నెలల్లో పనులు పూర్తికావొచ్చని అధికారులు అంచానా వేస్తున్నారు.



పొక్లెయిన్‌తో జరుగుతున్న పనులు

తాగునీటి ట్యాంకుపై అమరిన మూత



నాడు: మూతలేని తాగునీటి ట్యాంకు నేడు: ట్యాంకు పైన వేసిన మూత

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయానికి తాగునీటితో పాటు ఇతర అవసరాల కోసం భవనంపైన అమర్చిన తాగునీటి ట్యాంకుకి పైకప్పు లేకపోవడంతో ఆ ట్యాంకులో చెత్తా చెదారం పడి నీరు కలుషితమవుతన్న వైనంపై 'ఈనాడు'లో గత ఏడాది నవంబరు 21న కథనం ప్రచురితమైంది. దీనిపై మండల అభివృద్ధి అధికారి డి.చంద్రశేఖర్ స్పందించారు. ఆ ట్యాంకుని పరిశీలించారు. తన సిబ్బంది చేత ట్యాంకు పైకప్పు తెప్పించారు. దానిపై మూతవేసి ట్యాంకు నీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు.

స్పందనకు వందనం

నాబార్డు సేవలు సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే ముత్యాలనాయుడు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాలకు నాబార్డు అందించే విస్తృత సేవలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని శంకరం పంచాయతీ పరిధి రామచంద్రాపురంలో నాబార్డు నిధులతో పశువుల షెడ్ల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామల్లో ఉన్న గిరిజనులు ఆర్థికంగా స్థిరపడానికి నాబార్డు ఎన్నో సేవలు అందిస్తోందన్నారు. నాబార్డు నిధులతో మాతోట వంటి కార్యక్రమం వల్ల గిరిజనలు ఆర్థికంగా స్థిరపడారన్నారు. అనంతరం నాబార్డు ఏజీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ నాబార్డు నిధులతో గిరిజనులకు సంక్షేమ పథకాలు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేత గొల్లవిల్లి సంజీవరావు, గిరిజన సంఘ నాయకులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్యాలనాయుడు

వాలాబు వాసుల కష్టాలు తీరినట్లే

రూ.కోటి 82 లక్షలతో తారురోడ్డు పూర్తి

వాలాబు (దేవరాపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీకి ఎన్నాళ్ల నుంచో అసంపూర్తిగా నిలిచిపోయిన తారురోడ్డు నిర్మాణం ఎట్టకేలకు పూర్తయ్యింది. దేవరాపల్లి నుంచి మధ్య వాలాబు వరకు రాష్ట్ర విభజనకు ముందు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్డు నిర్మించగా నిధులు చాలక పోవడంతో 2.70 కిలోమీటర్ల రోడ్డు అర్ధంతరంగా మిగిలిపోయింది. దీంతో ఈ రోడ్డు పూర్తిచేయడానికి అధికారులు ప్రతిపాదనలు పంపించారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం మిగిలిపోయిన రోడ్డుని పూర్తి చెయ్యడానికి రూ. కోటి 82 లక్షలు మంజూరు చేసింది. ఆ నిధులతో ప్రారంభమైన ఈ రోడ్డు ఇటీవల పూర్తయ్యింది. ఈ రోడ్డు పూర్తవక పోవడంతో కేవలం 2.70 కిలోమీటర్ల ప్రయాణం ప్రయాణీకుల పాలిట నరకాన్ని తలపిస్తోంది. ఈ రోడ్డు నిర్మాణంతో వారి కష్టాలకు తెరదించినట్లయ్యింది. కాగా ఈ రోడ్డు కన్నా ముందు దేవరాపల్లి నుంచి మధ్యవాలాబు వరకు నిర్మించిన రోడ్డు అక్కడ, అక్కడ దెబ్బతింది. ఈ రోడ్డు మరమ్మతులు చేయిస్తే ప్రజలకు ఇంకా ప్రయోజనం ఉంటుంది.



మధ్య వాలాబు నుంచి కొస వాలాబు వరకు నిర్మించిన తారు రోడ్డు

మాడుగుల

గౌరీ పార్వతికి పౌర్ణమి పూజలు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక స్వయంభూ గౌరీశ్వరుని దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా గౌరీ పార్వతికి పంచామృతాలతో మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమార్చన నిర్వహించి వెండి చీరతో మకర తోరణం అలంకరించారు. మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు.

ప్రజలకు జవాబుదారీగా జన్మభూమి మా ఊరు



డి.అగ్రహారంలో మాట్లాడుతున్న రవిప్రకాశ్

డి.అగ్రహారం (కె.కోటపాడు), న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన అధికారులంతా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని జన్మభూమి కార్యక్రమం మాడుగుల నియోజకవర్గం పరిశీలకుడు, జీసీసీ ఎండీ రవిప్రకాష్ అన్నారు. మండలంలోని డి.అగ్రహారం, కొరువాడ గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీవో సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని ఉద్దేశించి రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రజలకు అధికారులు సేవలకుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డీవీ రమణమూర్తి, సర్పంచి లెక్కల పైడితల్లమ్మ, చీపురుపల్లి అచ్చిబాబు, ఎంపీటీసీ సభ్యులు కె.లక్ష్మి, అల్లునాయుడుబాబు, చీపురుపల్లి రామారావు, లెక్కల రాముతో పాటు మండల స్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలతో సక్రమ పాలన అందిస్తున్నది తెలుగుదేశ ప్రభుత్వమే

చౌడువాడ, పైడమ్మపేట (కె.కోటపాడు), న్యూస్‌టుడే: ప్రజలకు సక్రమ పాలన అందిస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. జన్మభూమి కార్యక్రమాలు మంగళవారం చౌడువాడ, పైడమ్మపేట గ్రామాల్లో తహసీల్దార్ బీవీ రాణి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా చౌడువాడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గవిరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని పనులను తెలుగుదేశ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. అనతరం కార్డులను, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోవింధరాజులు, ఎంపీపీ సబ్బవరపు పుష్పావతి, సర్పంచి బోయిదాపు జగదీశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు రాజేష్, దాడి లక్ష్మికాంతం, దాడి ఎరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు. పైడమ్మ పేటలో సర్పంచి రొంగలి సుగున జ్యోతి సమక్షంలో జరిగిన ఇదే కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఇక్కడ మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు రొంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ప్రత్యేక అధికారిణి శైలజ

సమస్యలు పరిష్కరించరూ...

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. మండలంలోని తాడిపర్తి, శంకరం గ్రామాల్లో ఎంపీడీఓ, ఎం.కోడూరు, డి.గొట్టివాడ తహసీల్దార్ల బృందాలు ఆయా పంచాయతీలో గ్రామసభలు నిర్వహించాయి. పాడేరు నుంచి కోడూరు మీదుగా వెళ్లే బస్సులు వేగంగా వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్‌ఆండ్‌బీ అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు వేయాలని కోరారు. మండల ప్రత్యేక అధికారిణి శైలజ మాట్లాడుతూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, సర్పంచి సరేష్, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి రామారావు, కార్యదర్శి నందారపు సన్యాసిరావు, మండల ఉపాధ్యక్షుడు పిరుమళ్ల వెంకటరావు, ఎస్సై ధనుంజయ్ పాల్గొన్నారు.

చీడికాడ, న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని తెదేపా నియోజవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. చీడికాడ మండలంలో ఎంపీడీవో బృందం జి.కొత్తపల్లి, పెదగోగాడ, తహసీల్దార్ బృందం చుక్కపల్లి, చెట్టుపల్లి జన్మభూమి గ్రామసభలు నిర్వహించాయి. జి.కొత్తపల్లి, పెదగోగాడ గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరిని గుర్తించి అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. కొన్ని గ్రామాల్లో ఎంపీపీ కుచ్చు కళావతి అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు అందజేశారు. ఈ సభలలో ఎంపీడీఓ గ్లాడ్స్, తహసీల్దార్ భాగ్యవతి, జి.కొత్తపల్లి, పెదగోగాడ, చెట్టుపల్లి, చుక్కపల్లి సర్పంచులు కె.అచ్చియమ్మ, ఆర్.జయమ్మ, చిన్నంనాయడు, మజ్జి అమ్మలు, ఎంపీటీసీ సభ్యులు కె.అప్పలనాయుడు, అబద్ధం, మండల స్థాయి అదికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామానాయుడు

ప్రజల సుఖశాంతులే ముఖ్యమంత్రి ధ్యేయం

కాశీపురం, చిననందిపల్లి, నాగయ్యపేట (దేవరాపల్లి), న్యూస్‌టుడే: తెలుగు ప్రజల సుఖశాంతులతో ఉండటమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మండలాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు అన్నారు. కష్టాలను సైతం ఇష్టంగా మార్చుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఆయన పనిచేస్తున్నారన్నారు. మండలంలోని కాశీపురం, చిననందిపల్లి, నాగయ్యపేట పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. తొలి రోజు జరిగిన ఈ సభలు ఉత్సాహంగా మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు జెడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో మూడున్నరేళ్ల తెదేపా పాలనలో గతంలో ఇచ్చిన హామీల్లో దాదాపుగా అన్ని నెరవేర్చిన ఘనత చంద్రబాబునాయుడిదే అన్నారు. తొలిరోజు కాశీపురం, చిననందిపల్లి, నాగయ్యపేట గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, ఉపాధి హామీ కార్డులను ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలితో పాటు మండల ప్రత్యేక అధికారి జి. మహలక్ష్మి అందజేశారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. చంద్రన్న బీమా కార్డులు సహా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశారు. మూడు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలతో పాటు పశు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. జన్మభూమి కార్యక్రమ ఉద్యేశాన్ని, ప్రాధాన్యతా అంశాలను ఎంపీడీఓ డి. చంద్రశేఖర్, తహసీల్దారు వై.ఎస్.నాగరాజు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిననందిపల్లి, నాగయ్యపేట సర్పంచ్‌లు పూడి సత్యారావు, జామి మహలక్ష్మి, కాశీపురం ఎంపీటీసీ సభ్యురాలు ఆదిరెడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారుడికి నూతనంగా మంజూరైన రేషన్‌కార్డుని అందజేస్తున్న ఎంపీపీ భాస్కరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి తదితరులు

నేడు మూడు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మూడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మన ఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ డి. చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు రైవాడ పంచాయతీలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అదే రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తామరబ్బ పంచాయతీలోనూ, మధ్యాహ్నం నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు చింతలపూడిలోనూ జన్మభూమి-మన ఊరు కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారి జి.మహలక్ష్మి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.

కె.కోటపాడు మండలంలో...

డి.అగ్రహారం, (కె.కోటపాడు) న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు బుధవారం లంకవానిపాలెం, పింద్రంగి, రొంగలినాయుడుపాలెం, గొండుపాలెం, గ్రామాల్లో జరుగుతాయని ఎంపీడీవో సుబ్బలక్ష్మి తెలిపారు.

మృతుని కుటుంబానికి సాయం

గుల్లిపల్లి, (కె.కోటపాడు) న్యూస్‌టుడే: గుల్లిపల్లిలో బస్సు ఢీకొని మృతి చెందిన విద్యార్థి విసిదీప్ తల్లిదండ్రులను నియోజకవర్గ ఇన్‌ఛార్జి తెదేపా ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు పరామర్శించారు. మంగళవారం గుల్లిపల్లి వెళ్లి మృతుని తల్లిదండ్రులు శ్రీనివాస్, రేవతిలకు రూ.అయిదు వేలు సాయంగా అందజేశారు. ఈయన వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు రొంగలి మహేష్, సర్పంచి వేచలపు మల్లికాదేవి తదితరులు వున్నారు.

జీఎస్‌ట్రస్టు తరఫున....

గుల్లిపల్లి (కె.కోటపాడు), న్యూస్‌టుడే: బడి బస్సు ఢీ కొన్న ప్రమాదంలో మృతిచెందిన విసిదీప్ తల్లిదండ్రులను జీఎస్ఎన్ ట్రస్టు ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు మంగళవారం పరామర్శించారు. మృతుని తండ్రి చుక్క శ్రీనివాస్‌కు రూ. అయిదు వేల సాయం అందజేశారు. ఈయన వెంట గొండుపాలెం మాజీ సర్పంచి బండారు రాముస్వామిపాత్రుడు, గేదెల జగన్నాథం, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. సుమారు రెండు తులాల పావు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి మూడో పట్టణ నేర విభాగ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.కోటపాడు మండలానికి చెందిన పల్లా పాలవెల్లి ఈనెల 25న చినవాల్తేరు ఓ ఇంటికి దాహం వేస్తోందంటూ మంచినీటి కోసం వెళ్లాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై దౌర్జన్యం చేసి ఆమె మెడలోని నల్లపూసలు, పుస్తెల్ని తెంపుకొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ ఎ.హరికృష్ణ కేసు నమోదు చేసి వేలి ముద్రలు సేకరించారు. మంగళవారం ఆశీల్‌మెట్ట వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించడంతో అసలు విషయం బయటపడింది. చోరీచేసిన బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడ్ని అరెస్టు చేశారు.

ఆన్‌లైన్ ద్వారా సెల్ నెంబర్లు సేకరించి..

పాలవెల్లి ఆన్‌లైన్ ద్వారా సెల్ నెంబర్లు సేకరిస్తాడు. ఫోన్ చేసి ఫైనాన్సు ఇస్తానని పరిచయమవుతాడు.. పరిచయం పెంచుకున్న తరువాత ఇంటికి వెళ్లి చోరీలకు పాల్పడుతుంటాడని పోలీసులు తెలిపారు. ఒంటరిగా ఉన్న మహిళల్ని టార్గెట్ చేస్తాడని, ఈ సమయంలో అవసరమైతే దాడిచేసి చోరీలకు పాల్పడతాడని పేర్కొన్నారు.



సిరిజాం రోడ్డులో మొక్కలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్షణ గూళ్లు

మొక్కలకు గూడు.. సంరక్షణకు మేలు

ఎన్ని మొక్కలు నాటామన్నది కాదు.. నాటినవి ఎలా సంరక్షించామన్నదే ముఖ్యం. సిరిజాం-చీడికాడ రోడ్డులో ఇరువైపులా అటవీశాఖ నాటిన మొక్కలకు ప్రత్యేకంగా గూళ్లను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మొక్కలు కూడా ఏపుగా పెరుగుతున్నాయి. మరో వైపు మొక్కలకు సంరక్షణగా పెట్టిన గుళ్లు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి.

– న్యూస్‌టుడే, చీడికాడ

నర్సీపట్నం

సదరం శిబిరం వాయిదా

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన సదరం శిబిరాన్ని వాయిదా వేసినట్టు మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నర్సీపట్నం నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఈ శిబిరాన్ని వాయిదా వేస్తున్నట్టు వివరించారు. శిబిరం ఎప్పుడు నిర్వహించేదీ త్వరలోనే ప్రకటిస్తామని వివరించారు.

లక్ష్యం దిశగా గానుగాట

పాయకరావుపేట : తాండవ చక్కెర కర్మాగారం గానుగాట లక్ష్యం దిశగా సాగుతున్నట్లు ఎం.డి. వి.సన్యాసినాయుడు తెలిపారు. ఇప్పటివరకు 41,200 టన్నుల చెరకు క్రషింగు చశామని, 8.45 రికవరీ సాధించామన్నారు. గానుగాటతో 32,620 క్వింటాళ్ల బస్తాల పంచదార ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు సకాలంలోనే చెల్లింపులు చేపడతామని చెప్పారు. చెరకు సరఫరాకు ఆటంకాలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

మళ్లీ కలకలం

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ముని్సపాలిటీలోని ప్రధాన రహదారి అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ప్రధాన రోడ్లకు ఇరువైపులా దుకాణాలు ఉన్న వర్తకుల్లో కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా ఈ అంశం పూర్తిగా తెరమరుగైంది.

తెరపైకి ప్రధాన రహదారి విస్తరణ

చర్చనీయాంశంగా మారిన మంత్రి ప్రకటన



రద్దీగా ఉన్న ప్రధాన రహదారి

ఇటీవల ఈ ప్రధాన రహదారి పునఃనిర్మాణ పనులు పూర్తి చేసిన నేపథ్యంలో ఇక ఇక్కడ వీటి విస్తరణ ఉండదని అందరూ భావించారు. ఈ విస్తరణను దృష్టిలో పెట్టుకొని రోడ్డుకు ఇరువైపులా ఇన్నాళ్లూ ఏ నిర్మాణ పనులు చేపట్టని వారు కొందరు ఇటీవల మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ దశలో మంత్రి కొత్త సంవత్సరం సందర్భంగా ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టి తీరుతామని ప్రకటించారు. దీంతో గత కొన్ని రోజులుగా ఈ పనులు ఉండవని ధీమాలో ఉన్న వారంతా తిరిగి అయోమయానికి గురవుతున్నారు.



నర్సీపట్నం ప్రధాన రహదారి

ఏళ్ల తరబడి ఇక్కడి రోడ్డు విస్తరణ ప్రతిపాదన నలుగుతోంది. పెరిగిన జనాభాకు తోడు వాహనాల సంఖ్య రోజురోజుకూ అధికమవుతున్న మేరకు ఇక్కడ ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ సమస్య నిత్యకృత్యమవుతోంది. దీంతో ప్రధాన రోడ్ల విస్తరణకు నోచుకోని కారణంగా ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం చోటుచేసుకుంటోందనని అందరిలోనూ ఆందోళనలు వ్యక్తమవుతోంది. ట్రాఫిక్ సమస్యపై తీవ్రంగా స్పందించిన మంత్రి అయ్యన్న గతంలోనే రోడ్ల విస్తరణకు నిర్వహించిన సర్వే నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ పనులకు రూ.160 కోట్లు అవసరమని అంచనాలు రూపొందించారు. దీనికి ఆర్థికశాఖ ఆమోదం తెలిపిందంటూ మంత్రి ప్రకటనతో అందరిలో ఉత్కంఠ రేపింది.

విస్తరణ పనులు తప్పేటట్టు లేవు

మంత్రి అయ్యన్న ప్రాత్రుడు ప్రకటనతో ఇక ఈ రోడ్డు విస్తరణ పనులు తప్పవని అందరూ నిర్ధారణకు వస్తున్నారు. గతంలోనే మంత్రి దీనికి సంబంధించిన ముందస్తు పనులన్నింటినీ పూర్తి చేశారు. 120 అడుగులు లేదా 100 అడుగుల్లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాల్సి వస్తే చెల్లించాల్సిన నష్టపరిహారం, నిర్మాణ పనులకు ఎంత సొమ్ము అవసరం తదితర అన్నింటిపై గతంలోనే సమగ్ర నివేదిక సిద్ధమైంది. దీనికి అయ్యే బడ్జెట్ రూ.160 కోట్లలో తొలి విడతగా రూ.60 కోట్లు మంజూరు కానున్నదని మంత్రి ప్రకటించారు. ఎన్నికలకు ముందే విస్తరణ పనులు చేపడతామని కూడా ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రస్థాయి పరుగుపందెం పోటీలకు మాకవరపాలెం విద్యార్థులు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు రాష్ట్రస్థాయి పరుగుపందెం పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు డి.ఎస్.ఎన్.రాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతేడాది డిసెంబరు 28న విశాఖ పోర్టు స్టేడియంలో నిర్వహించిన అయిదు జిల్లాల పరుగు పందెంలో జూనియర్స్ విభాగంలో సి.హెచ్.నందిని, జి.సాయినందిని ఎంపిక కాగా, సీనియర్ విభాగంలో ఆర్.సౌమ్య విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు ఫిబ్రవరి 9, 10 తేదీలలో గుంటూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూరిబాబు, సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పేదలకు దుప్పట్ల పంపిణీ

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెం బీసీ కాలనీ క్రీస్తు సంఘం చర్చి నిర్వాహకులు కె.మనష్షే సోమవారం రాత్రి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురికి భోజనాలు అందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మర్రిపాలెం (నాతవరం), న్యూస్‌టుడే: మండలంలోని మర్రిపాలెం పంచాయతీ ఎల్లవరం గ్రామానికి చెందిన యువకుడు మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడినట్టు ఎస్.ఐ అశోక్ తెలిపారు. చీడిపల్లి ఇంటి పేరు గల రెండు కుటుంబాలకు చెందిన రామకృష్ణ, స్వామి కూలీ పని ముగించుకుని ఇంటికి చేరారన్నారు. భోజనం చేసిన అనంతరం యర్రవరంలోని బంధువులు ఇంటికి ద్విచక్రవాహనంపై బయల్దేరి మర్రిపాలెంలో విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి పడిపోయారని చెప్పారు. ఈప్రమాదంలో బైక్ నడుపుతున్న రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు స్వామి తీవ్రంగా గాయపడ్డాడన్నారు. ఇతనిని నర్సీపట్నం ప్రాంతీయాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

క్రీడల్లో పి.ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: డి.అగ్రహారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల కొరుప్రోలు ఉన్నత పాఠశాలలో జరిగిన జోనల్ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు కొండలరావు తెలిపారు. అండర్-17 బాలికల 100 మీటర్ల విభాగంలో బి.జయశ్రీ ప్రథమ స్థానం, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్‌లో పాఠశాల జట్లు ద్వితీయ స్థానం, అండర్-17 వి.రాజేష్ 200 మీటర్ల పరుగు, హైజంప్, డిస్కస్‌త్రోలో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు కె.శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

నర్సీపట్నంలో రవాణాశాఖకు సొంత స్థలం

నర్సీపట్నం : నర్సీపట్నంలోని మోటారు వాహనాల తనిఖీ అధికారి (ఎంవీఐ) కార్యాలయానికి ఎట్టకేలకు సొంత స్థలం సమకూరుతోంది. ఇక్కడికి సమీపంలోని జోగునాథునిపాలెంలోని కొండదిగువ భాగంలో కొంత స్థలాన్ని ఈ కార్యాలయానికి కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. మంగళవారం అనకాపల్లి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఖాన్ ఈ స్థలాన్ని పరిశీలించారు. దీనికి సంబంధించి ఎంవీఐ దనిమిరెడ్డి సంజీవరావు ఆయనకు వివరించారు. ఈ స్థలాన్ని గతంలోనే ప్రతిపాదించారు. నర్సీపట్నంలోని ఈ శాఖకు సొంత స్థలం లేక ఏళ్ల తరబడి అద్దె భవనాలకు రూ.లక్షల్లో ధారపోస్తున్నారు. జోగినాథునిపాలెంలోని స్థలాన్ని కేటాయించేందుకు మంత్రి కూడా సుముఖంగా ఉన్న కారణంగా రవాణా శాఖ అధికారులు దీనిని అభివృద్ధి చేసే అంశంపై దృష్టి కేంద్రీకరించారు.



ఖాన్‌కు స్థలంపై వివరిస్తున్న సంజీవరావు

నీటి సరఫరాకు అంతరాయం



పైపుల మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

నర్సీపట్నం : మున్సిపాలిటీలోని కాలం చెల్లిన తాగునీటి పథకం వల్ల ఎప్పుడు ఎక్కడ సరఫరా ఆగిపోతోందో తెలియని పరిస్థితి నెలకొంది. మంగళవారం రెండు చోట్ల తాగునీటి పైపులకులీకులు ఏర్పడి నీటి సరఫరాకు విఘాతం ఏర్పడింది. ఇక్కడ భూమిలోని పైపుల మధ్య లీకుతో నీరు వృథాగా పోతుండగా ఆ పక్కనే ఎయిర్‌వాల్వ్ పగిలి నీరు చిమ్ముతోంది. నీటి సరఫరా సిబ్బంది వీటి మరమ్మతుల పనులు చేపట్టారు.

పాడి రైతుల అభివృద్ధే ధ్యేయం

తామరం (మాకవరపాలెం) : పాడి రైతుల కుటుంబాల అభివృద్ధికి విశాఖ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందని డైయిరీ డైరెక్టర్ ఎస్.సూర్యనారాయణ అన్నారు. మంగళవారం తామరం పాల కేంద్రం వద్ద పాడి రైతులకు సంక్రాంతి బోనస్‌ను అందించారు. నర్సీపట్నం నియోజకవర్గం పరిధిలో పాడి రైతులకు రూ.4కోట్లు పండగ కానుకగా అందిస్తున్నామన్నారు. తామరం కేంద్రం పరిధిలో సుమారు వంద మంది రైతులకు సంక్రాంతి కానుక బహుమతిగా రూ.1.75 లక్షలు, సుఖీభవ కార్డులు ఉన్న 75 మందికి దాణా గిన్నెలు అందించారు. కార్యక్రమంలో సర్పంచి గొంతిన చెల్లారత్నం, నాయకులు కె.కనకరత్నం, జి.హరిబాబు, కె.నూకినాయుడు, అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అమ్మపేట(కృష్ణదేవిపేట) : అమ్మపేటలో విశాఖ డైయిరీ ఆధ్వర్యంలో పాల రైతులకు సంక్రాంతి బోనస్‌ను మంగళవారం డైయిరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి పంపిణీ చేశారు. ఈ గ్రామంలో 45 మంది రైతులకు రూ.68వేలు బోనస్, మరో 35 మంది రైతులకు దాణా గిన్నెలు అందించారు. పెదబొడ్డేపల్లి మేనేజర్ సత్యనారాయణ, అమ్మపేట సొసైటీ అధ్యక్షులు గొర్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహకాలు : కొత్తమల్లంపేటలో జెర్సి పాల సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం రగ్గులు పంపిణీ చేశారు. రైతులను పాడి పరిశ్రమపై పోత్సహించడంలో భాగంగానే ఈ పోత్సహకాలు అందించినట్లు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శెట్టి అప్పలనాయుడు, శింగంపల్లి వరహాలబాబు, రైతులు బొడ్డు ఎర్రినాయుడు, శింగంపల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.



మహిళా రైతులకు చెక్కులు అందిస్తున్న సూర్యనారాయణ తదితరులు

నర్సీపట్నం

నేడు జన్మభూమి సభలు ఎక్కడంటే..

మాకవరపాలెం గ్రామీణం, కృష్ణదేవిపేట: మాకవరపాలెం మండలంలో బుధవారం మూడు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి బి.వి.శ్రీనివాసకుమార్ తెలిపారు. బయ్యావరం, జమీందాగి గంగవరం, తాడపాల గ్రామాల్లో ఈసభలను నిర్వహిస్తామన్నారు. గొలుగొండ మండలం అమ్మపేటలో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని సర్పంచి గొర్లి ఉమాదేవి తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు గ్రామసభలు మంగళవారం సందడిగా మొదలయాయి. నర్సీపట్నం ఒకటో వార్డులో పురపాలిక ఛైర్‌పర్సన్ చింతకాయల అనిత ఈ సభలను ప్రారంభించారు. విద్యార్థినిలు నృతంతో ఆకట్టుకున్నారు. ఛైర్‌పర్సన్ అనిత గడిచిన మూడున్నరేళ్లలో సాధించిన అభివృద్ధిని, రానున్న కాలంలో జరగనున్న అభివృద్ధి ప్రణాళికను వివరించారు. కమిషనర్ జంపా సురేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం వివరించి ప్రజలు సహకరించాలని కోరారు. సభకు కౌన్సిలర్ మాకిరెడ్డి విజయకుమారి అధ్యక్షత వహించారు. సాయంత్రం రెండోవార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఛైర్‌పర్సన్‌తో పాటు వార్డు నాయకుడు లాలం మురళీ, కౌన్సిలర్ లాలం వరహాలమ్మ పాల్గొన్నారు. మూడోవార్డులో జరిగిన సభలో వైస్‌ఛైర్మన్ సన్యాసిపాత్రుడు హాజరై గర్భిణులకు పసుపు కుంకుమ అందజేశారు. వార్డు కౌన్సిలర్ మామిడి అరుణకుమారి పాల్గొన్నారు. పురపాలిక డీఈఈ కామేశ్వరరావు సభను నిర్వహించారు. నాలుగోవార్డులో నిర్వహించిన కార్యక్రమంలో సన్యాసిపాత్రుడు పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్ గొలుసు సుమజ, కో-ఆప్షన్ వార్డు కౌన్సిలర్ దాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం మండలంలో...

అమలాపురంలో మండలాధ్యక్షురాలు సుకల రమణమ్మ 48 డ్వాక్రా సంఘాలకు వడ్డీ రాయితీ కింద రూ. 25 లక్షలు నగదు మంజూరు పత్రాలను అందజేశారు. 105మంది పిల్లలకు ఉపకార వేతనాలుగా రూ.1.26లక్షలు అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. సభకు ఉప సర్పంచి వరహాలమ్మ అధ్యక్షత వహించారు. ప్రత్యేకాధికారి సీహెచ్.మహలక్ష్మి, ఎం.పి.డి.ఓ. జయ మాధవి, తహసీల్దార్ వి.వి.రమణ, మండల తెదేపా అధ్యక్షుడు లాలం శ్రీరంగస్వామి పాల్గొన్నారు.

శెట్టిపాలెం (మాకవరపాలెం), మాకవరపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామ సభలను ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ ప్రారంభించారు. శెట్టిపాలెంలో తహసీల్దార్ తారకేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు అల్లు రామునాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ ఎస్.సూర్యనారాయణ సర్పంచి గొర్లి నాగమణి, ఉప సర్పంచి రెడ్డి రమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రుత్తల సన్నిప్రసాద్, మండల జన్మభూమి కమిటీ సభ్యులు రుత్తల జోగిపాత్రుడు, దుంగల రమణ తదితరులు పాల్గొన్నారు. గంగవరంలో సర్పంచి సబ్బవరపు సత్యవరలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను కల్పిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషిచేస్తున్నా ఆయన ఫొటో లేకపోక పోవడం దారుణమని, ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లను జన్మభూమి కమిటీలకు అనుకూల మైన వారికి మాత్రమే మంజూరు చేయడాన్ని భాజపా నాయకులు ఎర్రినాయుడు, వైకాపా నాయకులు అప్పలనాయుడు అధికారులను ప్రశ్నించారు. పెద్దిపాలెంలో సర్పంచి పైల సత్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వబ్బలరెడ్డి వెంకటరమణ, మండల ప్రత్యేకాధికారి బి.వి.శ్రీనివాసకుమార్, ఎంపీడీఓ ఎం.ఉదయశ్రీ, ఏటికొప్పాక చక్కెర కర్మాగార డైరెక్టర్ బోలెం సన్నిబాబు పాల్గొన్నారు.


నర్సీపట్నంలో ప్రభుత్వ పథకాల పత్రం అందజేస్తున్న ఛైర్‌పర్సన్ అనిత, సన్యాసిపాత్రుడు

పండగ వాతావరణంలో ..

నాతవరం, న్యూస్‌టుడే: వల్సంపేట, మర్రిపాలెం, ములగపూడి, యర్రవరం గ్రామాల్లో పండగ వాతావరణంలో జన్మభూమి సభలు జరిగాయి. ఒక బృందంలో ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో యాదగిరేశ్వరావు వల్సంపేట, మర్రిపాలెంలో గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచి ఎస్.సత్యవతి, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మిడతాన వరప్రసాదు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. మర్రిపాలెంలో సర్పంచి నందిపల్లి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై సమావేశంలో వివరించారు.

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మండల పరిషత్తు అధ్యక్షులు సుర్ల లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. పాత కృష్ణదేవిపేట, నాగాపురం, ఏ.ఎల్.పురం గ్రామాల్లో జరిగింది. జిల్లాల్లో అన్ని గ్రామాల్లో రహదారులు, తాగు, సాగు, గృహనిర్మాణాలకు మంత్రి అయ్యన్నపాత్రుడు కృషే కారణమన్నారు. పాత కృష్ణదేవిపేటలో పెదబొడ్డేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఏ.ఎల్.పురంలో జడ్పీటీసీ సభ్యుడు తారకవేణుగోపాల్ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించారు. ఈ మూడు పంచాయతీల్లో జరిగిన కార్యక్రమానికి సర్పంచులు కొలగాని రామారావు, లగుడు పద్మ, ఎంపీడీఓ సువర్ణ రాజు, తహసీల్దార్ అంబేడ్కర్ పాల్గొన్నారు.


వల్సంపేట అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం నిర్వహిస్తున్న అధికారులు



చంద్రన్న బీమాతో పేద కుటుంబాల్లో వెలుగులు

చోద్యం(గొలుగొండ): పేద కుంటాంబాలను ఆదుకునేందుకు చేపట్టిన చంద్రన్న బీమా పథకంతో వారి జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నాయని సర్పంచి కె.లక్ష్మి, ఉపసర్పంచి ప్రభాకరరావు పేర్కొన్నారు. ఎస్సీ కాలనీకు చెందిన చేతకాని నూకాలమ్మ నాలుగు రోజుల క్రితం మృతి చెందగా ఈమె భర్త వెంకటేష్‌కు తొలుత రూ. 5వేలు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు డి.శేషు పాల్గొన్నారు.


బీమా చెక్కును అందస్తున్న ఉపసర్పంచి ప్రభాకరరావు

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఈ.పి. 30/2016 ఓ.యస్. 213/2011

మధ్యన:
రెడ్డి వీరునాయుడు ... డిక్రీ హోల్డరు
మరియు
పెదిరెడ్ల సత్యన్నారాయణ ... జడ్జిమెంట్ డెటార్

వేలం ప్రకటన

ఈ నెంబరు జడ్జిమెంట్ డెటార్ వలన రావలసిన అమలు బాకీ వగైరా రాబట్టే నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి వేలం కోరి అమలు చేయగా వేలం నిమిత్తం తే.19-1-2018 దిన వాయిదా వేసిరి. సదరు వేలములో పాడుకునేవారు యున్న ఎడల తే.19-01-2018దిన ఉదయం గం॥ 10.30లకు పై కోర్టులో హాజరై వేలం పాడుకోవలెను.

షెడ్యూలు: విశాఖపట్నం జిల్లా, రోలుగుంట మండలం, వడ్డిప గ్రామము మరియు పంచాయతీ.

1. జిరాయితీ మెట్టు సర్వే నెం. 259లో య. 0.57ట్లు మరియు జిరాయితీ మెట్టు సర్వే నెం. 258లో య. 1.58ట్లు. పై రెండు విస్తీర్ణములు ఏకప్రతిగాయుండియున్న య. 2.07ట్లు 5 బిట్స్‌కు హద్దులు:

1వ ప్రతి: య. 073ట్లుకు హద్దులు: **తూర్పు:** కొండల గంగరాజు మరియు అనకాపల్లి ఓనర్ మెట్టు భూమి, **దక్షిణం:** పెదిరెడ్ల రాంబాబు మెట్టుభూమి, **పడమర:** పల్లావారి గరువు, **ఉత్తరం:** అనకాపల్లి ఓనరు మెట్టుభూమి

2వ ప్రతి: య. 0-13ట్లు మెట్టుకు హద్దులు: **తూర్పు:** కొండల గంగరాజు భూమి, **దక్షిణం:** పెదిరెడ్ల రాంబాబు మెట్టుభూమి, **పడమర:** పల్లావారి గరువు, **ఉత్తరం:** పెదిరెడ్ల రాంబాబు మెట్టుభూమి

3వ ప్రతి: య. 0-46ట్లు మెట్టు భూమి హద్దులు: **తూర్పు:** కొండల రామాయ్యమ్మ మెట్టు, **దక్షిణం:** కొండల గంగరాజు మెట్టు **పడమర:** పెదిరెడ్ల రాంబాబు మెట్టు, **ఉత్తరం:** కొండల గంగరాజు మెట్టు

4వ ప్రతి: య. 0-40ట్లు మెట్టు హద్దులు: **తూర్పు:** కర్రి నాగబాబు మెట్టుభూమి, **దక్షిణం:** పెదిరెడ్ల రాంబాబు మెట్టుభూమి, **పడమర:** కొండల రామాయ్యమ్మ మెట్టుభూమి, **ఉత్తరం:** అనకాపల్లి ఓనరు మెట్టుభూమి

5వ ప్రతి: య. 0-35ట్లు మెట్టు భూమికి హద్దులు: **తూర్పు:** లంక సూరిబాబు మెట్టుభూమి, **దక్షిణం:** పెదిరెడ్ల సూరిబాబు మెట్టుభూమి, **పడమర:** కొండల రామాయ్యమ్మ మెట్టుభూమి, **ఉత్తరం:** గెడ్డ

2. సర్వే నెం. 251/15లో య. 1.79ట్లు మెట్టుకు హద్దులు: **తూర్పు:** గోర్జె, పెదిరెడ్ల రాంబాబు, లంక చిన్నోడు భూమి, **దక్షిణం:** పోరంబోకు భూమి, **పడమర:** గోర్జె, **ఉత్తరం:** లంక సత్యం మెట్టుభూమి

డిక్రీ హోల్డరు విలువ: రూ. 4,00,000-00
అమీన్ విలువ: రూ. 5,79,000-00
జడ్జిమెంట్ డెటార్: ఏమీ దాఖలు చేయలేదు

నర్సీపట్నం
తే. 2-1-2018

సం: **చిటికెల స్వామినాయుడు**
అడ్వకేట్, డిక్రీ హోల్డరు తరపు అడ్వకేట్, నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా

కాయకల్ప కమిటీ ఆసుపత్రి సందర్శన

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిని కాయకల్ప రెండో దశ కమిటీ మంగళవారం సందర్శించింది. పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రి వైద్యుడు సి.నాగభూషణరావు, క్వాలిటీ మేనేజరు గీతాప్రియ ఆసుపత్రిలోని ప్రసూతి, డయాలసిస్ తదితర విభాగాలను పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం ఆసుపత్రి అన్ని సదుపాయాలు బాగున్నాయన్నారు. కాయకల్ప అవార్డుకు ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు. ఎంపిక జరిగితే దేశంలోనే నర్సీపట్నం ఆసుపత్రికి ప్రతిష్ఠ పెరుగుతుందని, రూ. 15 లక్షల నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు. మూడో దశలో కేంద్ర కమిటీ పరిశీలన అనంతరం తుది నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వీరివెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ సుధాశారద, రెసిడెంట్ మెడికల్ ఆఫీసరు హెచ్.వెంకటేశం దొర పాల్గొన్నారు.

'జన్మభూమి కమిటీలతో ప్రజాస్వామ్యం అపహాస్యం'

చోద్యం(గొలుగొండ), న్యూస్‌టుడే: తెదేపా పాలనలో ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీలతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతున్నట్లు మాజీ ఎంపీపీ బి.వి.రమణ. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రామునాయుడు, ఎం.సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ ఆ పార్టీ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. ఈ కమిటీలతో ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రతినిధులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు దక్కని పరిస్థితులు వచ్చాయన్నారు. విపక్ష పార్టీలకు చెందిన సర్పంచులకైతే అభివృద్ధి పథకాల మంజూరులో కనీస సమాచారం అందడం లేదన్నారు. గాదం పాలెం పంచాయతీలో సర్పంచికి అధికారుల నుంచి ఎటువంటి సహకారం అందకుండా కమిటీ సభ్యులే పెత్తనం సాగించడం ఎంతవరకు సబబో చెప్పాలన్నారు. ఈ తీరును జన్మభూమి సభల్లో నిలదీస్తామన్నారు.

బీసీ-డి ధ్రువపత్రాలు ఇవ్వకుంటే నిరాహార దీక్ష

తామరం(మాకవరపాలెం): కాపులకు తూర్పుకాపు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుంటే తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగి నిరాహార దీక్షలు చేపడతామని మండల కాపు సంఘం అధ్యక్షుడు జి. ఆదియ్య పేర్కొన్నారు. మంగళవారం తామరం పంచాయతీ కార్యాలయం వద్ద పలు గ్రామాలకు చెందిన కాపు కులస్థులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. జి.వో.ఎం.ఎస్. నెంబరు 1793, 65 ప్రకారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఉన్న కాపులకు తూర్పు కాపులుగా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, కొన్ని మండలాల్లోనే తహసీల్దార్లు ఈ పత్రాలు ఇస్తున్నారన్నారు. విశాఖపట్నం జిల్లాలో సబ్బవరం, పెందుర్తి, అచ్చుతాపురం, కశింకోట, చోడవరం, అనకాపల్లి, వడ్డాది, మాడుగుల, ఎస్,రాయివరం తదితర మండలాల్లో కాపులకు బీసీ-డి ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నా, మాకవరపాలెం మండలంలో ఇవ్వడం లేదన్నారు. జీవోను అనుసరించి ఈ మండలంలో కూడా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, లేదంటే తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లక్కరాజు రాజారావు, రమణ, పిళ్లా వేణు, కె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.


తామరంలో సమావేశమైన నాయకులు

శ్రద్ధాంజలి



మంచికి,
మమతానురాగాలకు ఆత్మీయ,
ఆప్యాయతలకు మారుపేరుగా నిలిచిన
మీరు మాకు ఆదర్శం. కుటుంబ ఉన్నతికై
అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి
దూరమైనా మీ మధురస్మృతులు మా మదిలో
మెదులుతూనే ఉంటాయి. దైవసన్నిధికి
చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని
ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కొర్రు బంగారం గారు
(Rtd. Teacher)
B.P.M
జననం: 01-07-1937 మరణం: 26-12-2017

భార్య, కుమారులు, కోడలు,
కుమార్తె, అల్లుడు, మనుమరాళ్ళు
మరియు బంధుమిత్రులు

దశాహ్నం: 04-01-2018, ఏకాదశాగ్యం: 05-01-2018, ద్వాదశాగ్యం. 06-01-2017,
P.P అగ్రహారంలో మా స్వగృహమందు జరుగును

పాయకరావుపేట

ఆర్థిక సాయం అందజేత

తంగేడు (కోటవురట్ల), న్యూస్‌టుడే: మండలంలో రాజుల తంగేడు గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలకు ఈ గ్రామానికి చెందిన అమర్‌బాబురాజు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, అట్టలు కొనుగోలు చేయడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మికి, విద్యార్థులకు అమర్‌బాబురాజు అందజేశారు.

దేశీయ పశుపెంపకంపై ప్రచారం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: దేశీయ పశువుల పెంపకంపై అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఈ శాఖ సహాయ సంచాలకులు జి.వెంకటస్వామి తెలిపారు. పంచాయతీల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వదేశీ ఆవులు, గేదెల పెంచడం వల్ల వచ్చే ప్రయోజనాలను వివరిస్తున్నట్లు వివరించారు. దీనికి సంబంధించి పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. స్వదేశీ పశువుల పాలలో పోషకాలు విరివిగా అందుతాయని తెలిపారు.

రెండు జిల్లాల సరిహద్దులో తాండవ నదిపై నిర్మించిన వంతెనలు కొత్తరూపునకు నోచుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. 'పేట' పరిధిలో ఉన్న మూడు వంతెనలు నిర్వహణలోపంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. అధికారుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా వాహనదారులు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. దృష్టి సారిస్తే ప్రమాదరహిత ప్రయాణానికి ఆస్కారం కలిగే అవకాశముంది.

సరిహద్దులో వంతెనలు.. ప్రమాదాలకు నిలయాలు

పట్టించుకోని అధికారగణం



పాయకరావుపేట ఇందిరాకాలనీ సమీపంలో జాతీయ రహదారిపై వంతెనపై విరిగిన రక్షణ దిమ్మెలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

పదహారో జాతీయ రహదారి తూర్పు గోదావరి జిల్లా తుని నుంచి పాయకరావుపేట వైపు విస్తరించింది. రెండు జిల్లాలకు మధ్య ఉన్న తాండవ నదిపై సవ్య, అపసవ్య దిశల్లో రాకపోకలు సాగించేందుకు వీలుగా రెండు వంతెనలు నిర్మించారు. తుని నుంచి పాయకరావుపేట వైపు వచ్చే వంతెన శిథిలావస్థకు చేరుకుంది. పాదచారులు నడిచేందుకు వీలుగా వంతెనకు ఎడమవైపున నిర్మించిన కాలిబాట దెబ్బతింది. ఇనుప ఊచలు తుప్పు పట్టి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. రాకపోకలకు ఏమాత్రం వీలులేని విధంగా తయారైంది. దీంతో వివిధ అవసరాల నిమిత్తం వచ్చే పట్టణవాసులు జాతీయ రహదారిపై నడిచి వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. నాలుగేళ్లలో నలుగురు మృత్యువాత పడ్డారు. తక్షణమే కాలిబాట వంతెనకు కొత్తరూపు తీసుకువస్తే సమస్య ఇట్టే పరిష్కారమయ్యే అవకాశముంది.



విరిగిన రెయిలింగు

విరిగిన రక్షణ దిమ్మెలు

పాయకరావుపేటలోని ఇందిరాకాలనీ పక్కనున్న రైల్వే ట్రాకుపై జాతీయ రహదారిపై వంతెన ఏర్పాటు చేశారు. దీనిపై నిత్యం పెద్దఎత్తున లారీలు, ఇతర వాహనాలు అతివేగంతో అనకాపల్లి వైపు దూసుకుపోతుంటాయి. పైవంతెనపై తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రెండేళ్లకాలంలో నలుగురు ఇక్కడ చనిపోయారు. గతంలో ఎస్.రాయవరం మండలానికి చెందిన ఇద్దరు రక్షణ దిమ్మెలను ద్విచక్ర వాహనంతో ఢీకొని దుర్మరణం పాలయ్యారు. ఇదే ప్రాంతంలో యువతీ యువకులు వాహనం ఢీకొన్న ప్రమాదంలో చనిపోయారు. వంతెనకు సంబంధించి రక్షణ దిమ్మెలు విరిగిపోయి ఉన్నప్పటికీ వాటికి మరమ్మతులు చేపట్టడం లేదు. ప్రమాదకర ప్రాంతంగా బోర్డు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు.

ప్రమాదకరంగా రెయిలింగు...

వంతెనకు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యధోరణి నెలకొంది. ఈ వంతెన తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉండటంతో ఇబ్బందులు వస్తున్నాయి. వంతెన మధ్య భాగంలో ఇనుప ఊచలు ఊడిపోయి పైకి వచ్చాయి. ఇరువైపులా ఉన్న రెయిలింగ్ పూర్తిగా ధ్వంసమైంది. తాత్కాలికంగా సిమెంట్ గోడ నిర్మించినప్పటికీ ఏమాత్రం గాలి వీచినా కిందనున్న నదిలోకి గోడ కూలడం ఖాయం. ఇదే పరిస్థితి కొనసాగితే పుట్‌పాత్‌పై నడిచే వ్యక్తులు ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. ప్రజాప్రతినిధులు స్పందించి వంతెనకు కొత్తరూపు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

సంక్రాంతి పండగ కళ



సంక్రాంతి పండగ కళ మొదలైంది. హరిదాసు గ్రామాల్లో అలరించడంతో పండగ వాతావరణం కనిపిస్తోంది. వేకువ జామున నుంచి హరిదాసు కీర్తనలు పాడుతూ గ్రామాల్లో అలరిస్తున్నారు.

– కోటవురట్ల, న్యూస్‌టుడే

క్రీడల్లో పి.ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: డి.అగ్రహారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల కొరుప్రోలు ఉన్నత పాఠశాలలో జరిగిన జోనల్ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు కొండలరావు తెలిపారు. అండర్-17 బాలికల 100 మీటర్ల విభాగంలో బి.జయశ్రీ ప్రథమ స్థానం, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్‌లో పాఠశాల జట్టు ద్వితీయ స్థానం, అండర్-17 వి.రాజేష్ 200 మీటర్ల పరుగు, హైజంప్, డిస్కస్‌త్రోలో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు కె.శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు

వస్త్రాల అందజేత



వస్త్రాలను అందిస్తున్న శ్రీనివాసరావు

కె.వెంకటాపురం (కోటవురట్ల), న్యూస్‌టుడే: కె.వెంకటాపురంలో పేదలకు సర్పంచి కాళ్ల శ్రీనివాసరావు నూతన వస్త్రాలను అందించారు. క్రిస్మస్, సంక్రాంతి పండగ సందర్భంగా పేదలకు సర్పంచి కాళ్ల శ్రీనివాసరావు తన సొంత నిధులతో వస్త్రాలను కొనుగోలు చేసి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి రాజుబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు నాకినాయుడు పాల్గొన్నారు.

పేదలకు చేయూత

పాయకరావుపేట, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలతో పేదలకు ఎనలేని ప్రయోజనం సమకూరుతోందని జీసీఆర్ ఫౌండేషన్ అధినేత గెడ్డం బుజ్జి పేర్కొన్నారు. మంగళవారం గుంటపల్లిలో చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని వివరించారు. క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి పండగలకు పప్పులు, నెయ్యి, బెల్లం తదితర వస్తువులను అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అర్హులందరికీ పింఛన్లు, గృహాలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లి దుర్గారావు, కె.శ్రీను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న బుజ్జి



క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎంఈఓ గాంధీ

క్యాలెండర్ విడుదల

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పీఆర్టీయూ క్యాలెండర్‌ను మంగళవారం మండల విద్యాశాఖాధికారి కె.ఎన్.గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థ మెరుగుకు ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల ఆసక్తిని గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా ప్రత్యేకశ్రద్ధ చూపాలని చెప్పారు. చదువులో వెనుకబడిన పిల్లలకు అర్థమయ్యేలా బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండలశాఖ అధ్యక్షులు నర్ల రామనాగు, ప్రధాన కార్యదర్శి వీరభద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు కోనె రామారావు, ఎం.శ్రీనివాసరావు, పి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పురుగు మందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై లొడ్డ రామకృష్ణ తెలిపారు. గత నెల 31న పాయకరావుపేటలో దూల సాంబమూర్తి(33) పురుగుమందు తాగాడు. చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అక్కడే చికిత్స పొందుతూ మంగళవారం చనిపోయినట్లు వివరించారు. మృతుడు గుంటూరు సమీపంలోని పెదకాకాని గ్రామానికి చెందినవాడని చెప్పారు. పాయకరావుపేటలో ప్లాస్టిక్ సామానులు అమ్మేందుకు వచ్చాడని, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

విద్యార్థిదశ కీలకం

తిమ్మాపురం (ఎస్.రాయవరం), న్యూస్‌టుడే: విద్యార్థి దశ ప్రతిఒక్కరి జీవితంలో కీలకమైందని వ్యక్తిత్వ వికాస నిపుణులు మహర్షి సాగర్ అన్నారు. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మంగళవారం తిమ్మాపురం కస్తూర్బా పాఠశాల విద్యార్థునులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివితే అన్ని అంశాలు గుర్తుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి చంద్రకళ, ఉపాధ్యాయునులు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సర్వ శిక్ష అభియాన్ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షి సాగర్ సూచించారు. నక్కపల్లి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు, బోధన సిబ్బందికి వ్యక్తిత్వ వికాసం తరగతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో వ్యక్తిత్వ వికాసం అనేది కీలకమన్నారు. మంచి నడవడికతోపాటు ఆత్మస్థైర్యం అలవడతాయన్నారు. అనంతరం ఇతనిని ప్రత్యేకాధికారి చిర్ల విమలాదేవి, సిబ్బంది సత్కరించారు.



మాట్లాడుతున్న మహర్షి సాగర్

పాయకరావుపేట



104 వైద్య సమాచారం

నక్కపల్లి, న్యూస్‌టుడే: పాయకరావుపేట మండలంలో బుధవారం 104 వైద్యసేవలు అందనున్నాయి. దీనిలో భాగంగా వాహనం ఉదయం గుంటపల్లి, మధ్యాహ్నం నామవరం గ్రామాల్లో అందుబాటులో ఉంటుంది.

సమస్యల పరిష్కారానికి కృషి

✦ మంత్రి యనమల రామకృష్ణుడు
✦ జన్మభూమి సభలో ఆకట్టుకున్న స్టాళ్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే: పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నక్కపల్లిలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామ సభలో పాల్గొన్న ఆయన ఎమ్మెల్యే అనితతో కలిసి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ప్రారంభించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి యనమల, ఎమ్మెల్యే అనిత, జేసీ సృజన తదితరులు

అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ. వందలకోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ఇక్కడ విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 6500ఇళ్లు మంజూరుకాగా, చాలావరకు తుది దశకు చేరాయని మరో 2వేల ఇళ్లు అవసరం ఉందన్నారు. ఇవి మంజూరైతే నియోజకవర్గంలో 80 శాతం ఇళ్ల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అదే విధంగా భారీ తాగునీటి ప్రాజెక్టు నిర్మాణంలో ఉందన్నారు. నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, శ్రీరాంపురంలో బీసీ వసతిగృహ నిర్మాణం, ప్రభుత్వాసుపత్రిని 50పడకల స్థాయికి పెంచడం చేయాలన్నారు.



సభకు హాజరైన ప్రజానీకం

మంత్రి యనమల మాట్లాడుతూ తనది తుని నియోజకవర్గమే అయినా పాయకరావుపేటని వేరుగా భావించలేదని, రెండు ప్రాంతాల ప్రజలు ఎప్పుడు కలిసే ఉంటారన్నారు. ప్రస్తావించిన సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తానన్నారు. రాష్ట్రంలో డైనమిక్ మహిళా ఎమ్మెల్యేగా పేరొందిన అనిత అభివృద్ధి విషయంలోను అదే ఖ్యాతి నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యేతోపాటు, ఈ ప్రాంత నాయకులు చేస్తున్న వినతి మేరకు ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఉత్తమ పంచాయతీలుగా నిలిచిన చినదొడ్డిగల్లు, జానకయ్యపేట గ్రామాల సర్పంచులకు ప్రోత్సాహకాల చెక్కులను, పంచాయతీ కార్యదర్శులకు సెల్‌ఫోన్లను అందించారు.

ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. ప్రత్యేకాధికారులు పుష్ప, నాగపద్మారావు, ఎంపీపీలు ఎం.లావణ్య, వినోద్‌రాజు, సర్పంచి వీసం వెంకటలక్ష్మి, జడ్పీటీసీలు రాగిణి వెంకటరమణ, కొప్పిశెట్టి కొండబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేశ్, తాండవ చక్కెర కర్మాగారం ఛైర్మన్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని యాదవ సంఘం నాయకులు దేవర సత్యనారాయణ, మత్స్యకార సంఘం నాయకుడు పిక్కి శ్రీనివాసరావు తదితరులు సత్కరించారు.

అనంతరం గర్భిణులకు ఎమ్మెల్యే అనిత, జేసీ సృజన, పీడీ చిన్మయీదేవి సీమంతాలు నిర్వహించారు. ఉన్నత చిన్నారుల నృత్యాలు, కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు వైబోయిన రమణ, తహసీల్దార్ ఎస్.రాణిఅమ్మాజీ, ఈఓఆర్డీ పి.ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు. హామీలిచ్చి అమలుకు నోచుకోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మేడేటి శంకర్ మంత్రి యనమలకు వినతిపత్రం అందించారు.

నేడు ఆరుగ్రామాల్లో జన్మభూమి సభలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలో బుధవారం ఆరు గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు జరగనున్నాయి. ఉదయం దేవవరం, రేబాక, బంగారమ్మపేట, మధ్యాహ్నం డొంకాడ, రమణయ్యపేట, గునుపూడి గ్రామాల్లో వీటిని నిర్వహిస్తారు.

లక్ష్యం దిశగా గానుగాట

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తాండవ చక్కెర కర్మాగారం గానుగాట లక్ష్యం దిశగా సాగుతున్నట్లు ఎం.డి.వి.సన్యాసినాయుడు తెలిపారు. ఇప్పటివరకు 41,200 టన్నుల చెరకు క్రషింగు చేసినట్లు వివరించారు. దీనిలోభాగంగా 8.45 రికవరీ సాధించామన్నారు. గానుగాటతో 32,620 క్వింటాళ్ల బస్తాల పంచదార ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు సకాలంలోనే చెల్లింపులు చేపడతామని చెప్పారు. చెరకు సరఫరాకు ఆటంకాలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

వీఆర్వోఓ ప్రసాద్‌కు సన్మానం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పెట్టుగొళ్లపల్లి వీఆర్వోఓ శ్రీపాద సత్యభాస్కర్ ప్రసాద్‌కు చినగుమ్ములూరు నాయకులు సన్మానం చేశారు. ఆయన నర్సీపట్నం ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయిన సంగతి తెలిసిందే. మంగళవారం చినగుమ్ములూరులో సర్పంచి కాకర నాగవర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీపీ వినోద్‌రాజు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, మండల తెదేపా అధ్యక్షులు నల్లపురాజు వెంకటరాజు, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాయకుల అరెస్టు అన్యాయం

నక్కపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై వినతులు ఇవ్వడానికి వెళ్తున్న తమను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నక్కపల్లిలో జరుగుతున్న జన్మభూమి గ్రామసభలో మంత్రికి పలు సమస్యలు వివరించేందుకు వినతిపత్రం తయారు చేసుకుని వెళ్లడానికి సిద్ధపడుతున్న తమను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి అన్ని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడెందుకు ఇలాంటి చర్యలకు దిగుతోందని ప్రశ్నించారు. చేసిన ప్రకటనలు కేవలం ప్రచారం కోసమేనా అన్నారు. ప్రధానంగా ఇక్కడ 30 పడకల ఆసుపత్రి స్థాయి పెంపు, డిగ్రీ కళాశాల ఏర్పాటు తదితర సమస్యలున్నాయన్నారు. ప్రభుత్వం వీటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు పి.వెంకటస్వామి, ఎం.సత్యనారాయణ, దాసు తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

వెంకటనగరంలో ఇరువర్గాల వాగ్వాదం

పాయకరావుపేట: తొలిరోజు జన్మభూమి ప్రశాంతంగా జరిగింది. మండలంలోని వెంకటనగరంలో స్వల్ప వాగ్వాదం జరిగింది. మంగళవారం కందిపూడిలో తహసీల్దారు పాండురంగారెడ్డి బృందం, వెంకటనగరంలో ఎంపీడీవో ఎ.ఎ.సాంబశివరావు బృందం గ్రామసభలు నిర్వహించారు. వెంకటనగరంలో గ్రామసభలో గృహ నిర్మాణ సిబ్బంది మాట్లాడుతూ పాత ఇళ్లకు ప్రభుత్వం సొమ్ములు కేటాయిస్తుందని, దీనికి అధికారులు అర్హులను ఎంపిక చేస్తారని చెప్పారు. సర్పంచి శ్రీనివాసరావు కలుగజేసుకుని పథకాలు ఇలా బహిరంగంగా చెబుతున్నారని, అర్హత ఉన్న వారికి ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు. పిచ్చి వేషాలు వేస్తే గ్రామంలోకి అడుగు పెట్టలేరంటూ హెచ్చరించారు. దీంతో వేదికపై ఉన్న జన్మభూమి కమిటీ సభ్యులు వంకా రమణ, మాజీ జడ్పీటీసీ సభ్యులు వంకా సత్యనారాయణ, శివ తదితరులు వాగ్వాదానికి దిగారు. అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని పేర్కొన్నారు. దీంతో ఇరువర్గాలు వాగ్వాదానికి దిగడంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఎస్సై లొడ్డ రామకృష్ణ సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

అన్నవరం, చిన్నబొడ్డేపల్లి (కోటవురట్ల): ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించడానికే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ అన్నారు. మంగళవారం కోటవురట్ల మండలం అన్నవరం, చిన్నబొడ్డేపల్లి గ్రామంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నవరం ఎంపీడీఓ కళ్యాణి, చిన్నబొడ్డేపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. మహిళలకు వడ్డీ రుణ పత్రాలను ఎంపీపీ వరహాలమ్మ, జడ్పీటీసీ వంతర వెంకటలక్ష్మి, ఎస్ఓ శ్రీధర్, ఎంపీడీఓ కళ్యాణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఐసీడీఎస్ పీఓ ఇందిరాదేవి, సర్పంచులు, ఏపీఎం కరుణానిధి అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో సాంబశివరావు

ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఎస్.రాయవరం: ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ వినోద్‌రాజు అన్నారు. చినగుమ్ములూరు, రామయ్యపట్నం, పెట్టుగొళ్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి సభలకు ఎంపీపీ హాజరయ్యారు. చినగుమ్ములూరులో విద్యార్థులు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎంపీపీకి వినతిపత్రం అందించారు. రామయ్యపట్నంలో ఎన్టీఆర్ గృహనిర్మాణంలో లబ్ధిదారుల ఎంపికపై తనకు సమాచారం ఇవ్వలేదని సర్పంచి దారబోయిన గంగ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.కోటేశ్వరరావు జడ్పీటీసీ బొట్టా లక్ష్మి, మండల తెదేపా అధ్యక్షులు నల్లపురాజు వెంకటరాజు, సర్పంచులు కాకార నాగవర ప్రసాద్, దారబోయిన గంగ, వియ్యపు సత్యమాధవి, వ్యవసాయ శాఖ జేడీ పి.శివప్రసాద్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీఓ స్వరూపారాణి పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కోటవురట్ల, న్యూస్‌టుడే : అన్నవరంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. రామాలయం వద్ద వైద్య శిబిరంలో రోగులను కె.వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జి వైద్యాధికారి మౌనిక పరీక్షించారు. ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య విస్తరణాధికారి బీజేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

దేవవరంలో వేడుకలు

దేవవరం(నక్కపల్లి), న్యూస్‌టుడే: ప్రతిపక్షనేత జగన్ పాదయాత్ర 50రోజులు పూర్తయిన సందర్భంగా నక్కపల్లి మండలం దేవవరంలో వైకాపా నాయకులు వేడుకలు చేశారు. మంగళవారం ఆపార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీటీసీ గొర్ల రాఘవకుమారి కేకుని కోసి పార్టీ శ్రేణులు, అభిమానులకు పంచారు. అనంతరం వీరంతా పాఠశాల వద్ద మొక్కలు నాటారు.

చురుగ్గా అతిథిగృహం పనులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని జూనియర్ కళాశాల ఆట స్థలం పక్కన అతిథిగృహం పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో ఉన్న అతిథిగృహం శిథిలావస్థకు చేరుకుంది. భవనం ఒక పక్కకు ఒరిగిపోవడంతో దీన్ని అత్యవసరంగా తొలగించారు. కొత్తగా నిర్మించేందుకు కోటి రూపాయలు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. ప్రస్తుతం స్లాబు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. మరో రెండు నెలల్లో భవనం పనులు పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో ఇక్కడే ఆర్.అండ్.బి., పంచాయతీరాజ్‌శాఖ, ఆర్.డబ్ల్యు.ఎస్.శాఖల కార్యాలయాలు నిర్వహించేవారు. అతిథి గృహం అందుబాటులోకి వస్తే మళ్లీ కార్యాలయాలు ఇక్కడే కొలువుదీరే అవకాశముంది.



నిర్మాణంలో ఉన్న అతిథిగృహం

విద్యార్థులకు అవగాహన

వేంపాడు(నక్కపల్లి), న్యూస్‌టుడే: వేంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు జన్మభూమి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సంక్షేమం సంతృప్తి అంశంపై మాట్లాడారు. దీనిపై విద్యార్థుల మధ్య చర్చ జరిపి విజేతలకు బహుమతులు అందించారు. ఇందులో ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, సత్యారావు, రాణి, రత్నకళ, మూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.